పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 132 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 13-8-2026 పేజీలు 12 వేల 5/-

## మోదీజీ.. మీరు కొంచెం మారారు!

**ప్రధానితో ఖర్గే సరదా వ్యాఖ్య..నవ్వుతూ భుజం తట్టిన మోదీ**

**సుప్రియా సూలే కుమార్తె వివాహ రిసెప్షన్‌లో అరుదైన దృశ్యం**



**న్యూఢిల్లీ, ఆగస్టు 12: మీడియా టుడే**
రాజకీయంగా నిత్యం విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకునే అధికార, విపక్ష నేతలు సరదాగా నవ్వుతూ మాట్లాడుకున్నారు. విభేదాలు పక్కనపెట్టి హాయిగా పలకరించుకున్నారు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేలు చమత్కరించుకున్న దృశ్యం ఎన్సీపీ నేత సుప్రియా సూలే కుమార్తె వివాహ రిసెప్షన్‌లో కనిపించింది. వారిద్దరి మధ్య జరిగిన సంభాషణ నవ్వులు పూయించింది. ఢిల్లీలో జరిగిన ఈ రిసెప్షన్‌కు రాహుల్, ప్రియాంక, ఖర్గే తదితరులు హాజరయ్యారు. ప్రధాని మోదీ ప్రతిపక్ష నేత రాహుల్ వద్దకు వెళ్లి కరచాలనం చేశారు. అనంతరం ప్రియాంకను పలకరించారు. 'ప్రియాంకా జీ ఎలా ఉన్నారు?' అని అడిగారు. 'నేను బాగున్నాను' అని బదులిచ్చిన ఆమె.. 'మీరెలా ఉన్నారు?' అని ప్రధానిని అడిగారు. 'నేను అలాగే ఉన్నాను' అని మోదీ నవ్వుతూ జవాబిచ్చారు. అక్కడే ఉన్న ఖర్గే కల్పించుకొని "అలా ఏమీ లేదు.. మీరు కొంచెం మారిపోయారు" అంటూ చమత్కరించారు. దీంతో మోదీ నవ్వుతూ ఖర్గే భుజంపై తట్టారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఈ నెల 19న సమావేశం కానుంది. తాజా రాజకీయ పరిస్థితులతో పాటు విద్యార్థుల సమస్యలు, అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ తదితర అంశాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా ఈ సమావేశంలో వ్యూహాలు రూపొందిస్తారు.

# గోదావరి నీళ్లు గట్టిగా ఎత్తిపోయండి

## ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి వీలైనంత నీటిని ఎత్తిపోయాలి

**ఎక్కడ చూసినా కాళేశ్వరం నీళ్లేనంటూ ఇన్నాళ్లూ విపక్షాల అవాస్తవ ప్రచారం**

**అసలు ఎత్తిన నీళ్లెన్ని, వదిలిన నీళ్లెన్ని..?**

**ఖర్చయిన కరెంటు ఎంత? లెక్కలు తీయండి**

**విపక్షం ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టండి**

**కాళేశ్వరం లేకుండానే ఎల్లంపల్లి నిండుతోంది**

**దేవాదుల నుంచి ఎన్నడూ లేనంతగా తొమ్మిది పంపులతో నీటిని ఎత్తిపోస్తున్నాం**

**మిల్లర్ల నుంచి బకాయిలు రాబట్టాల్సిందే!**

**మహిళా సంఘాలకు ధాన్యం మిల్లింగ్ బాధ్యతలు**

**ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉండే 5 జిల్లాల్లో 'సైలో బ్యాగ్' నిర్మాణాలు.. సమీక్షల్లో సీఎం రేవంత్**



హైదరాబాద్, ఆగస్టు 12: మీడియా టుడే
గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితోపాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతోందని చెప్పారు. ఇన్నాళ్లూ ఎక్కడ నీళ్లు కనిపించినా కాళేశ్వరం నీళ్లేనని విపక్ష నేతలు ప్రచారం చేసుకున్నారని.. దీనిపై అసలు వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ బ్యారేజీల నుంచి ఎత్తిపోసిన నీళ్లెన్ని, కిందకు వదిలేసిన నీళ్లెన్ని, వాడుకున్న నీళ్లెన్ని అనే వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని చెప్పారు. బుధవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్చార్డీ)లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "2019 నుంచి 2023 మధ్య రాష్ట్రంలో ఎక్కడ నీళ్లు కనిపించినా కాళేశ్వరం నీళ్లేనని ప్రచారం చేసుకున్నారు. 2019లో కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంపూర్తయింది. 2023 అక్టోబరులో మేడిగడ్డ కుంగింది, అన్నారం, సుందిళ్లలో సీపేజీలు బయటపడ్డాయి. 2019 నుంచి 2023 దాకా కాళేశ్వరం బ్యారేజీల నుంచి ఎన్ని నీళ్లను ఎత్తిపోశారు? మళ్లీ కిందికి వదిలేసిన నీళ్లెన్ని? ఎన్ని టీఎంసీలను వినియోగించారు? ఎత్తిన నీటి కోసం ఎంత విద్యుత్ ఖర్చయిందనే సమగ్రమైన లెక్కలు తీసి ప్రజల ముందుంచాలి" అని అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన అధికారులు.. ఐదేళ్లలో 161.36 టీఎంసీలను ఎత్తిపోశారని, కానీ వరద రావడంతో ఎత్తిపోసిన నీటిలో 60 టీఎంసీలకుపైగా మళ్లీ నదిలోకే వదిలేశారని వివరించారు. అయితే ఈ వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. మేడిగడ్డ నుంచి ఎత్తిపోయకుండా నీళ్లన్నీ వదిలేస్తున్నారని విపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని.. కాళేశ్వరం లేకుండానే ఎల్లంపల్లికి 43 టీఎంసీల వరద వచ్చిందని గుర్తుచేశారు. అందులో మిడ్‌మానేరుకు 17 టీఎంసీలను ఎత్తిపోశామని.. మరో 20 టీఎంసీలకుపైగా నదిలోకి వదిలేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేనివిధంగా తొమ్మిది పంపులతో ఎత్తిపోతలు చేపట్టామని చెప్పారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టులకు సంబంధించి ఇంకా ఉన్న చిన్న చిన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించారు. గట్టు రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.03 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచాలని, ఈ మేరకు ప్రతిపాదనలను 14న జరిగే కేబినెట్ భేటీలో పెట్టాలని సీఎం ఆదేశించారు. గుడెందొడ్డిలో పంప్డ్ స్టోరేజీ జలవిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు అవకాశాలపై అధ్యయనం కోసం కన్సల్టెన్సీని నియమించాలన్నారు.

## ఇందిరమ్మ టవర్స్‌కు నేడే శంకుస్థాపన

**కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో భూమిపూజ చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి**

**క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే లక్ష్యం**

**16 నియోజకవర్గాల్లో 8వేల ఇళ్లు**

**టవర్ల నిర్మాణానికి 90 ఎకరాలు**

**రూ.807.40 కోట్లకు అనుమతి**

**ఏడాదిలో గృహ ప్రవేశాలు!**

**కొత్త అధ్యాయానికి నాంది:పొంగులేటి**

**ఇళ్ల కోసం 50 వేలు దాటిన దరఖాస్తులు**

హైదరాబాద్,మీడియా టుడే
పట్టణ గృహనిర్మాణ పథకం కింద కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో చేపట్టదలచిన 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణం విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ టవర్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సాయంత్రం శంకుస్థాపన చేయనున్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. క్యూర్ పరిధిలో మొత్తం 24 నియోజకవర్గాలు ఉండగా, మొదటి దశలో 16 నియోజకవర్గాల్లో టవర్ల నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం 90 ఎకరాల్లో ఈ టవర్లు ఉంటాయి. వీటి నిర్మాణానికి అవసరమైన రూ.807.40 కోట్ల నిధులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో గుర్తించిన స్థలాల్లో 8 వేల ఇళ్లను నిర్మించనున్నట్లు, ఏడాదిలో లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలి విడతలో నిర్మించే ఇళ్లలో ఏడాదిలో గృహ ప్రవేశాలు జరిగేలా ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. బుధవారం ఇందిరమ్మ టవర్స్‌పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లిలో గుర్తించిన 5 ఎకరాల స్థలంలో 4 టవర్లు నిర్మించనున్నామని, ఒక్కో టవర్‌లో 120 ఫ్లాట్లు ఉంటాయని, ఒక్కో ఫ్లోర్‌లో 12 ఫ్లాట్స్ చొప్పున మొత్తం 480 ఇళ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. వీటికి రూ.43.20 కోట్లు ఖర్చవుతుందన్నారు. ఈ ఇళ్ల కోసం జూలై 20 నుంచి దరఖాస్తులు స్వీకరించామని, బుధవారం వరకు 50 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ నెల 15 వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని, అనంతరం అర్హతలను పూర్తిస్థాయిలో పరిశీలించి, ఎలాంటి రాజకీయ జోక్యం, అవకతవకలకు తావులేకుండా అర్హులైన పేదలకు లాటరీ ద్వారా ఇళ్లు కేటాయిస్తామని చెప్పారు.

# జస్టిస్ వర్మ నేరస్థుడే!

**ఆయన మీద వచ్చిన అన్ని ఆరోపణలూ రుజువయ్యాయి**

**నోట్లకట్టలు ఎలా వచ్చాయన్నదానిపై న్యాయమూర్తి సరైన జవాబివ్వలేదు.. సాక్ష్యాధారాలను ధ్వంసం చేసే యత్నం**

**జస్టిస్ వర్మ వివరణ తప్పించుకునే విధంగా ఉంది**

**త్రిసభ్య కమిటీ నిర్ధారణ.. పార్లమెంటుకు నివేదిక సమర్పణ**

**శీతాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మ అభిశంసన ప్రక్రియ?**



**న్యూఢిల్లీ, ఆగస్టు 12 మీడియా టుడే**
ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలోని స్టోర్‌రూంలో భారీ ఎత్తున డబ్బు దొరికిన మాట వాస్తవమేనని, ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చిందన్నదానిపై ఆయన ఇచ్చిన వివరణ తప్పించుకునే విధంగా ఉందని లోక్‌సభ స్పీకర్ నియమించిన త్రిసభ్య కమిటీ తెలిపింది. జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలను రుజువైనట్లుగానే భావించవచ్చునని, ఈ మేరకు తమకు తగిన సాక్ష్యాధారాలు లభించాయని పేర్కొంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్య సభ్యులుగా ఉన్న కమిటీ తన నివేదికను బుధవారం పార్లమెంట్ ఉభయ సభలకు సమర్పించింది. జస్టిస్ వర్మపై నమోదైన మూడు ఆరోపణలు రుజువయ్యాయని ఈ నివేదికలో దర్యాప్తు కమిటీ స్పష్టం చేసింది. మొదటి ఆరోపణ ప్రకారం.. తన నివాసంలో దొరికిన నోట్ల కట్టలు ఎవరివి? ఎక్కడి నుంచి వచ్చాయి? అన్న ప్రశ్నలకు సంతృప్తికరమైన వివరణ ఇవ్వటంలో జస్టిస్ వర్మ విఫలమయ్యారని, కాబట్టి, ఆ ఆరోపణ రుజువైందని పేర్కొంది. నోట్లకట్టలు బయటపడిన ఘటనకు సంబంధించిన సాక్ష్యాధారాలను భద్రపర్చలేదని, సంబంధిత అధికారులు తనిఖీ చేసి సీల్ చేయటానికి ముందే స్టోర్‌రూంలో ఉన్న వస్తువులను చిందరవందర చేసి ఆధారాలను చెరిపేసే ప్రయత్నం చేశారన్నది రెండో ఆరోపణ. ఇది కూడా రుజువైందని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. మూడో ఆరోపణ.. తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బాధ్యతగా, పారదర్శకంగా, నిజాయితీగా వ్యవహరించాల్సిన న్యాయమూర్తి వైఖరి ఆ విధంగా లేదన్నది కూడా రుజువైందని కమిటీ తెలిపింది. ఘటన జరిగిన తర్వాత కరెన్సీ నోట్లు మాయం కావటం వెనుక కారణాలను కూడా జడ్జి వెల్లడించలేదని, సాక్ష్యాధారాలను ధ్వంసం చేసేలా స్టోర్‌రూంను శుభ్రం చేయించారని వెల్లడించింది. సాక్షులు సమర్పించిన ఆధారాలతో ప్రశ్నించినప్పుడు జస్టిస్ వర్మ తప్పించుకునే విధంగా, అసంతృప్తికరంగా సమాధానాలిచ్చారని పేర్కొంది. అంతేగాక, క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు కావటానికి జస్టిస్ వర్మ ముందుకు రాలేదని గుర్తు చేసింది. వీటన్నింటి రీత్యా అతడిపై వచ్చిన ఆరోపణలు అన్నీ రుజువైనట్లుగా భావిస్తున్నామని కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు రెండు సంపుటాల్లో నివేదికను స్పీకర్‌కు సమర్పించింది.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే

**వాటి అమలును నాలుగు వారాలు నిలిపేసిన హైకోర్టు**

**9 దాకా లబ్ధిదారులకు చెక్కులు ఇవ్వొద్దని ఆదేశం**

**సర్కారు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం**







హైదరాబాద్:**మీడియా టుడే** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును నాలుగువారాలపాటు నిలిపివేస్తూ హైకోర్టు సంచలన ఉత్తర్వులు జారీచేసింది. ఈ పథకాల అమలుకు సంబంధించిన ఎనిమిది జీవోలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఈ పథకాల చట్టబద్ధతపై కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పి.. దాఖలు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేయడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి ఉత్తర్వులు జారీచేసే వరకూ.. ఈ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు ఇవ్వొద్దని ఆదేశించింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు చట్టబద్ధత లేదంటూ న్యాయవాది విజయ్‌గోపాల్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. వ్యక్తిగత హోదాలో వాదనలు వినిపించిన పిటిషనర్.. 2014 నుంచి ఈ పథకాలు అమలు చేస్తున్నారని.. తొలుత ఎస్సీ, ఎస్టీలకు ఆ తర్వాత బీసీలు, ఈబీసీలకు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఈ పథకాల అమలుకు ఎలాంటి చట్టం లేదా చట్టబద్ధమైన ప్రొవిజన్లు లేవని పేర్కొన్నారు. ఈ పథకాల కింద లబ్ధిదారుల అర్హత, ఆదాయ పరిమితి వంటి అంశాలను నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఎక్కడి నుంచి వచ్చింది? అనే ప్రశ్నకు సమాధానం లేదని.. వీటికి రాష్ట్ర ప్రభుత్వ నిధులను ఖర్చు చేయడం రాజ్యాంగవిరుద్ధమని పేర్కొన్నారు. చట్టం లేకుండా కేవలం ఎగ్జిక్యూటివ్ పవర్‌ను ఆధారంగా చేసుకుని అమలు చేస్తున్నారని.. అలా ప్రజల నిధులను ఖర్చు చేయడం రాజ్యాంగంలోని 202 అధికరణకు విరుద్ధమని తెలిపారు. కేవలం జీవోల ద్వారా ఈ పథకాలపై భారీగా నిధులు ఖర్చు చేశారని.. ఆ జీవోలు నిరవధికంగా కొనసాగడం చెల్లదని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం.. 'ఈ పథకాలకు సంబంధించిన ఎనిమిది జీవోల చట్టబద్ధతపై వివరణ ఇస్తామని గత విచారణ సందర్భంగా అదనపు అడ్వకేట్ జనరల్ తెలిపారు. దీంతో కౌంటర్లు దాఖలు చేయడానికి ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చాం. కానీ ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి కౌంటర్లూ దాఖలు కాలేదు. మరింత సమయం కావాలని ప్రభుత్వ సహాయ న్యాయవాది కోరారు. ఈ నేపథ్యంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన ఎనిమిది జీవోలపై స్టే విధిస్తున్నాం. ' అని పేర్కొంటూ తదుపరి విచారణను 9కి వాయిదా వేసింది.

## హైడ్రా కమిషనర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్

**40 చోట్ల కూల్చివేతలు చేపట్టారన్న కలెక్టర్**

**స్టే ఉత్తర్వుల గురించి హైడ్రాకు చెప్పండి**

**హైడ్రా పరిధిలోని జిల్లాల కలెక్టర్లకు హైకోర్టు ఆదేశం**



హైదరాబాద్: హైకోర్టు స్టే ఆదేశాలను ఉల్లంఘించి ప్రైవేటు ఆస్తులను కూల్చివేసిన ఆరోపణలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై రాష్ట్ర హైకోర్టు సుమోటోగా కోర్టు ధిక్కరణ అభియోగాలు మోపింది. గతంలో ఆస్తులపై కోర్టులు ఇచ్చిన స్టే ఉత్తర్వుల గురించి తెలుసుకోకుండా.. రెవెన్యూ అధికారుల నుంచి కూల్చివేతల కోసం ఎలాంటి సూచనలు రాకుండానే హైడ్రా ఏకపక్షంగా కూల్చివేతలు చేపడుతోందని బుధవారం ఆగ్రహం వ్యక్తంచేసింది. వాణి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఏకపక్షంగా కూల్చివేతలు చేపట్టిన వ్యవహారంపై రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని రంగనాథ్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీచేసింది. అలాగే హైడ్రా ఏర్పడకముందు ఉన్న కోర్టుల స్టేల గురించి ఆయా జిల్లాల కలెక్టర్లు హైడ్రాకు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి మార్గదర్శకాలు జారీచేయాలని సూచించింది. కోర్టు గత ఉత్తర్వులకు విరుద్ధంగా మేడ్చల్ జిల్లా మల్కాజ్‌గిరి మండలం కేంద్రంలోని సర్వే నెంబరు194/1, 211లోని వాణి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో కూల్చివేతలు చేపట్టినందుకు మేడ్చల్ జిల్లా కలెక్టర్, మల్కాజ్‌గిరి, తిరుమలగిరి మండలాల తహసీల్దార్లను రికార్డులతో సహా హాజరుకావాలని హైకోర్టు ఇటీవల ఆదేశించింది.

# “హైదరాబాద్ భిన్న సంస్కృతుల సమ్మేళనం”

**హైదరాబాద్ జిందాబాద్ కల్చరల్ ఫెస్టివల్ ప్రచార**

**పోస్టర్ ఆవిష్కరించిన సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి.**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 12:** 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో “కల్చరల్ ఫెస్టివల్ - 2026” ఆగస్టు 16 న రవీంద్ర భారతి మెయిన్ హాల్ లో జరగబోతున్నది. ఈ కల్చరల్ ఫెస్టివల్ కు సన్నాహంగా ప్రచార పోస్టర్ ను రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె. వీరయ్య మాట్లాడుతూ హైదరాబాద్ జిందాబాద్ 2018 నుండి ప్రతి సంవత్సరం రవీంద్ర భారతిలో కల్చరల్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, హైదరాబాద్ భిన్న సంస్కృతుల సమ్మేళనం అనే స్ఫూర్తి, స్వాతంత్రోద్యమ, భారత రాజ్యాంగ స్ఫూర్తితో కళా ప్రదర్శనలు ఉంటాయని అన్నారు.80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి హైస్కూల్ విద్యార్థుల పోటీలు ముఖ్యంగా వ్యాసరచన, ఉపన్యాసం, డ్రాయింగ్, పాటల పోటీలు నిర్వహించడం జరిగింది అన్నారు.ఇందులో విజేతలుగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు రవీంద్ర భారతిలో జరుగబోయే కల్చరల్ ఫెస్టివల్ లో బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుంది అని అన్నారు.ప్రఖ్యాత కళాకారులు గురు స్వామి పేరడి, రవూఫ్ స్టాండ్ అప్ కామెడీ, చౌక్కాపు వెంకటరమణ మేజిక్ షో, మౌనిక పప్పేట్ షో, క్రాంతికార్ వెంట్రీలాక్విజం, రామడుగు వసంత్ మైమ్ షో లాంటి ఆకర్షనీయ ప్రదర్శనలున్నాయని అన్నారు. ది ట్రయిల్ ఆఫ్ భగత్ సింగ్, సే నో టు డ్రగ్స్, ఆర్గాన్ డొనేషన్ పై స్కిట్స్ లాంటి మెసేజ్ ఓరియెంటెడ్ ప్రదర్శనలు కూడా ఉన్నాయని, దేశభక్తి చాటేలా నృత్య ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. మొత్తం 16 ప్రదర్శనలలో 180 మంది కళాకారులు పాల్గొంటున్నారని అన్నారు.ఈ

# విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ అలవర్చుకోవాలి

**కోదాడ, ఆగస్టు 12 (మీడియా టుడే)–:** విద్యార్థులు తమ విద్యార్థి దశలో చదువుతో పాటు సామాజిక స్పృహ అలవర్చుకొని దేశం గర్వించే మంచి పౌరులుగా ఎదగాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వరరావు అన్నారు. కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై నిర్వహించిన శిక్షణ, పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడిక తో మంచి పౌరులుగా తయారుకావాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక విద్యార్థిలో అసమాన ప్రతిభ దాగి ఉంటుందని వాటిని సమయానుసారంగా ప్రదర్శించినపుడే విజయం వరిస్తుందని అన్నారు. విద్యార్థులకు ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థలు అత్యుత్తమ సౌకర్యాలు కల్పిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని విజేతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఆర్ఎస్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ విద్యా సంస్థలలో చేరిన ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ఆసక్తి ఉన్న రంగాలలో నిష్ణాతులుగా తయారు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భారతీ విద్యాసంస్థల కరస్పాండెంట్ కట్టా సత్తిరెడ్డి, ఎన్ ఆర్ ఎస్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ ( జీ వీ), వైస్ ప్రిన్సిపల్



పీ ఎన్ ఆర్, పీ ఆర్ వో మల్లికార్జున రావు, పలువురు టీచర్లు, కాలేజ్ లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బలూచిస్తాన్ గణతంత్ర దేశ స్వాతంత్ర్య సందేశం

**స్వాతంత్ర్యం పళ్ళెంలో పెట్టి ఇవ్వరు. మా వెయ్యేళ్ళ చరిత్ర త్యాగాలతో నిండి ఉంది**



The Republic of Balochistan

Message of Independence of the Republic of Balochistan



The Republic of Balochistan

Message of Independence of the Republic of Balochistan

11 August, 2026

THE REPUBLIC OF BALOCHISTAN

Page 2/2

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 12:** బలూచిస్తాన్ ప్రజలు ప్రతి సంవత్సరం ఆగస్టు 11న తమ జాతీయ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. నేడు మనం కేవలం స్వాతంత్ర్యాన్ని జరుపుకునే దశను దాటి, బలూచిస్తాన్ స్వాతంత్ర్యాన్ని చట్టపరంగా, రాజకీయంగా, దౌత్యపరంగా మరియు నైతికంగా గుర్తించాలని ప్రపంచాన్ని డిమాండ్ చేసే స్థాయికి చేరుకున్నాము.ఈ పవిత్రమైన స్వాతంత్ర్య సందర్భంలో బలూచిస్తాన్‌లో నివసిస్తున్న బలోచ్, పష్తూన్, హిందూ, సిక్కు, క్రైస్తవ మరియు అన్ని మతాలకు చెందిన సోదర సోదరీమణులకు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు.బలూచిస్తాన్‌ను పాకిస్తాన్ ప్రావిన్స్‌గా పిలవడం, రాయడం లేదా పేర్కొనడం మానేసి, ఇకపై దానిని ఒక స్వతంత్ర దేశంగా రాయాలని, చదవాలని మరియు పిలవాలని బలూచిస్తాన్ గణతంత్ర దేశం ప్రపంచాన్ని డిమాండ్ చేస్తోంది. విదేశాంగ విధానం, రక్షణ, ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలు మరియు దౌత్యానికి సంబంధించిన అన్ని బాధ్యతలను స్వయంగా నిర్వహించే హక్కు ఇప్పుడు బలూచిస్తాన్‌కు ఉంది. త్వరలోనే పాస్‌పోర్ట్, కరెన్సీ, బలూచిస్తాన్ మీడియా సంస్థలు, వాణిజ్యం మరియు రాయబార కార్యాలయాల ఏర్పాటు ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది; దీనికి సంబంధించిన తేదీలు తగిన సమయంలో ప్రకటించబడతాయి. బలూచిస్తాన్ నాయకత్వాన్ని ఏకం చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి, మరియు చరిత్రలో మొదటిసారిగా, మేమంతా ఏకమై ఆక్రమణ దళాలను ఓడించడానికి సంసిద్ధంగా ఉన్నాము.లిబలూచిస్తాన్ గళాన్ని ప్రపంచ స్థాయికి చేర్చి, మా ప్రజల గొంతుకగా నిలిచిన ప్రపంచవ్యాప్త (ముఖ్యంగా భారతదేశానికి చెందిన) ధైర్యవంతులైన ప్రధాన మీడియా, థింక్ ట్యాంకులు, పరిశోధకులు, కవులు, రచయితలు, విద్యార్థులు, న్యాయవాదులు, పౌర సమాజం, వ్యాపార వర్గాలు, మత పెద్దలు, పార్లమెంటు సభ్యులు మరియు ఇతర సోదర సోదరీమణులందరికీ బలూచిస్తాన్ గణతంత్ర దేశం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.లి మా భూమి బలూచిస్తాన్ నుండి క్యాన్సర్ లాంటి పాకిస్తాన్ ఆక్రమణను తొలగించడానికి బలూచిస్తాన్ ప్రజలకు నైతిక మద్దతు కొనసాగాలి.లక్షలాది ప్రాణాలను త్యాగం చేసిన మా ఆరు కోట్ల మంది గౌరవనీయ ప్రజల పట్ల మేము గర్వపడుతున్నాము. యాభై వేల మందికి పైగా బలోచ్ ప్రజలు ఇప్పటికీ పాకిస్తాన్ హింసా కేంద్రాలలో అమానుషమైన అకృత్యాలను అనుభవిస్తున్నారు. మేము వారిని ఎప్పటికీ మర్చిపోము. నేటి స్వాతంత్ర్య విజయం మా గొప్ప అమరవీరులు, వేలాది మంది రాజకీయ కార్యకర్తలు మరియు ఖైదీల చిరస్మరణీయ త్యాగాల ఫలితమే.స్వాతంత్ర్యం పళ్ళెంలో పెట్టి ఇవ్వరు. మా వెయ్యేళ్ళ చరిత్ర త్యాగాలతో నిండి ఉంది. మా పూర్వీకులు మొఘలులు, అలెగ్జాండర్ ది గ్రేట్ మరియు బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో సహా అన్ని విదేశీ దురాక్రమణ దారులకు వ్యతిరేకంగా బలూచిస్తాన్ స్వాతంత్ర్యాన్ని కాపాడి విజయం సాధించారు. బలూచిస్తాన్ విజయాన్ని ఎందుకు ఆలస్యం చేస్తున్నారని అలెగ్జాండర్ ది గ్రేట్ తల్లి అతనికి లేఖ రాసినప్పుడు, బలూచిస్తాన్‌లో తాము తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటున్నామని అతను బదులిచ్చాడు. బలూచిస్తాన్ ప్రజలు ఎల్లప్పుడూ విదేశీ దురాక్రమణదారులను అడ్డుకుని, వారిని బలూచిస్తాన్ నుండి వెళ్ళిపోయేలా చేశారు. పాకిస్తాన్ వద్ద వేలాది ట్యాంకులు, వందలాది యుద్ధ విమానాలు, ఫిరంగులు మరియు పెద్ద సైన్యం ఉండవచ్చు, అయినప్పటికీ శారీరక, మానసిక మరియు పోరాట సామర్థ్యంలో బలూచిస్తాన్ సైన్యం పాకిస్తాన్ సైన్యం కంటే పది రెట్లు ఎక్కువ శక్తివంతమైనది మరియు విజయవంతమైనది. బలూచిస్తాన్ సైన్యం ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోగల దృఢమైన శక్తి మరియు ప్రపంచంలోని వృత్తిపరమైన సైన్యాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. బలూచిస్తాన్ విస్తీర్ణం దృష్ట్యా దానికి పెద్ద సైన్యం అవసరం; అందువల్ల బలూచిస్తాన్ గణతంత్రం ఐదు లక్షల మంది సైన్యాన్ని సిద్ధం చేసింది.బలూచిస్తాన్ పాకిస్తాన్‌లోని ఒక రాష్ట్రం కాదు, అది భవిష్యత్తులో ఒక శక్తివంతమైన దేశం. ఇది ఆర్థిక, దౌత్య, రక్షణ రంగాలలో ప్రపంచ పటంలో తన ఉనికిని చాటుకుంటున్న ఒక ప్రజాస్వామ్య, లౌకిక దేశం. ఇది అన్ని రకాల మత తీవ్రవాదం నుండి విముక్తి పొందిన దేశం. బ్రిటిష్ వారు ఉపఖండాన్ని విడిచి వెళ్తున్నప్పుడు, 1947 ఆగస్టు 11న బలూచిస్తాన్ తన స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది. ఆ రోజు నుండి నేటి వరకు మేము ప్రపంచ పటంలో ఒక స్వతంత్ర దేశంగా నిలిచాము. ఇప్పుడు మా పోరాటం స్వాతంత్ర్య ప్రకటన దశను దాటి, ప్రపంచ గుర్తింపు పొందే దశకు చేరుకుంది .ఐక్యరాజ్యసమితి, ఆసియాన్, ఆఫ్రికన్ యూనియన్, ఓఐసి మరియు యూరప్‌లోని సభ్య దేశాలన్నీ తమ అర్థవంతమైన మౌనాన్ని వీడాల్సిన సమయం ఆసన్నమైంది. బలూచిస్తాన్ అత్యంత సంపన్న ప్రాంతాలలో ఒకటి. ఇది పాకిస్తాన్ లాగా యాచించకుండా, ఆరోగ్యం, విద్య మరియు మానవ సంక్షేమం కోసం ప్రపంచానికి గణనీయమైన నిధులను, సహాయాన్ని అందించగలదు. ఐక్యరాజ్యసమితి కూడా బలూచిస్తాన్ చరిత్రను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. తన స్వాతంత్ర్యం మరియు వనరులపై పూర్తి నియంత్రణ సాధించిన తర్వాత, ఈ ప్రాంతంలోని అవసరమైన దేశాలకు ఆర్థిక సహాయం అందించాలని బలూచిస్తాన్ ఉద్దేశిస్తోంది. ఈ ప్రాంతంలోని పేద మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రజల ఆరోగ్యం, విద్య, ప్రాథమిక సౌకర్యాలు మరియు వాతావరణ మార్పు రంగాలలో సానుకూల మరియు నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి బలూచిస్తాన్ గణతంత్రం సిద్ధంగా ఉంది.బలూచిస్తాన్ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, రక్షణ, భద్రత మరియు సాంకేతిక రంగాలలో రెండు ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని ఉద్దేశిస్తోంది. ఒక అంచనా ప్రకారం, బలూచిస్తాన్‌లో యాభై ట్రిలియన్ డాలర్ల విలువైన వివిధ రకాల అరుదైన ఖనిజాలు మరియు ఇంధన వనరులు ఉన్నాయి. మేము మిత్ర దేశాలతో రక్షణ ఒప్పందాలు, స్మార్ట్ సిటీలు మరియు అసాధారణమైన దేశ నిర్మాణ ప్రాజెక్టులకు సిద్ధంగా ఉన్నాము. విదేశీ పెట్టుబడిదారులకు బలూచిస్తాన్ ఒక స్వర్గం. అభివృద్ధి వేగవంతం కావడానికి మాకు నైపుణ్యం గల వ్యక్తులు అవసరం.బలూచిస్తాన్ స్వాతంత్ర్య వేడుకలను నిరోధించడానికి, పాకిస్తాన్ ఆక్రమణ విదేశీ సైన్యం మొబైల్ మరియు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. మరియు బలూచిస్తాన్‌లోని కలత్, క్వెట్టా, ఖుజ్దార్ మరియు మరికొన్ని ప్రాంతాలలో, సైనిక కంటోన్మెంట్లు మరియు పోలీస్ స్టేషన్ల చుట్టూ పెద్ద కందకాలు తవ్వింది; ఇది పాకిస్తాన్ సైన్యం యొక్క భయానికి మరియు వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనం. బలూచిస్తాన్‌లోని అన్ని ప్రాంతాలలో, పాకిస్తాన్ వైమానిక దళం ఇప్పటికీ గస్తీ కాస్తోంది, డ్రోన్‌లు ఆకాశంలో ఎగురుతున్నాయి మరియు హెలికాప్టర్లు నిఘా నిర్వహిస్తున్నాయి. కానీ ఫిరంగులు, తుపాకుల నీడలో కూడా, బలూచిస్తాన్ ప్రజలు తమ తమ ప్రాంతాలలో స్వాతంత్ర్యాన్ని జరుపుకున్నారు మరియు పాకిస్తాన్ అడ్డంకులన్నింటినీ బద్దలు కొట్టారు. ఇంటర్నెట్ షట్‌డౌన్ కారణంగా, చిత్రాలు, వీడియోలు మరియు నివేదికలు రావడానికి సమయం పడుతోంది, కానీ అతి త్వరలో మేము పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని మరియు వైఫల్యాన్ని యావత్ ప్రపంచం ముందు బహిర్గతం చేస్తాము.

# పాఠశాల మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ

**కోదాడ, ఆగస్టు 12 (మీడియా టుడే)–:** కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామంలోని ఎంపీపీ, హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా, బలంగా ఎదుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, వంట సిబ్బంది, స్వీపర్లు పాల్గొన్నారు.



# నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి కావాల్సిందే

**ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 12:** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదు.రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాల్సిందేనని,నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందే.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పూర్తి జవాబుదారిగా వ్యవహరిస్తుంది. అటు వైపు నిత్యం ప్రయాణించే వారికి ఏళ్ల తరబడి నరకప్రాయంగా మారిందని,అందుకోసమే 2026 దసరా నాటికి పూర్తి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందేనని సమీక్షలో మంత్రి పునరుద్ఘాటించారు. అధికారులు మనసుపెట్టి పనిచేయండి.మ్యాన్ పవర్ పెంచి..మూడు షిఫ్టుల్లో పనులు చేయాలి..రాత్రి వేళల్లో 11 నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా పనులు జరగాలి.కారిడార్ కింద బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాల్సిందే.అటు నారపల్లి(జూ=×) వైపు నుండి,ఇటు ఉప్పల్ వైపు నుండి..ఇరువైపుల లాంచింగ్ గడ్డర్లతో పనులు వేగం పెంచాలి.ప్రతి పది రోజులకు ఒకసారి నేను స్వయంగా క్షేత్రస్థాయి పనుల పురోగతి సమీక్షిస్తా..ప్రతి రోజు వర్క్ ప్రోగ్రెస్ చూపించాలి అని అన్నారు.ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో నడుస్తున్న పనులపై మంత్రి కూలంకషంగా చర్చించారు.. సైట్ లోని కచ్చితమైన వాస్తవ పరిస్థితులు చెప్పాలని మంత్రి అధికారులు,వర్క్ ఏజెన్సీని అడిగారు.ప్రస్తుతం ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ 60% మేర పనులు పూర్తయ్యాయని మరో 40% పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు,వర్క్ ఏజెన్సీ ప్రతినిధులు వివరించారు.సైట్లో సెగ్మెంట్ తయారు చేయుటకు నాలుగు బెడ్లు,నాలుగు గ్యాంట్రీస్ తో 300మంది కార్మికులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారనీ మంత్రికి చెప్పారు అధికారులు,వర్క్ ఏజెన్సీ. ప్రస్తుత పరిస్థితుల్లో రాత్రిపూట పనుల వల్ల మరింత సమయం పట్టే అవకాశం ఉన్నదని విజ్ఞప్తి చేసిన నిర్మాణ సంస్థ.2026 అక్టోబర్ 31 నాటికి అందుబాటులోకి తెస్తామని డెడ్ లైన్ పెట్టుకున్నాం..ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులు గురించి ఆలోచించాలన్న మంత్రి.2026 సంవత్సరంలో ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిందే.. అధికారులు,వర్క్ ఏజెన్సీ ఆ దిశగా పనిచేయాలని స్పష్టం చేసిన మంత్రి.ఈ సమీక్షలో ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి,పలువురు అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి అందరికీ చేయూత పెన్షన్లు ఇవ్వాలి సిపిఐ డిమాండ్



**మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 12:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాను అధికారంలోకి రావటానికి అర్హులైన అందరికీ పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచి,ఆ పార్టీ అధికారంలోకి వచ్చి మూడవ సంవత్సరం అవుతున్న నేటికి ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇవ్వలేదని ఆగస్టు 15 నాటికి అందరికీ పెన్షన్లు ఇస్తామని దరఖాస్తులు పెట్టుకోమని చెప్పి చివరికి వృద్ధులకు పెన్షన్లు ఇప్పుడు ఇవ్వటం లేదని చెప్పటం ఓటు వేసిన ప్రజలను మోసం చేయడమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ఈ రోజు సిపిఐ గరిడేపల్లి మండలం సమితి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు అర్హులైన అందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసి అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజన గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి,, తాను ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ పెన్షన్లు ఇచ్చి ఆదుకోవాలని అలాగే అధికారం లోకి రాగానే పెన్షన్ పైసలు డబల్ చేసి ఇస్తామని చెప్పిన దానికి, కట్టుబడి పెన్షన్ పైసలు కూడా పెంచి ఇచ్చి పెన్షన్ దారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, తిరగమల్ల కిరణ్, చెవ్వా ఎంకన్న, జోన్లగడ్డ తిరుపయ్య, సైదులు, ఎడవల్లి ఎంకన్న, సుభాని,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులతో సమావేశం



**కోదాడ, ఆగస్టు 12 (మీడియా టుడే)–:** కోదాడ మండల పరిధిలో ద్వారకుంట గ్రామం లో ఆర్డీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటల మార్పిడిపై రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ, రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, మినుము, పెసలు, బొబ్బర్లు, వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. వ్యవసాయదారుల రైతుల పొలాల వద్దకు వెళ్లి పరిశీలించారు.ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలికీ సురేష్, ఎమ్మార్వో సంతోష్ కిరణ్,ఆర్ఐ జగదీష్, జిపిఓ జబ్బార్ వార్డ్ మెంబర్లు వనపర్తి పిచ్చయ్య, పాలడుగు జాన్, రైతులు కాస్పరాజు సురేష్, పత్తిపాక వెంకటేశ్వర్లు, సుంకరి మల్లేశ్వరరావు , తూములూరి పుల్లయ్య,పత్తిపాక రామచంద్రయ్య ,పత్తిపాక జానయ్య, పత్తిపాక గోవిందు, శ్రీరామ్ భద్రయ్య, పిట్టల సైదులు సిరంశెట్టి నాగేశ్వరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో SIR కార్యక్రమం విజయవంతం

### 45 రోజుల పాటు SIR కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, BLAలకు అభినందనలు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 12 న్యూస్,** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరియు ఖూ= కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు, ప్రశాంతి హిల్స్ డివిజన్--58లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దీూాలు 45 రోజుల పాటు నిర్వహించిన ూ×= కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ూజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ూ×= కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకరించిన ూ×= ఇన్‌చార్జీలు, ూజజ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి గారు, ఎలిమినేటి అమరేందర్ రెడ్డి గారు, జఎ యాదయ్య గారు, అలాగే ఖూ= టీమ్ ూాలు హన్మంత్ రావు గారు, రవీందర్ గారు, వెంకటేష్ గారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. SIR కార్యక్రమం విజయవంతానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దీూాలు మరియు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు

# అమెరికా పర్యటనలో ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించిన కోలన్ శంకర్ రెడ్డి

**బాలాపూర్ (ఎవఒఙఫశీఝఎ రిపోర్టర్ ) ఆగష్టు 12 న్యూస్,**



అమెరికా దేశ పర్యటనలో భాగంగా న్యూయార్క్ నగరంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ మరియు వరల్డ్ ట్రేడ్ సెంటర్ (ఔజ) ప్రాంతాలను కోలన్ శంకర్ రెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ న్యూయార్క్ హార్బర్‌లోని లిబర్టీ ఐలాండ్‌లో ఉన్న అమెరికా ప్రముఖ చారిత్రక కట్టడాల్లో ఒకటి. అనంతరం న్యూజెర్సీలోని ప్రసిద్ధ అక్షర్‌ధామ్ దేవాలయాన్ని సందర్శించి, అక్కడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు. న్యూజెర్సీ రాబిన్స్‌విల్లేలోని దీూూా స్వామినారాయణ అక్షర్‌ధామ్ భారతీయ హిందూ కళ, వాస్తుశిల్పం మరియు ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. అదేవిధంగా న్యూజెర్సీలోని శ్రీ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకుని, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. కోలన్ శంకర్ రెడ్డి (బాలాపూర్ లడ్డూ)బీజేపీ రాష్ట్ర కన్వీనర్, కో-ఆపరేటివ్ సెల్, తెలంగాణ

# ఖమ్మం క్వారీ లారీ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గా బండారి మధు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : బుధవారం ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ సలహాదారులు నరేంద్ర ఆదేశాల మేరకు ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీస్ లో కొత్తగా ఎన్నుకోబడిన క్వారీ లారీ డ్రైవర్ల యూనియన్ సభ్యులు బండారి మధు ప్రెసిడెంట్,వైస్ ప్రెసిడెంట్ కుంట శీను, సెక్రటరీ చింతల ఉపేందర్, మిగతా పాలకవర్గ సభ్యుల్ని సన్మానించడం జరిగినది. అదేవిధంగా ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సలహాదారులు నరేంద్ర క్వారీ లారీ యూనియన్ సభ్యులకి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మీకు ఏ సమస్య వచ్చినా ప్రెసిడెంట్ కిషన్, మా యూనియన్ అండ ఎప్పుడు మీకు ఉంటదని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పాషా,మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం,ట్రెజరర్ సైదులు,సెక్రటరీ జానీ,ట్రెజరర్ టి.రామ్మూర్తి జాయింట్ సెక్రటరీ నరసింహారావు, ఈసీ మెంబర్ వెంకటేష్, రమేష్ , రఘు , గంగరాజు ,నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ పితామహుడు ఎస్. ఆర్. రంగనాథన్ జయంతి వేడుకలు



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 12**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల శాఖ గ్రంథాలయంలో భారతదేశంలో లైబ్రరీ సైన్స్ ( గ్రంథాలయ శాస్త్ర ) పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ ( శియాలి రామామృత రంగనాథన్ ) కి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మేరు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి, వలిగొండ మండలం విద్యాధికారి సుంకోజు భాస్కర్, మండల ప్రజా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు, స్థానిక వార్డు మెంబర్ కృష్ణ మౌనిక, 8 వ వార్డు మెంబర్ మైసోళ్ళ మాధవి రామనర్సు, వలిగొండ మండల బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ,పబ్బు సురేందర్, కాసుల వెంకటేశం, చిలుకూరి సత్తిరెడ్డి, ఆదిమూలం సోమయ్య, పిట్టల ఆంజనేయులు, నన్నయ్య మహాకవి పద్మ అవార్డు గ్రహీత పారుపల్లి నరసింహ, అంగన్వాడి టీచర్ పంజాల పద్మ, పశు వైద్య అధికారి సిద్ధగోని రేఖ, మన్నెం ప్రకాష్ రెడ్డి, ఎమ్మె ప్రసాద్, నాగేల్లి పాండు, ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అలాగే తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### గిరిజన సంప్రదాయాల నడుమ వనదేవతల దర్శనానికి ప్రణాళికబద్ధంగా అన్ని ఏర్పాట్లు చేయాలి.

### జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా తాడ్వాయి ఆగష్టు12(మీడియా టుడే)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 16వ తేదీన మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ సందర్శన, గిరిజన సంస్కృతి సాంప్రదాయాల నడుమ ముఖ్యమంత్రి వనదేవతల దర్శనానికి ప్రణాళిక బద్ధంగా అన్ని పనులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల ప్రాంగణంలో చేపడుతున్న ఏర్పాట్లను, హెలప్యాడ్, కమాండ్ కంట్రోల్ రూమ్ లను జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా తొలుత మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రత, వాహనాల రాకపోకలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సమ్మక్క--సారలమ్మ వనదేవతల ఆలయ ప్రాంగణంలో కలియ తిరుగుతూ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై గుత్తేదారుతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, పనులు పూర్తయిన వెంటనే మిగిలిపోయిన గ్రానైట్ రాళ్ళు, నిర్మాణ వ్యర్థాలను తొలగించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సంబంధిత గుత్తేదారునకు ఆదేశించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల నడుమ ముఖ్యమంత్రి వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించే సందర్భంగా ఆశీర్వచనాలు, శేషవస్త్రాల సమర్పణ, మొక్కులు చెల్లించడం తదితర కార్యక్రమాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పక్కాగా సిద్ధం చేసుకోవాలని ఆలయ ఈవోను కలెక్టర్ ఆదేశించారు. వనదేవతల ప్రాంగణం చుట్టుపక్కల గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ చేపట్టి మొక్కలు నాటాలని, ఆలయ ప్రాంగణంలో గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసిన భారీ పీటీ బీమ్స్‌ను పూలతో ఆకర్షణీయంగా సుందరీకరించాలని సంబంధిత అధికారులను సూచించారు. ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా కనిపించేలా సుందరీకరణ పనులను పూర్తి పూర్తి చేయాలన్నారు. వనదేవతల దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించనున్నందున అవసరమైన ఏర్పాట్లతో సిద్ధం చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, వాహనాల నియంత్రణ, ప్రోటోకాల్, రాకపోకలు, ఆలయ పరిసరాల్లో భద్రత తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి, ఆర్డీవో కృష్ణవేణి, డీఎస్పీ రవీందర్, ఆలయ ఈవో వీరస్వామి, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్ సింగ్, గుత్తేదారులు ఆదినారాయణ, తాడ్వాయి తహసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలి

### నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి పరిసరాలను ఆకర్షణీయంగా సుందరీకరించాలి

### జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ఆగష్టు12(మీడియా టుడే)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన ములుగు జిల్లా పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు పరిసరాలను ఆకర్షణీయంగా సుందరీకరించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హెలిప్యాడ్‌ను, గట్టమ్మ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ నిర్మాణం పనులను పరిశీలించి, గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హెలిప్యాడ్ వద్ద చేపడుతున్న బారికేడింగ్, వీవీఐపీ వేచి ఉండే టెంట్, భద్రతా ఏర్పాట్లతో పాటు పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పైలాన్ నిర్మాణంతో పాటు ఇతర పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆకర్షణీయంగా సుందరీకరించాలని ఆదేశించారు. గట్టమ్మ దేవాలయ పరిసరాల పరిశుభ్రత, సుందరీకరణ, వాహనాల పార్కింగ్ స్థలాలు, భద్రత తదితర అంశాలను సమీక్షించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



అనంతరం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని పరిశీలించారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న పైలాన్ పనుల పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం, స్టేట్ బోర్డ్ ఛాంబర్, జిల్లా కలెక్టర్ ఛాంబర్ తో పాటు వివిధ కార్యాలయ గదులను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నాటికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, ఆర్డీవో కృష్ణవేణి, మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్, డీఎస్పీ రవీందర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ములుగు తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# SIR కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు

### - నల్లెంకి ధన్ రాజ్ గౌడ్



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 12 న్యూస్,** భారత ఎన్నికల సంఘం నిర్వహించిన ప్రత్యేక ఎన్యుమరేషన్ (ూ×=) కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్--34లో విజయవంతంగా పూర్తి చేయడంలో కృషి చేసిన లిూజు=ూ, +ఎవీజ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్, దీూాలు, దీూాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకులి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లినల్లెంకి ధన్ రాజ్ గౌడ్‌లి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లిఎనుముల రేవంత్ రెడ్డి, ూజజ అధ్యక్షులు లిలిబొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే లిలికిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=), మహేశ్వరం నియోజకవర్గ ూ×= ఇన్‌ఛార్జ్, ూజజ సభ్యులు లిలిదేప భాస్కర్ రెడ్డి, డాక్టర్స్ కాలనీ ూ×= ఇన్‌ఛార్జ్ లిలినవారు మల్లారెడ్డి, ఖూ= ూాలు లిలివెంకటేష్ యాదవ్, రవీందర్, గుండు హనుమంతరావులి సూచనలు, పార్టీ పిలుపు మేరకు గత 45 రోజులుగా ూ×= కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ూ×= ఎన్యుమరేషన్ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో రేయింబవళ్లు శ్రమించి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, సమర్పణ ప్రక్రియను పూర్తి చేసిన లిశ్రీనివాసరావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ నరేష్, సూపర్వైజర్లు, దీూాలు, దీూాలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కృషి అభినందనీయమనిలి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు నమోదు, సవరణ ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి కాలనీలో పర్యటించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ఫారాలను సేకరించి సమర్పించడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపినచొరవ అభినందనీయమన్నారు. SIRకార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ తరఫున, వ్యక్తిగతంగా తన తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు లినల్లెంకి ధన్ రాజ్ గౌడ్‌లి తెలిపారు.

# ఘనంగా భాజపా మండల పార్టీ ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు :12**







యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాన నరేంద్ర మోడీ పిలుపు మేరకు వలిగొండ మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ తిరంగా ర్యాలీలో పాల్గొన్న జాతీయవాదులు, బిజెపి నాయకులు, వివిధ కుల సంఘాల పెద్దలు మాట్లాడుతూ ఈ తిరంగా ర్యాలీ దేశ ప్రజల యొక్క ఐక్యతను తెలియజేస్తుందని, అందుకు ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులని వారందరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని, దేశ ఔన్నత్యం కోసం ప్రతి ఒక్క భారతజాతి బిడ్డ పనిచేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్, వలిగొండ సర్పంచ్ వెంకట పాపిరెడ్డి, బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు రాచకొండ కిష్టయ్య, కనతాల అశోక్ రెడ్డి, బందారపు రాములు, రాస వెంకట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మైసొల్ల రామనర్సు, జిల్లా నాయకులు బచ్చు శ్రీనివాస్, మైసోళ్ళ మత్స్యగిరి, మండల పదాధికారులు నాగరాజు, రంజిత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల కార్యదర్శిలు వెంకటేశం, మహేష్, శ్రీనివాస్, మండల నాయకులు నరసింహ, రామచంద్రం, చిన్న మత్స్యగిరి, మాటూరి కృష్ణ, వెంకటేశం, జంగయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాతవాహన పీజీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన వీసీ

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 12 :**

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న పీజీ ద్వితీయ సెమిస్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించేందుకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ తో కలిసి విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష గదులను సందర్శించి, హాల్ టికెట్లు, సీటింగ్ ఏర్పాట్లు, హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, చీఫ్ సూపరింటెండెంట్లుకు పలు కీలక సూచనలు చేస్తూ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలనిమాల్ ప్రాక్టీస్/ కాపీయింగ్ కు ఎలాంటి తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



# నేరాల దర్యాప్తులో వేగం పెంచాలి

## లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 12,**
మెదక్ జిల్లాలో నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టడంతో పాటు కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దర్యాప్తులో ఉన్న పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని ఎస్పీ సమీక్షించారు. ప్రతి కేసును నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు.గ్రేవ్ కేసుల్లో శాస్త్రీయ ఆధారాలను సేకరించి, నిందితులకు శిక్షపడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, నేరాల నియంత్రణకు బ్లూకోల్ట్స్, నైట్ పెట్రోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలను జియోట్యాగింగ్ చేయాలని సూచించారు. రోడ్డు భద్రతలో భాగంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. సీసీటీఎన్ఎస్, ఈ-సాక్ష్య తదితర అప్లికేషన్లలో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేలా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, సీఐలు మహేష్, రేణుక, వెంకట రాజా గౌడ్, సైదా, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, రంగాకృష్ణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రతాలు కృష్ణాష్టమి వేడుకలు పోచమ్మ తల్లి ఊరు బోనాలు నిర్వహణపై చర్చ



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 12):**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవాలయం లో బుధవారం ఉదయం 11 గంటలకు శ్రావణమాసం ఉత్సవాల సందర్భంగా పోచమ్మ తల్లి ఊరు బోనాలు వరలక్ష్మి వ్రతం కృష్ణాష్టమి ఉట్లు కొట్టే కార్యక్రమల గురించి అందరితో చర్చించి అన్ని కార్యక్రమాలకు తేదీలు నిర్ణయించబడతాయని ఆలయ కమిటీ సభ్యులు తీర్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పున నిర్మాణ కమిటీ అధ్యక్షులు పోకల మనోహర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పోకల శ్రీధర్, కోశాధికారి కేతేపల్లి వెంకటేష్, కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బొప్పి అశోక్, బొబ్బిలి శీను, అకుల శ్రీను, ఆంజనేయులు, పాండు, బేల్లి బాలరాజు, మధునాకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో అరటి మొక్కలు నాటిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 12 :**
కరీంనగర్ నగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆవరణలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అరటి మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, చిన్నప్పటి నుంచే ప్రకృతిపట్ల ప్రేమ, చెట్ల పట్ల బాధ్యతాభావం అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాలలు విద్యతో పాటు సామాజిక బాధ్యతలను పెంపొందించే కేంద్రాలుగా ఉండాలని ఆయన అన్నారు. పాఠశాలకు 200 అరటి మొక్కలను రంగు సంపత్ ఇవ్వడం జరిగింది.అనంతరం విద్యార్థులకు సువర్ణప్రాశన చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న విద్యా, ఆరోగ్య, పర్యావరణ కార్యక్రమాలను మేయర్ అభినందించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్,బొడ్ల శ్రీనివాస్,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్, ఏపీపీ చంద్ర, మాసం గణేష్, దేవసాని సరస్వతీ సత్యనారాయణ , పాఠశాల ప్రధానాచార్యులు మోర రణదీర్ , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ట్రైనీ ఆఫీసర్లకు వైద్యశాఖ కార్యక్రమాలపై అవగాహన




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 12**
మెదక్ జిల్లాలోని వివిధ శాఖల కార్యక్రమాలపై ట్రైనింగ్ లో భాగంగా ఈ రోజు సర్ధానా పి.హెచ్.సి. పరిధిలోని ఘన్పూర్ హవేలీ ని గ్రూప్ 2 ట్రైనీ ఆఫీసర్లు ( తహశీల్దార్లు) సందర్శించి పి.హెచ్.సి.ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, పి.హెచ్.సి. సిబ్బంది విధులు, ఆశ కార్యకర్త సేవలు, ఏ.ఎన్.ఎం, సూపర్వైజర్, ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్ ల విధి విధానాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న నిరంతర సేవల గురించి హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఎస్. మదన్ మోహన్ వివరంగా తెలియజేశారు. ఎం.ఎల్.హెచ్.పి. అర్. సమదానిక, హెల్త్ సూపర్వైజర్ టి.ఏ.సునంద, ఏ.ఎన్.ఎం.సునీత, ఆశ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సమ్యక్ కరాండేకు కాంస్య పతకం

**- సిరాల (బడగం) గ్రామంలో ఘన సన్మానం**



**భైంసా ఆగస్టు మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
(బడగం) గ్రామానికి చెందిన బాల క్రీడాకారుడు సమ్యక్ కరాండే జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కాంస్య పతకం సాధించి గ్రామానికి, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకువచ్చాడు.హైదరాబాద్ చంపాపేట్‌లోని మంధా బాలరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఆగస్టు 9న నిర్వహించిన 1వ జైఎస్కే నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో తెలంగాణ రాష్ట్రం తరఫున సమ్యక్ కరాండే పాల్గొని ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించాడు.ఈ సందర్భంగా సమ్యక్ కరాండేను గ్రామ బడగాం సిరలా గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ వాగ్మారే దిగంబర్, వార్డు సభ్యులు వాగ్మారే చక్రధర్, షానే సాహెబ్ రావు, భోజారం,వ్యవసాయ విస్తరణ అధికారి అంబాదాస్ తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామ ప్రజలు కూడా బాల క్రీడాకారుడిని అభినందించారు.చిన్న వయసులోనే జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకం సాధించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధిస్తూ గ్రామానికి, తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సమ్యక్ కరాండేకు గ్రామ ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ కూచన్‌పల్లిలో ఘనంగా పద్యధారణ పోటీలు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 12**




హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్‌పల్లిలో బుధవారం తెలుగు భాష, తెలుగు పద్యాల గొప్పతనాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో పద్యధారణ పోటీలు నిర్వహించారు.రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తాళ్లూరి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పద్యాలను చక్కగా ఆలపించిన విద్యార్థులను నగదు ప్రోత్సాహకాలతో సత్కరించారు. సుమారు 40 మంది విద్యార్థులకు కలిపి రూ.15,000 నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అలాగే వచన కవితలు రాసిన విద్యార్థులను కూడా నగదు ప్రోత్సాహకాలతో అభినందించారు.ఈ సందర్భంగా తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ మాతృభాష ఎంతో గొప్పదని, తెలుగు పద్యాలు విద్యార్థుల్లో మంచి విలువలు, నీతి, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. తెలుగు భాషపై విద్యార్థులకు ఆసక్తి పెంచడంతో పాటు పద్యాలను నేర్చుకునేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే తెలుగు భాషపై పట్టు సాధించాలని సూచించారు. పద్యాలు, కవితలు స్వయంగా రాయడం, నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, సృజనాత్మకత పెరుగుతాయని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తాళ్లూరి సాంబశివరావు సేవలను ఆయన అభినందించారు.ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకొని తెలుగు కవితలు, పద్యాలపై పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు.కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఎల్లం, శశికుమార్, సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామంలో 33 కుటుంబాలకు దుస్తుల పంపిణీ.

**మణుగూరు,ఆగస్టు 12(మీడియా టుడే):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మారుమూల అటవీ ప్రాంతంలోని వలస ఆదివాసీ గ్రామం బుడుగులలో లిటిల్ కాజ్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని 33 కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులకు కాలానుగుణ వ్యాధులు, వాటి నివారణ చర్యలు, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.రహదారి సౌకర్యాలు లేకపోవడంతో ప్రభుత్వ సేవలు, వైద్యం, అత్యవసర సదుపాయాలు పొందడంలో గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నిర్వాహకులు తెలుసుకున్నారు. మారుమూల ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, సామాజిక అభివృద్ధి, మానవతా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని రాజూ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లిటిల్ కాజ్ సొసైటీ డైరెక్టర్ నిదానపల్లి ప్రసాద్, కో-ఆర్డినేటర్ పడిగ నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తాలిపేరు ప్రాజెక్టు, ఏకలవ్య పాఠశాలలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు

**- నీటి లభ్యతపై నిరంతర పర్యవేక్షణ..**
**- విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.**



**భద్రాద్రి కొత్తగూడెం,ఆగష్టు12(మీడియా టుడే):**
జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం చర్ల మండలంలో పర్యటించి తాలిపేరు ప్రాజెక్టు, ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తాలిపేరు ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ ప్రస్తుత నీటిమట్టం, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, నీటి విడుదల, ప్రాజెక్టు నిర్వహణ, సిబ్బంది వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 73.80 మీటర్ల నీటిమట్టం ఉందని, పూర్తి స్థాయి నీటిమట్టం 74 మీటర్లు అని అధికారులు తెలిపారు. బుధవారం సుమారు 2,200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని, ఛత్తీస్‌గఢ్ ప్రాంతం నుంచి ప్రధానంగా నీటి ప్రవాహం వస్తుందని వివరించారు.ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా 200 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 30 క్యూసెక్కుల నీటిని ఆయకట్టుకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ద్వారా సుమారు 24 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు వివరించారు. ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన సిబ్బంది, గేట్లు, యంత్రాంగం పనితీరును కలెక్టర్ సమీక్షించారు.అనంతరం కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ గేట్ల నిర్వహణ, నీటిమట్టం, నీటి ప్రవాహాన్ని పర్యవేక్షించే విధానాన్ని తెలుసుకున్నారు. ప్రాజెక్టు గేట్లు, కంట్రోల్ రూమ్, ఇతర యంత్రాంగం నిరంతరం పనిచేసేలా నిర్వహణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్‌లో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.

**విద్యార్థులతో ముఖాముఖి..**
తాలిపేరు ప్రాజెక్టు అనంతరం చర్లలోని ఏకలవ్య మోడల్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, హెల్త్ సెంటర్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, బోధనా విధానం, వసతి సౌకర్యాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలను తనిఖీ చేసి విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.వంటశాలను పరిశీలించిన కలెక్టర్ ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలుపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు. వంటశాల, పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.హెల్త్ సెంటర్‌లో వందుల నిల్వలు, వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షల వివరాలను ఏఎన్ఎంను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల హాజరు రిజిస్టర్‌తో పాటు ఇతర రికార్డులను కూడా పరిశీలించారు.

**విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..**
ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఆరోగ్యం, పోషకాహారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేసి అవసరమైన వారికి ప్రత్యేక బోధన అందించాలని సూచించారు.పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతి, వైద్య సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసేలా ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్, ఇరిగేషన్, విద్యాశాఖ అధికారులు, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రషర్ మిషన్ ఏర్పాటు అనుమతులు రద్దు చేయాలి

**పహిల్వాన్ పురం గ్రామ పంచాయతీ వద్ద గ్రామస్తుల ఆందోళన**

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 12**







యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో క్రషర్ మిషన్ ఏర్పాటు అనుమతులు రద్దు చేయాలని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రైతులు గ్రామ పంచాయతీ వద్ద బుధవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎలిమినేటి జంగారెడ్డి మాట్లాడుతూ గ్రామ శివారు ప్రాంతంలో అక్రమంగా నిర్మిస్తున్న క్రషర్ నిర్మాణాన్ని గ్రామ ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా సర్పంచ్ ఏకపక్షంగా తీర్మానం చేసి క్రషర్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని గ్రామ సభలో ప్రజలు క్రషర్ నిర్మాణాన్ని చేపట్టవద్దని చెప్పినా వినకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా సర్పంచ్ ప్రయత్నిస్తున్నారని, క్రషర్ లీజు ఉన్న సర్వే నెంబర్లలో నిర్మాణాలు చేపట్టకుండా రైతులకు నష్టం కలిగించే విధంగా పొలాల మధ్యలో నిర్మాణం చేపట్టడం వల్ల అక్కడ పంట పొలాలు చెడిపోయి పశుపక్షాదులు పెంచడానికి సైతం ఇబ్బంది ఉంటుందని రైతులు తమ ఆవేదన వెలిబుచ్చారు

మీడియా టుడే

సోమవారం,ఫిబ్రవరి2, 2026

# పాపన్నపేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి**

పాపన్నపేట, ఆగస్టు 12: భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం పాపన్నపేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో జాతీయవాదులు, బీజేపీ నాయకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో మువ్వన్నెల జెండాలు పట్టుకొని మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా దేశభక్తి నినాదాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ, నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం ఎంతోమంది భారతమాత బిడ్డల త్యాగాల ఫలితమని అన్నారు. ప్రతి భారతీయుడు, ముఖ్యంగా యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. తమ తమ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ దేశ కీర్తి ప్రతిష్టలను ఖండాంతరాలకు చాటేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాసు రాధా మల్లేష్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి తెలిపారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బీకొండ రాములు నేత, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్, జిల్లా నాయకులు సుభాష్ చందర్ గౌడ్, ఏంఎల్ఎన్ రెడ్డి, నాగభూషణం, మల్లేశం, బొక్కల భాగేష్, వడ్ల భాగేష్, జిన్నగోపాల్, రాజు, చంద్రయ్య, సుంకరి కిష్టయ్య, నర్సింలు, వెంకట్, శ్రావణ్, గౌస్, జగదీష్, సంతోష్ గౌడ్, కనుకంటి విట్టల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేశ్వర్, అధ్యాపకులు, గ్రామస్తులు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుభవపూర్వక అభ్యాసానికి గీతం పెద్దపీట

## ఆటోడెస్క్ ఫ్యూజన్ ఇన్ సైడర్ కార్యక్రమం ఏర్పాటు - చురుకుగా పాల్గొన్న విద్యార్థులు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 12 :** వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్, సాంకేతిక రంగాలలో రాణించడానికి అవసరమైన పరిశ్రమతో అనుబంధం, అనుభవపూర్వక అభ్యాసాలకు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా, గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు 'ఆటోడెస్క్ ఫ్యూజన్ ఇన్ సైడర్' పేరిట నైపుణ్య పెంపుదల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించింది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందడానికి, ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ లోని తాజా పరిణామాలను అర్థం చేసుకోవడానికి ఇది ఒక అవకాశాన్ని కల్పించింది. క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్ సుజయ్ డిసౌజా నేతృత్వంలోని ఆటోడెస్క్ పరిశ్రమ నిపుణులతో కూడిన ఎనిమిది మంది బృందం, విద్యార్థులతో సంభాషించి, అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్, ఉత్పత్తి-అభివృద్ధి రంగంపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. కొత్త ఆటోడెస్క్ ఉత్పత్తుల పరీక్ష, అనువర్తనాన్ని కూడా ప్రదర్శించి, విద్యార్థులకు అధునాతన రూపకల్పన, ఇంజనీరింగ్ సాధనాలపై ప్రత్యక్ష అనుభవాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు మూడు వారాల వ్యవధిలో పూర్తి చేయడానికి రూపకల్పన, అనుకరణ, సాంకేతిక చిత్రలేఖనం, చిత్రీకరణ (డిజైన్ , సిములేషన్ , టెక్నికల్ డ్రాయింగ్ అండ్ రెండేరింగ్ )తో కూడిన డిజైన్ సవాళ్లు ఇచ్చారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రాజెక్టు బృందాలు, వ్యక్తిగత ప్రతిభావంతులను వారి పనితీరు, ప్రాజెక్టు ఫలితాల ఆధారంగా అవార్డులతో సత్కరించనున్నారు. విద్యార్థులు, నిజ జీవిత సవాళ్లను పరిష్కరించడానికి ఇంజనీరింగ్ పరిజ్ఞానం, డిజైన్ థింకింగ్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఎలా అన్వయించగలరో ప్రదర్శిస్తూ, బరువును మోయగలిగే ఎక్సోస్కెలిటన్, స్వయంప్రతిపత్తితో పనిచేసే నదీ శుభ్రత రోబోట్ వంటి వినూత్న ఉత్పత్తి-అభివృద్ధి భావనలను కూడా ప్రదర్శించారు. కోర్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ రమేష్ వడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జయ ప్రకాష్ శ్రీవాస్తవ, ఆటోడెస్క్ ప్రతినిధులకు స్వాగతం పలికి, వారిని సత్కరించారు. ఇంజనీరింగ్ వృత్తిలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడంలో పరిశ్రమ-విద్యాసంస్థల సహకారం ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అధ్యాపకుడు డాక్టర్ వీరప్రతాప్ ఈ



కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఆటోడెస్క్ నిపుణులతో అర్థవంతమైన చర్చలలో నిమగ్నమయ్యారు. విద్యార్థులు ఉత్సాహంగా ప్రశ్నలడిగి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను బలోపేతం చేసుకోవడానికి, పరిశ్రమ పోకడలను అన్వేషించడానికి, అధునాతన ఇంజనీరింగ్ సాంకేతికతల ఆచరణాత్మక అనువర్తనాలను అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక సుసంపన్నమైన వేదికను అందించింది.

# నగరంలోని చెరువుల అభివృద్ధికి CSR నిధులతో ముందుకు రండి

## మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ (MAn+&□UD)

## చెరువుల అభివృద్ధి మరియు పునరుద్ధరణలో భాగస్వాములు కావాలని కార్పొరేట్ సంస్థలకు పీూఅండ్ఖణ పిలుపు





**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 12:** హైదరాబాద్‌లోని చెరువుల అభివృద్ధి మరియు పునరుద్ధరణకు కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ (జూ=) నిధుల ద్వారా మద్దతు ఇచ్చేందుకు ముందుకు రావాలని మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ (పీూడఖణ) కార్పొరేట్ సంస్థలను కోరింది. నగర చెరువుల అభివృద్ధి మరియు పునరుద్ధరణలో కార్పొరేట్ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో పీూఅండ్ఖణ మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సిఎస్ఆర్ జూ= రౌండ్ టేబుల్ 2.0' సమావేశంలో ఈ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీూఅండ్ఖణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మరియు హైడ్రా న్ణ=ూూ కమిషనర్ ఎ.వి. రంగనాథ్ మాట్లాడుతూ, నగరంలోని చిన్న చెరువుల అభివృద్ధికి తమ సిఎస్ఆర్ జూ= కార్యక్రమాల ద్వారా మద్దతు ఇవ్వాలని కార్పొరేట్ సంస్థలకు పిలుపునిచ్చారు. నగర పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో, భవిష్యత్తు నీటి అవసరాలను తీర్చడంలో మరియు పట్టణ వరదల ప్రభావాన్ని తగ్గించడంలో చెరువుల ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. సుస్థిర హైదరాబాద్ నిర్మాణానికి నగరంలోని జలవనరులను రక్షించడం మరియు పునరుద్ధరించడం అత్యవసరమని వారు నొక్కి చెప్పారు. హైడ్రా న్ణ=ూూ కమిషనర్ ఎ.వి. రంగనాథ్, మొదటి మరియు రెండవ దశల కింద హైడ్రా న్ణ=ూూ చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులపై వివరణాత్మక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను ఇచ్చారు. చెరువుల అభివృద్ధి పనుల మూడవ దశకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, తద్వారా నగరం అంతటా జలవనరుల పునరుద్ధరణకు మార్గం సుగమమైందని ఆయన సభకు తెలియజేశారు. భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ చెరువులను అభివృద్ధి చేయడంలో మరియు రక్షించడంలో ప్రభుత్వ సంస్థలతో కలిసి పనిచేయాలని ఆయన కార్పొరేట్ సంస్థలను మరియు పౌరులను కోరారు. సిఎస్ఆర్ జూ= కార్యక్రమాల ద్వారా, ముఖ్యంగా చిన్న చెరువుల అభివృద్ధిలో కార్పొరేట్ భాగస్వామ్యం పెరగడం వల్ల పర్యావరణ పరిరక్షణ బలోపేతం కావడమే కాకుండా, సుస్థిర మరియు దృఢమైన హైదరాబాద్ నిర్మాణానికి గణనీయమైన కృషి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ చెరువులను రక్షించడానికి మరియు నగర పర్యావరణ, జల భద్రతను బలోపేతం చేయడానికి ప్రభుత్వం, కార్పొరేట్ రంగం మరియు పౌరులను ఏకం చేసే ఉమ్మడి ప్రయత్నంగా ఈ సిఎస్ఆర్ జూ= భాగస్వామ్య కార్యక్రమం రూపొందించబడింది అని అన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలి

## కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాదు ఆగస్టు 12 (మీడియా టుడే ప్రతినిధి):** ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యాలయాన్ని, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కళాశాలలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. పాఠశాలల పరిసరాలను, కిచెన్, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. కేజీబీవీ పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని అన్నారు. సువిశాలమైన ఖాళీ స్థలం అందుబాటులో ఉన్నందున అన్ని వసతులతోకూడిన క్రీడా మైదానంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి, మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పాఠశాలల ప్రవేశ మార్గంలో ప్రధాన ద్వారం వద్ద అందరికీ కనిపించేలా మెనూ బోర్డును ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. కేజీబీవీ లో బాలికల సంఖ్య తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఇతర విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించే విషయమై సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడతానని అన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న ప్రహారీ గోడ నిర్మాణం పనుల నాణ్యతను పరిశీలించారు. ఆర్.ఓ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, జిల్లా వ్యాప్తంగా గల అన్ని కేజీబీవీలలో ఆర్.ఓ ప్లాంట్లు, సోలార్ హీటర్లు వినియోగంలోకి తెచ్చేందుకు మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో వరి ధాన్యం, ఇతర కూరగాయలను సాగు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ నిర్వాహకులను అభినందించారు. బాలికల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ లను సందర్శించి, విద్యార్థినులకు ఆంగ్లం సబ్జెక్ట్ లో పాఠాలు బోధించారు. పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట



తెచ్చిన బహుమతులను అందించారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని విద్యార్థినులకు ప్రేరణ కల్పించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ దత్తాత్రి, ఎంఈఓ గాలప్ప, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ దీపిక, రెసిడెన్షియల్ స్కూల్ సహాయ ప్రిన్సిపాల్ సురేఖ తదితరులు ఉన్నారు.

# తొలిసారిగా, తెలంగాణ జైళ్లలోని 78 మంది ఖైదీలు ఎన్ఐఓఎస్ ద్వారా ఎస్ఎస్సిని విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు

## జైళ్ల శాఖ డీజీ డా. సౌమ్య మిశ్రా ప్రత్యేక మినహాయింపును ప్రకటించారు.












**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 12:**
ఖైదీల విద్య, పునరావాసం మరియు సామాజిక పునరేకీకరణ దిశగా తెలంగాణ జైళ్ల శాఖ కొనసాగిస్తున్న ప్రయత్నాలలో భాగంగా, ఖైదీలకు వారి మాధ్యమిక విద్యను పూర్తి చేసే అవకాశాన్ని కల్పించడానికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్)తో ఒక అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందం ఫలితంగా, లిచర్లపల్లి కేంద్ర జైలు,నిజామాబాద్ కేంద్ర జైలు,మరియు హైదరాబాద్‌లోని మహిళా ప్రత్యేక జైలులి నుండి 108 మంది ఖైదీలను పదవ తరగతి (ఎస్ఎస్సి) కార్యక్రమంలో చేర్పించారు. ఖైదీల చదువులకు మద్దతుగా, ప్రభుత్వం కేటాయించిన ఉపాధ్యాయులు వారికి సహకరించారు మరియు అవసరమైన చోట అదనపు ప్రైవేట్ ఉపాధ్యాయులను నియమించారు, వారి జీతాలను తెలంగాణ జైళ్ల శాఖ చెల్లించింది. చేరిన విద్యార్థులను ఆయా సంస్థలలోని ఉపాధ్యాయులు మరియు జైలు అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించి, మార్గనిర్దేశం చేశారు. ఎన్ఐఓఎస్ ఎస్ఎస్సి పరీక్షకు వారిని సిద్ధం చేయడానికి, వారు క్రమమైన తరగతులు, మాక్ టెస్టులు మరియు ప్రీ-బోర్డ్ పరీక్షలతో సహా ఒక సంవత్సరం పాటు క్రమబద్ధమైన సన్నాహాలు చేశారు. ఈ నిరంతర కృషి ఫలితంగా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో 78 మంది ఖైదీలు ఎస్ఎస్సి పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు:లిచెర్లపల్లి కేంద్ర జైలు -- 56 మంది ఖైదీలులిలినిజామాబాద్ కేంద్ర జైలు -- 15 మంది ఖైదీలులిలిహైదరాబాద్ మహిళా ప్రత్యేక జైలు -- 7 మంది ఖైదీలులిఖైదీలకు అందించిన సబ్జెక్టులను, వారు సులభంగా నేర్చుకునే విధంగా మరియు ఉపాధి, భవిష్యత్ జీవనోపాధి అవకాశాల కోసం ఆచరణాత్మక ఉపయోగం ఉండేలా దృష్టిలో ఉంచుకుని ఎంపిక చేశారు. వీటిలో డేటా ఎంట్రీ ఆపరేటర్ డిఈఓ (ఱజూా) నైపుణ్యాలకు సంబంధించిన సబ్జెక్టులు కూడా ఉన్నాయి. తెలంగాణ జైళ్లు మరియు దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్, ఐపిఎస్ అధికారిణి డాక్టర్ సౌమ్య మిశ్రా, ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేసి, వారి విజయాన్ని అభినందించారు. విద్య, ఆత్మవికాసం మరియు పునరావాసం అనే వారి ప్రయాణంలో ఈ ఫలితాలు ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆమె అభివర్ణించారు. సవాళ్లను అధిగమించి, మెరుగైన భవిష్యత్తును సాధించాలనే వారి సంకల్పాన్ని, పట్టుదలను, నిబద్ధతను ఆమె ప్రశంసించారు. వారి విజయం అనేది, తమ జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే వారి కఠోర శ్రమ, ధైర్యం, అచంచలమైన సంకల్పానికి ప్రతిబింబమని ఆమె నొక్కి చెప్పారు. ఇదే సంకల్పంతో కొనసాగాలని, తాము కొత్తగా పొందిన జ్ఞానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఉపయోగించి అర్థవంతమైన, గౌరవప్రదమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆమె వారిని ప్రోత్సహించారు. చదువు లేకపోవడం తమ జీవితాలను ఎలా ప్రభావితం చేసిందో పలువురు ఖైదీలు పంచుకున్నారు. తాము చదువుకోకపోవడం వల్ల తమలో ఆత్మవిశ్వాసం తగ్గిందని, సమాజంలో తమకు తగిన గౌరవం లభించడం లేదని కొందరు చెప్పారు. ఒక ఖైదీ ఎల్ ఎల్ బి గ్రాడ్యుయేషన్ వరకు చదువును కొనసాగించి, న్యాయవాది అయ్యాక తోటి పేద ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందించాలనే తన దృఢ నిశ్చయాన్ని వ్యక్తం చేశాడు. మరొక ఖైదీ విచారం వ్యక్తం చేస్తూ, చిన్నతనంలోనే తనకు విద్య లభించి ఉంటే తన జీవితం మరోలా ఉండేదని, తాను జైలు పాలయ్యే పరిస్థితి వచ్చేది కాదని అన్నాడు. తెలంగాణ వ్యాప్తంగా జైలు ఖైదీలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో నిరంతర మద్దతు అందిస్తున్నందుకు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్‌కు, ముఖ్యంగా ఎన్ఐఓఎస్ మాజీ ప్రాంతీయ డైరెక్టర్ పరమప్రీత్ సింగ్, మరియు ఎన్ఐఓఎస్ ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ చౌహాన్‌లకు డాక్టర్ సౌమ్య మిశ్రా కృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన అభ్యర్థులు కనబరిచిన కఠోర శ్రమ, క్రమశిక్షణ మరియు నిబద్ధతను గుర్తించి, విద్యను అభ్యసిస్తున్న మరియు స్వీయ-అభివృద్ధి చేసుకుంటున్న ఖైదీలకు ప్రత్యేక ప్రోత్సాహకంగా, ఎన్ఐఓఎస్ ద్వారా ఎస్ఎస్సి పరీక్షలో ఉత్తీర్ణులైన ఖైదీలందరికీ డైరెక్టర్ జనరల్ రిమిషన్ (శిక్షా తగ్గింపు)ను డైరెక్టర్ జనరల్ ప్రకటించారు. ఈ విజయంతో ప్రోత్సాహం పొంది, తెలంగాణ జైళ్ల శాఖ, ఎస్ఎస్సిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులందరినీ ఎన్ఐఓఎస్ ఆధ్వర్యంలో సీనియర్ సెకండరీ (10o2) వరకు తమ విద్యను కొనసాగించేలా ప్రోత్సహిస్తుందని డైరెక్టర్ జనరల్ ఇంకా ప్రకటించారు. తమ విద్యా ప్రయాణాన్ని కొనసాగించాలనే వారి సంకల్పానికి, సుముఖతకు నిదర్శనంగా 47 మంది ఖైదీలు కొత్తగా ఎస్ఎస్సి విద్య కోసం నమోదు చేసుకున్నారని ఆమె హైలైట్ చేశారు. 10o2 పూర్తి చేసిన తర్వాత, వారు డాక్టర్ బి.ఆర్. సింగ్ కళాశాల ద్వారా అండర్ గ్రాడ్యుయేట్ (బి.ఏ.) ప్రోగ్రామ్‌లను అభ్యసించడానికి కూడా అర్హులవుతారు. చెర్లపల్లిలోని కేంద్ర జైలులో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్. దీంతో పాటు, చెర్లపల్లిలోని కేంద్ర జైలులో ఏర్పాటు చేసిన ఐటీఐలో, ఎస్.ఎస్.సి ఉత్తీర్ణులైన 78 మంది అభ్యర్థులు ఐటీఐ కోర్సులు అభ్యసించడానికి కూడా అర్హులని డైరెక్టర్ జనరల్ తెలిపారు. సాంకేతిక, వృత్తి నైపుణ్యాలను సంపాదించుకోవడానికి, వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవడానికి, ఆత్మనిర్భరత మరియు మెరుగైన భవిష్యత్తు దిశగా అర్థవంతమైన అడుగులు వేయడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె వారిని ప్రోత్సహించారు. ఖైదీల విద్యా ప్రస్థానం పొడవునా వారిని నిరంతరం ప్రోత్సహిస్తూ, మద్దతునిచ్చిన జైలు అధికారులు, ఉపాధ్యాయులు, సంక్షేమ అధికారులు, విద్యా సమన్వయకర్తలు మరియు సిబ్బంది సభ్యుల కృషిని డైరెక్టర్ జనరల్ అభినందించారు. ఈ కార్యక్రమానికి పరంప్రీత్ సింగ్, జాయింట్ డైరెక్టర్ ఇన్‌చార్జ్ (ఎన్ఐఓఎస్ మీడియా),డాక్టర్ ప్రవీణ్ చౌహాన్, రీజినల్ డైరెక్టర్, ఎన్ఐఓఎస్, హైదరాబాద్, వై. రాజేష్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్,డాక్టర్ డి. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ హైదరాబాద్ రేంజ్, తదితరులు హాజరయ్యారు. వరంగల్ రేంజ్ జైళ్ల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎం. సంపత్, చెర్లపల్లి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ జి. ప్రమోద్, ప్రిజనర్స్ అగ్రికల్చరల్ కాలనీ సూపరింటెండెంట్ డి. భరత్, హైదరాబాద్ ఎస్పీడబ్ల్యూ సూపరింటెండెంట్ శ్రీమతి లక్ష్మీ శ్రీనాథ్, నిజామాబాద్ సీపీ సూపరింటెండెంట్ పి. అశోక్ కుమార్, ఇతర సీనియర్ జైలు అధికారులు, ఎన్ఐఓఎస్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు ఖైదీలతో పాటు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి: బీజేవైఎం



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ )ఆగష్టు 12 న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం నాయకులు పోరెడ్డి నితిన్ రెడ్డి ఆధ్వర్యంలో నాదర్గుల్‌లోని ఎం.వి.ఎస్.ఆర్. కాలేజీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై బీజేవైఎం నాయకులు లోపల ధర్నా చేపట్టడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు వెంటనే కళాశాల వద్దకు చేరుకుని యాజమాన్యంతో చర్చించారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కళాశాల యాజమాన్యాన్ని శ్రీరాములు కోరారు. అనంతరం బీజేవైఎం నాయకులను శాంతింపజేసి ధర్నాను విరమింపజేశారు. విద్యార్థుల సమస్యలను రెండు రోజుల్లోగా పరిష్కరిస్తామని కళాశాల యాజమాన్యం హామీ ఇచ్చింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, బీజేవైఎం నాయకులు మన్యం రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నెమలి సోను యాదవ్, పవన్ కుమార్ పటేల్, జెడి పవన్, గౌర మురళీకృష్ణ, శివ ముదిరాజ్, సాయి చరణ్, చంటి ముదిరాజ్, చందు, గుర్రం రిషిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాస బహుళ అమావాస్య తిథి సందర్బంగా గో దాణా వితరణ



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
శ్రీ పరాభవ నామ సం. ఆషాడ మాసం,బహుళ అమావాస్య తిథి సందర్భంగా శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక నగర పెద్దలు, దాల్ మిల్ యజమానులు, ఛాంబర్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, గోభక్తులు, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.60,000/-ల విలువ కలిగిన తవుడు, గో దాణాకు సంబందించిన చున్నీ, బెల్లం, పచ్చిగడ్డి, కూరగాయలు, ఆకుకూరలను గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి, టేకులపల్లి గోశాలకు తవుడును, 3వ పట్టణములోని వివిధ గోశాలల వారికి పచ్చిగడ్డిని దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ అమావాస్య నాడు గో దాణా కు ధన - వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు నడిచే ప్రత్యక్ష దైవం అయిన శ్రీగోమాతల అనుగ్రహం, ఆశిస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల గోపూజలు చేసి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేసినారు.
ఇట్టి గో సేవా కార్యక్రమం లో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, జంగిలి రమణ, వంగవీటి నవీన్, కందిబండ రమేష్, ఆత్మకూరి రామారావు, గజ్జి సూర్యనారాయణ, కటకం శ్రీను, చల్లా రమేష్, కటకం ఉదయభాస్కర్, మిట్టపల్లి ప్రభాకర్ రావు, కారంశెట్టి నాగేశ్వరావు, పల్లా సూరిబాబు, ఇద్దెగాని నాగేశ్వర రావు, మలిశెట్టి లక్షణ్ బాబు లతో పాటు దాతలు, యజమానులు, ఆయా గోశాలల భాద్యులు తదితరులు గోసేవలో పాల్గోన్నారు.

# దేశ అభివృద్ధికి,సామాజిక ప్రగతికి 'విద్య 'నే కీలకం

## -కాంపాటి పృథ్వీ పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మనుషుల ఆలోచనా విధానాన్ని, సమాజ చైతన్యాన్ని, దేశ సామాజిక అభివృద్ధిని ప్రభావితం చేసే శక్తి విద్యకు మాత్రమే ఉందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. ఖమ్మం పట్టణం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు ఎదుర్కొనే సవాళ్లు అనే అంశంపై పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ మార్కెట్ వస్తువుల లాగా అంగట్లో పెట్టి అమ్ముకుంటున్నా పాలక ప్రభుత్వాలకి ఏమాత్రం చలనం లేకపోవడమే కాకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేశారని ఇది దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు. విద్య పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు.విద్య అనేది ప్రతి పౌరుడి హక్కు. దేశ అభివృద్ధికి, సామాజిక ప్రగతికి నాణ్యమైన విద్య అత్యంత కీలకం అని అన్నారు. కానీ ప్రభుత్వ విద్యారంగం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, పెరుగుతున్న ఫీజులు, ప్రైవేటు విద్యాసంస్థల నియంత్రణ లోపం, స్కాలర్‌షిప్‌లు ,ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం వంటి సమస్యలు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి అని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ఊదర కొట్టడమే కాకుండా విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఎందుకంటే విద్యార్థి భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉందని విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం అంటే భవిష్యత్ విద్యార్థి తరాన్ని దెబ్బతీయడమే అని అన్నారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ జిల్లా నాయకులు తిమ్మిడి రఘు, సురేష్ , హరినాయక్ ,యశ్వంత్, మనీష్,విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ -రెండు, మూడు రోజుల వర్షాలను చూసి అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేయొద్దు.**

**-భూగర్భ జలాలను పొదుపుగా వినియోగిస్తూ త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. -తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలి.**

**-ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి. మీడియాకు కలెక్టర్ సూచన**

**-ఎల్‌నినో పరిస్థితులపై కలెక్టరేట్ లో మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. ఎల్‌నినో పరిస్థితులు, జిల్లాలో వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయంపై ప్రభావం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణుల అంచనాలు, జిల్లాలో నెలకొన్న పరిస్థితులను కలెక్టర్ వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఎల్‌నినో ప్రభావం బలంగా ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసిన వెంటనే సాధారణ వర్షపాతం ఉంటుందని భావించి రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటల సాగుకు వెళ్లవద్దని సూచించారు. ఆకాశంలో మేఘాలు ఏర్పడినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు.రైతులు వర్షాలను మాత్రమే కాకుండా భవిష్యత్తులో నీటి లభ్యతను కూడా దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా నీటి ఆధారిత పంటలను సాగు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల లభ్యతపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

**భూగర్భ జలాలు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయి**
గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జల మట్టాలు సుమారు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయని కలెక్టర్ తెలిపారు. బోర్లు ఉన్నాయనే కారణంతో వ్యవసాయం చేసుకోవచ్చని రైతులు భావించవద్దని సూచించారు. రానున్న నెలన్నర రోజుల్లో భూగర్భ జలాల లభ్యత మరింత తగ్గే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని రైతులు ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైన వనరులని, అందుబాటులో ఉన్న నీటిని ఆచితూచి వినియోగించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. వచ్చే జూలై వరకు అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందని అన్నారు. వ్యవసాయ అవసరాలతో పాటు భవిష్యత్తులో ప్రజల తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంపై జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

**తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుకు ప్రాధాన్యత**
ప్రస్తుతం జిల్లాలో రైతులకు పొద్దు తిరుగుడు, పప్పుధాన్యాలు, కంది, పెసర తదితర తక్కువ నీటి అవసరమయ్యే పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పప్పు ధాన్యాల విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని అన్నారు.నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులు భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని కోరారు.సత్తుపల్లి ప్రాంతంలో రైతులు విస్తారంగా వరి సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అక్కడి రైతులకు ఇప్పటికే పలుమార్లు వరి సాగు చేయవద్దని సూచించామని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిపై వాస్తవ సమాచారాన్ని రైతులకు చేరవేయడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు.

**వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను మీడియాకు అందించాలి**
జిల్లాలో నమోదవుతున్న వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని క్రమం తప్పకుండా మీడియాకు అందించాలని కలెక్టర్ సీపీఓను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతపై ప్రజలకు, రైతులకు ఎప్పటి కప్పుడు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో ముందస్తు అవగాహన కల్పించడం ద్వారా అధిక నీటి అవసరమయ్యే పంటల సాగును నియంత్రించవచ్చని, తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను కొంతమేర నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు.

**వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు**
జిల్లాలో సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో సుమారు 80 వేల మంది రైతులను ఫామ్ పాండ్ల నిర్మాణానికి గుర్తించామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు సుమారు 3 వేల మంది రైతులు ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకారం తెలిపారని, అంగీకారం తెలిపిన రైతుల పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. మిగిలిన రైతులను కూడా ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకరించేలా అధికారులు అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వ భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**వర్షాకాలం పూర్తయిన తర్వాతే కరువు పరిస్థితులపై నిర్ణయం**
ప్రస్తుతం జిల్లాలో తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని నిర్ధారించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత విధానాల ప్రకారం వర్షాకాలం పూర్తయిన అనంతరం మాత్రమే వర్షపాతం, పంటల పరిస్థితి, ఇతర సంబంధిత అంశాలను పరిశీలించి తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.అందుబాటులో ఉన్న నీటి వనరులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రైతులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే నీటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం పాత్రికేయులు ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం, భూగర్భ జలాలు, పంటల సాగు, రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు, నీటి సంరక్షణ, తదితర అంశాలపై అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో ఇరిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ఘనంగా ఆషాఢ బోనాల పలారం బండి ఊరేగింపు కార్యక్రమాలు

**ఇస్నాపూర్, పటాన్ చెరు లోని పలు పలారం బండి ఉత్సవాలలో**

**పాల్గొన్న మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు ఇంచార్జ్ కాట కాట శ్రీనివాస్ గౌడ్**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 12 :**
పటాన్‌చెరు పట్టణంతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆషాఢ మాస బోనాల పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలారం బండి ఊరేగింపు కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. మంగళవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ మన్నే రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన పలారం బండి వేడుకలకు నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పటాన్‌చెరు పట్టణంలో యాదవ సంఘం, ముదిరాజ్ సంఘం, గోకుల్ యూత్, గోనెమ్మ బస్తి, జూనియర్ బాయ్స్ యూత్ మరియు వివిధ కాలనీల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన పలారం బండ్ల ఊరేగింపుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను, యూత్ సభ్యులను ఆయన అభినందించారు అనంతరం జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు నరసింహ రెడ్డి నివాసంలో తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ రెడ్డి,రాజజ ప్రధాన కార్యదర్శి చిన్న, ఆత్మ కమిటీ చైర్మన్ శివానందం, నాయకులు కాసాని వీరేష్, కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, సంగన్నగారి గోపాల్, దస్తగిరి, సంపత్ రెడ్డి, వెంకటేష్ నాయక్, సందీప్ గౌడ్, నారాయణదాసు, మణికంఠ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యూత్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పంట మార్పిడి తప్పనిసరి : ఎంపీడీవో మల్సూర్ నాయక్

**నడిగూడెం, ఆగస్టు 12(మీడియా టుడే)-:**
ఎల్ నినో ప్రభావం వలన వరికి బదులుగా ఆరుతడి పంటల సాగు తప్పనిసరి అని ఎంపీడీవో మల్సూర్ నాయక్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలోని మొక్కజొన్న పంటను సాగు వేసేందుకు ముందుకు వచ్చిన రైతు యలక రామిరెడ్డికి చెందిన వ్యవసాయ భూమిని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సలహాలు సూచనలు మేరకు రైతులు ఆరుతడి పంటలను సాగు చేసేందుకు ముందుకు రావాలని రైతులను కోరారు. వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేనందున వరి పంట సాగు చేసి రైతులెవరు నష్టపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ అధికారి అనిల్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఏఈఓ వెంకటరెడ్డి,జిపిఓ కోటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, రైతు యలక రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మీడియా టుడే
గురువారం, ఆగస్టు 13, 2026

# ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 12 న్యూస్**

ప్రశాంతి హిల్స్ డివిజన్--58, టీచర్స్ కాలనీలో శ్రీ కంచె పెద్దమ్మ ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ అధ్యక్షులు జై హరీష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బ్రాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, హరీష్ యాదవ్ భక్తిశ్రద్ధలతో అనేక కార్యక్రమాల్లో ముందుండటంతో పాటు కాలనీ సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని అభినందించారు. శ్రీ కంచె పెద్దమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మట్ట సత్యనారాయణ, రాష్ట్ర యువజన నాయకులు చరణ్ సామిడి, సప్పిడి సాయి రెడ్డి, వంశీ, ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశంలో ప్రత్యేక అధికారి : జగన్నాథ రావు



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 12**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు సమీక్షా సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారి జగన్నాథరావు హాజరై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా చేయూత పింఛన్లకు సంబంధించిన అర్హత ప్రమాణాలు, ప్రభుత్వం నిర్దేశించిన వివిధ కేటగిరీలు వితంతువులు, ఒంటరి మహిళ, వికలాంగులు, టాడి టాపర్స్, చేనేత, ఫైలేరియా, డయాలిసిస్ లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన అంశాలపై సమావేశంలో విపులంగా చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పెన్షన్ కి సంబంధించిన దరఖాస్తులు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ మరియు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ రూపకల్పన, అమలు మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికపై కూడా సంక్షిప్తంగా చర్చించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి, తహశీల్దార్ జి. దశరథ నాయక్, ఏపీఓ పరశురాములు, ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకీర్తి, జూనియర్ అసిస్టెంట్ యం. డి. సమిఉద్దీన్ మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో అధికారులకు సూచించారు.

# ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు కనీస వేతనాలు అమలు చేయాలి




సంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను తప్పనిసరిగా అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో అనేక మంది ఉపాధ్యాయులు తక్కువ వేతనాలతో ఎక్కువ గంటలు పనిచేస్తున్నారని, వారి శ్రమకు తగిన వేతనం అందడం లేదని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఆర్థిక, సామాజిక భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సంబంధిత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హులైన ఉపాధ్యాయులకు జూ×, ్రాఖీ సౌకర్యాలను కల్పించాలని, వేతనాలను బ్యాంకు ఖాతాల ద్వారా పారదర్శకంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయని పాఠశాలలపై సంబంధిత విద్యాశాఖ, కార్మిక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని చిరంజీవి అన్నారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు న్యాయం జరిగే వరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ సోయల్-- ఎస్. చిరంజీవిజిల్లా కన్వీనర్ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్సంగారెడ్డి జిల్లా

# టేక్మాల్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఘనంగా దీక్ష స్వీకరణ కార్యక్రమం

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 12**



టేక్మాల్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు బుధవారం దీక్ష స్వీకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జనరల్ సెక్రటరీ ఇప్ప రాజేందర్, స్కౌట్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ తలారి నాగరాజు, జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కమలతో పాటు స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల స్కౌట్ మాస్టర్ గజేంద్రుల నర్సింలు, గైడ్ కెప్టెన్ కిరణ్మయి, పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి సాయిలు మాట్లాడుతూ.. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, బాధ్యతాయుతమైన ప్రవర్తన వంటి సద్గుణాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చురుకుగా పాల్గొని, సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని వారు సూచించారు. దీక్ష స్వీకరణ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, బీడీ కార్మికులను చేయూత పథకం నుంచి బహిష్కరించడాన్ని ఖండిస్తున్నాం




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 12**

చేయూత పథకం దరఖాస్తు ఫారంలో వృద్ధులు, బీడీ కార్మికుల పేర్లను నమోదు చేసుకునే అవకాశం లేకుండా ప్రభుత్వం దరఖాస్తు ఫారాన్ని రూపొందించడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మెదక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర ప్రభుత్వం తన ఆరు గ్యారెంటీలలో భాగంగా చేయూత పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ గుర్తుచేసింది. ప్రస్తుతం మెదక్ జిల్లాలో 39,454 మంది వృద్ధులు పెన్షన్ పొందుతున్నారని, అలాగే 15,802 మంది బీడీ కార్మికులు ఇప్పటికే పెన్షన్ పొందుతున్నారని తెలిపింది. అంతేకాకుండా సుమారు 20 వేల మంది కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొంది. అయితే ప్రస్తుతం విడుదల చేసిన చేయూత పథకం దరఖాస్తు ఫారంలో వృద్ధులు, బీడీ కార్మికుల పేర్లను నమోదు చేసే అవకాశం లేకపోవడం వల్ల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. వృద్ధులు, బీడీ కార్మికుల పేర్లను దరఖాస్తు ఫారంలో ఎందుకు చేర్చలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గతంలో పెన్షన్ పొందుతున్న అర్హులైన లబ్ధిదారులతో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేసింది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వృద్ధులు, బీడీ కార్మికుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు చేపట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పథకం కింద పెన్షన్ అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

# ఉద్రిక్తంగా మారిన ఏబీవీపీ కలెక్టరేట్ ముట్టడి

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 12**

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మెదక్ జిల్లా ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్దకు చేరుకున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. ధర్నా, నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, విద్యార్థులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. విద్యార్థుల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టరేట్‌కు వెళ్తున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడాన్ని ఏబీవీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మీడియాతో ఏబీవీపీ జిల్లా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా పోలీసులు వ్యవహరించారని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తమ సమస్యలను కలెక్టరేట్ వద్ద వినిపించేందుకు వెళు_న్న విద్యార్థులను అడ్డుకోవడం, నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును హరించవద్దని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.



# విద్యార్థుల విద్యాభివృద్ధికి సి ఎస్ ఆర్ సహకారం

## టీజీఎం ఆర్ జె సి ఖమ్మం గర్ల్స్ -1 సి ఓ ఈ లో కృతజ్ఞతా సన్మాన కార్యక్రమం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

టీజీఎం ఆర్ జె సి ఖమ్మం గర్ల్స్--1 సి ఓ ఈ లో పేరెంట్ --టీచర్ మీటింగ్ (పీటీమ్ ) మరియు కృతజ్ఞతా సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా డీమ్వో , ఆర్ ఎల్ సి మరియు విజిలన్స్ అధికారులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, ఆధునిక సాంకేతిక సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కళాశాల చేస్తున్న కృషికి5 నోసచ్ లబోర్ష?టోరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ., హైదరాబాద్ సంస్థ సీస్సార్ కార్యక్రమం ద్వారా విశేష సహకారం అందించింది. ఈ సీస్సార్ సహకారాన్ని కళాశాలకు అందేలా చేయడంలో తుంబురు దయాకర్ రెడ్డి కీలకమైన ప్రోత్సాహం, చొరవ మరియు సహకారం ఎంతో ఉపయోగపడిందని ప్రిన్సిపాల్ తెలిపారు. నోసచ్ లబోర్ష?టోరీస్ సంస్థ అందించిన సీస్సార్ సహకారంలో ల్యాబొరేటరీ టేబుల్స్, ర్యాక్స్, కుర్చీలు, కూలర్లు, వాటర్ డిస్పెన్సర్లు, కలర్ ప్రింటర్, ఓ ఎం ఆర్ రీడర్ , ఎగ్జిక్యూటివ్ చైర్స్, 65 అంగుళాల సాంసుంగ్ ఇంటరక్టివ్ ప్యానెల్స్ మరియు జేబుల్ స్పీకర్ వంటి విద్యా, సాంకేతిక మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించిన పరికరాలు ఉన్నాయి. వీటి ద్వారా విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్, ప్రయోగాత్మక అభ్యసనం, పరీక్షల నిర్వహణ మరియు మెరుగైన విద్యా వాతావరణం మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వచ్చాయి. ఈ విలువైన సీస్సార్ సహకారం కళాశాలకు అందేలా చేసిన తుంబురు దయాకర్ రెడ్డి సేవాభావం, విద్యార్థుల పట్ల ఉన్న నిబద్ధత మరియు ప్రోత్సాహానికి కృతజ్ఞతగా కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమక్షంలో ఆయనకు కృతజ్ఞతా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పీటీమ్ లో తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా ప్రగతి, పరీక్షల ఫలితాలు, హాజరు, క్రమశిక్షణ, నీట్ --ఐఐటీ కోచింగ్‌లో పురోగతి మరియు భవిష్యత్ విద్యా లక్ష్యాలపై ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు కళాశాల యాజమాన్యం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని అధికారులు సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, సీస్సార్ సహకారాన్ని అందించిన నోసచ్ లబోర్ష?టోరీస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బీఎస్ ఎన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అందించిన ఈ సహకారం కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రగతికి ఎంతో దోహదపడుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అండగా నిలుస్తున్న నోసచ్ లబోర్ష?టోరీస్ సంస్థకు, మేనేజింగ్ డైరెక్టర్ బీసన్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, అలాగే ఈ సీస్సార్ సహకారాన్ని కళాశాలకు అందించడంలో కీలక పాత్ర పోషించిన తుంబురు దయాకర్ రెడ్డి కి టీజీమ్రుజేసీ ఖమ్మం గర్ల్స్--1 క్ష? తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగస్టు 23న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**చిన్నంబావి: మీడియా టుడే న్యూస్ ఆగస్టు 12**






ఆగస్టు 23న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం చిన్నంబావి మండల వనరుల కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌నుఆవిష్కరించారు. ఎంపీడీఓ సుర్ణ ఆదర్శ్ గౌడ్, ఎంఈఓ పి. ఆర్. రాజేందర్ రావు చేతుల మీదుగా పోస్టర్‌నుఆవిష్కరించారు. వనపర్తి జిల్లా తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మద్దిలేటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ఆగస్టు 23నహైదరాబాద్‌లో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరైవిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# యువతలో దేశభక్తి నింపడానికి యువజన సంఘాలు ముందుకు రావాలి : ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 12 :**

యువతలో దేశభక్తి నింపడానికి యువజన సంఘాలు ముందుకు రావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు అన్నారు. బుధవారం నాడు యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో పటాన్ చెరు పూరవిధుల గుండా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్ చెరు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బైకడి విజయ్ కుమార్, మాజీ డైరెక్టర్ వంగరి అశోక్ కుమార్, ఏబీవీపీ పూర్వ కార్యకర్త విజయ్ ఆనంద్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాము, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్యామ్, ఎస్ సి ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్, అంబేద్కర్ యువజన సమితి మాజీ అధ్యక్షులు కొమరం గూడెం వెంకటేష్, న్యాయవాది బలవంతు, వీరశైవ లిగాయత్ సమాజం ప్రెసిడెంట్ సుధాకర్, యువజన వికాస్ సమితి అధ్యక్షులు విజయకుమార్, న్యాయవాది, ప్రధాన కార్యదర్శి విజయ గౌడ్, సహాయ కార్యదర్శి పి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు , వెంకటేష్ గౌడ్, డి శంకర్, వై సత్యనారాయణ, కోశాధికారి షణ్ముఖ, కార్యవర్గ సభ్యులు అనిల్, స్వామి, సంతోష్, ఆంజనేయులు, ప్రభు, మాణిక్యం, కవిత టీచర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్ లు మాట్లాడుతూ యువజన వికాస్ సంఘం నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలు అభినందనీయమని, దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించడంలో యువజన వికాస సమితి ముందు ఉంటుందన్నారు. యువతలో దేశభక్తి నింపడానికి యువజన సంఘాలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వికాస్ సమితి అధ్యక్షులు విజయకుమార్ అడ్వకేట్ మాట్లాడుతూ మన పూర్వీకులు మూడు రోజుల ముందు నుంచి తీరంగా యాత్ర ద్వారా ప్రారంభించి మూడు రోజు ఉత్సవాలు చేసుకున్నారన్నారు.

# పంద్రాగస్టులోపు సంఘాల పార్క్ పనులు పూర్తి చేయాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు( ఆగస్టు 12 )**

గద్వాల పట్టణంలోని సంఘాల పార్క్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్‌లో చేపడుతున్న పెయింటింగ్, కలరింగ్, గార్డెన్ పనులను పరిశీలించిన ఆమె ఆగస్టు 15 నాటికి పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పార్క్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పనుల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామలింగేశ్వర కామ్లే, ఆప్షన్ సభ్యుడు ఎం.డి. షరీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాన్ మబ్బులు, బంగి సుదర్శన్, రిజ్వాన్, మోసిన్, యువ నాయకులు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లంపల్లిలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు

**అనారోగ్యంతో మృతిచెందిన కట్ల సూరయ్య పార్థివదేహానికి నివాళులు**

**కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



**జేడి మల్లంపల్లి, ఆగస్టు 12(మీడియా టుడే )**
ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మల్లంపల్లికి చెందిన కట్ల సూరయ్య కుటుంబాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు బుధవారం పరామర్శించారు. సూరయ్య పార్థివదేహానికి పూలమాల వేసి అంజలి ఘటించిన ఆయన, మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఓదార్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేంద్ర గౌడ్, మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, హెల్త్ ఌ మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనమా శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## ఫుట్‌పాత్ షాపుల నిర్వహణపై పరిశీలన మున్సిపల్ నిబంధనలు పాటించాలి



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( ఆగస్టు 12)**
గద్వాల పట్టణంలో ఫుట్‌పాత్ షాపుల నిర్వహణపై మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి భర్త తుమ్మల నర్సింహులు యాదవ్ వ్యాపారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీ ద్వారా కేటాయించిన ఫుట్‌పాత్ షాపులను కేటాయింపు పొందిన వ్యక్తులు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు.ఇతరులకు షాపులను కిరాయికి ఇవ్వడం, బదిలీ చేయడం లేదా నిబంధనలకు విరుద్ధంగా వినియోగించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎవరైనా కేటాయించిన షాపులను ఇతరులకు కిరాయికి ఇచ్చినట్లు లేదా మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించినట్లయితే, సంబంధిత షాప్ కేటాయింపును రద్దు చేయడంతో పాటు, బాధ్యులపై మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఫుట్‌పాత్ వ్యాపారులు మున్సిపల్ నిబంధనలను పాటిస్తూ, తమకు కేటాయించిన షాపులను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన పీఏసీఎస్ చైర్మన్లు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 12 :**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) నూతన చైర్మన్లు బుధవారం టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా నూతన చైర్మన్లు మంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతన చైర్మన్లను మంత్రికి పరిచయం చేశారు.సహకార సంఘాల అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమానికి చైర్మన్లు అంకితభావంతో పనిచేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలు, రైతులకు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని కోరారు. సహకార సంఘాలను మరింత బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మంత్రిని కలిసిన వారిలో ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి(ఊటూరు),గోపు మల్లారెడ్డి(పోరండ్ల),ఒగ్గు దామోదర్(బెజ్జంకి), రొంటాల లక్ష్మారెడ్డి(పచ్చునూరు),గంగుల రాంరెడ్డి (గట్టుదుద్దెనపల్లి) ,గాజుల మహేశ్ (మెట్‌పల్లి), ఊట్కూరి వెంకట రమణారెడ్డి(ఇల్లంతకుంట),నాగిశెట్టి రాజయ్య(మానకొండూర్),గోపగోని బస్వయ్యగౌడ్( గద్దపాక), కీసర సంపత్ (తాడికల్) ఉన్నారు.

# డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం శుభపరిణామం

**- ఐఎన్‌టీయూసీ - మణుగూరు భవిష్యత్తుకు, యువతకు, వ్యాపారులకు గొప్ప వరం**



**మణుగూరు,ఆగస్టు 12(మీడియా టుడే):**
పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి వేలంలో దక్కించుకోవడం మణుగూరు ప్రాంత భవిష్యత్తుకు శుభపరిణామమని ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు అన్నారు.మణుగూరు ఏరియా వర్క్‌షాప్‌లో ఫిట్ సెక్రెటరీ జంపాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫిట్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, బ్రాంచ్ సెక్రెటరీ అబ్దుల్ రవూఫ్ హాజరయ్యారు.కృష్ణంరాజు మాట్లాడుతూ పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం మణుగూరు యువత, కార్మికులు, వ్యాపారులకు భరోసా కల్పించిందన్నారు. మణుగూరు మనుగడపై ఆందోళనలు నెలకొన్న సమయంలో కార్మికులు, కార్మిక సంఘాలు, ప్రజలు 'సేవ్ మణుగూరు' నినాదంతో ఉద్యమించారని తెలిపారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పలుమార్లు ప్రభుత్వానికి మణుగూరు పరిస్థితిని వివరించి గని సింగరేణికే దక్కేలా కృషి చేశారని అన్నారు. ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి వేలంలో పాల్గొని బ్లాక్‌ను దక్కించుకుందని తెలిపారు. మణుగూరుకు సంబంధించిన నివేదికలను సింగరేణి యాజమాన్యానికి అందించిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గతంలో సింగరేణి వేలంలో పాల్గొనకపోవడంతో కోయగూడెం, సత్తుపల్లి బ్లాకులను కోల్పోయామని, ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కిందన్నారు. తాడిచర్ల-2 అనుమతులు, పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణి ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.కార్మిక సంఘాల మధ్య పోటీ ఆరోగ్యకరంగా ఉండాలని, పెర్క్స్‌పై ఆదాయపన్ను, సొంతింటి కల వంటి డిమాండ్ల పరిష్కారానికి కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని కృష్ణంరాజు తెలిపారు.అనంతరం కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఏరియా వర్క్‌షాప్ ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ గురు ప్రవీణ్ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన సందర్భంగా అభినందించారు .కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు రాజు, ఆదినారాయణ, రాజ్‌కుమార్, జోషి, నరసింహారావు, ఎన్.వి.ఎస్. ప్రసాద్, రఘు, తిరుమలరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్‌లో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

**8 మంది అరెస్ట్.. రూ.82,770 నగదు, పేక ముక్కలు స్వాధీనం**



**వికారాబాద్ మీడియా టుడే ఆగస్టు 12:**
జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పేకాట స్థావరాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేశారు.నమ్మదగిన సమాచారం మేరకు నిర్వహించిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.82,770 నగదుతో పాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పేకాట నిర్వహించిన వారిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నారు.జిల్లాలో పేకాట, జూదం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పేకాట స్థావరంపై సమర్థవంతంగా దాడి నిర్వహించి 8 మందిని అదుపులోకి తీసుకుని నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, బృంద సభ్యులను జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, రోగులకు సరైన వసతులు కల్పించాలి - పీడీఎస్‌యూ



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 12)**
గద్వాల: ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది, రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు ఐవీసీ సంధ్యా కిరణ్మయిని కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులకు అవసరమైన మౌలిక వసతులు, సిబ్బందికి సరిపడా కుర్చీలు, ఇతర అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు.పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీంపాష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు పేద, మధ్యతరగతి ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఆసుపత్రుల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం అత్యంత అవసరమని అన్నారు.ముఖ్యంగా ఆసుపత్రుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, రోగులకు తాగునీరు, కూర్చునే సదుపాయం వంటి ప్రాథమిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వైద్యులు, సిబ్బంది విధులు నిర్వహించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, రోగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు విజయ్, కలీమ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు

**ప్రమాద భీమాతో టిడిపి కుటుంబాలకు ఆర్థిక భరోసా**

**మాదాల రమ కుటుంబానికి అండగా నిలిచిన వాసిరెడ్డి రామనాథం**



**మీడియా టుడే మధిర:**
టిడిపి పార్టీ సభ్యత్వ నమోదుతో ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసి ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఖమ్మం పార్లమెంటు పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కొనియాడారు. ఇటీవల కాలంలో మధిర మండలం మాటూరు పేట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మాదాల నారాయణరావు సతీమణి మాదాల రామ ఖమ్మం లోని వారి నివాసంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి మృతి చెందిన విషయం విధితమే. మృతురాలు టిడిపి సభ్యత్వం నమోదయి ఉండటం వలన ప్రమాభీమనండి బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల బీమా పరిహారం పార్టీ అధినాయకత్వం మంజూరు చేసింది. దీనిపై వాసిరెడ్డి రామనాథం ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వంతో మాట్లాడి లబ్ధిదారునికి ప్రమాద బీమా అందేలా విశేష కృషి చేశారని ఆ నగదు వారి బ్యాంక్ ఖాతాలో బుధవారం జమ అయినట్లు ఆయన తెలిపారు. అందుకు కుటుంబ సభ్యులు వాసిరెడ్డికిప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టిడిపి కార్యకర్తలు పార్టీ సభ్యత్వం తీసుకోవడం శ్రేయస్కరమని ఆర్థికంగా చంద్రబాబు, నాయుడు, నారా లోకేష్ బాబు ఆదుకోవటానికి అండగా ఉంటారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మా కుటుంబానికి ప్రభుత్వ సభ్యత నమోదు భీమ అందజేసినందుకు ఏపీ ముఖ్యమంత్రి కి మాదాల నారాయణరావు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ,తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

## గద్వాల జిల్లాలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మతోన్మాదానికి, విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలి**

**ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బి. ఆంజనేయులు**




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 12)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్‌లో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్మాజీ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు బి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మతోన్మాద విధానాలకు, విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. విద్య, ఉపాధి హక్కుల సాధన కోసం,శాస్త్రీయ విద్యా విధానం అమలు కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు.దేశంలో విద్య వ్యాపారంగా మారి పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను దోపిడీకి మార్గంగా మార్చే విధానాలకు స్వస్తి పలికి, విద్యార్థులందరికీ ఉచితంగా, నాణ్యమైన విద్య అందించే విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి మహనీయుల ఆశయాల సాధన కోసం 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని తెలిపారు.స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తూ, నేటి వరకు సుమారు తొమ్మిది దశాబ్దాలుగా విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న గొప్ప చరిత్ర ఏఐఎస్ఎఫ్‌కు ఉందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా రంగంలో కాషాయీకరణను ప్రోత్సహిస్తూ,విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయని విమర్శించారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న హాస్టల్ సమస్యలు, విద్యారంగ సమస్యలు, విద్యా--ఉపాధి హక్కుల పరిరక్షణ కోసం చదువుతూ పోరాడు -- చదువుకై పోరాడు" అనే నినాదంతో ఏఐఎస్ఎఫ్ అనేక ఉద్యమాలు నిర్వహించిందని గుర్తు చేశారు భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణ, ప్రవీణ్ లు,నాజ ,్ ఐక్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మోహన్,జూషి రాజ వైస్ చైర్మన్ మాల మహానాడు శ్రీనివాసులు మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు రైల్వే పాషా,జిల్లా లైబ్రేరియన్ రామాంజనేయులు ,ధరూర్ రవి, భరణి, శివ,రంగన్న, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు భరత్,జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, విద్యా హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థులందరూ ఐక్యమై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ, ఉద్యమాలను బలోపేతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గంగాధర్, సురేందర్,గురుస్వామి ,భీమరాజు, శివకుమార్,రాఘవేంద్ర,రమేష్,రాజు,శివ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మీడియాటుడే స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 12.**
హుజూర్ నగర్ శాఖా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని వసతులను పరిశీలించి, విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు. స్టడీ చైర్లు, లైటింగ్ తదితర వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి రూ.2 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరద్యోగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గ్రంథాలయాన్ని 365 రోజులు తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో కవిత, లైబ్రరీ ఇన్‌చార్జి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది మధు, నిరుద్యోగ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుర్దేపల్లిగ్రామంలోపండుక్యాంపియన్ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు



నేలకొండపల్లి ఆగస్టు 12 మీడియా టుడే ప్రతినిధి
నేలకొండపల్లిమండలపరిధిలోనిసుర్దేపల్లిగ్రామంలోబుధవారంపండుక్యాంపెనింగ్.నిర్వహించటంజరిగిందిఈకార్యక్రమంలోనేలకొండపల్లిమండలసిపిఎంనాయకుడువగిడికత్తలనాగేశ్వరరావు సిపిఎంఖమ్మం రూరల మండలనాయకుడు పాపిట్ల సత్యనారాయణ. బోదులబండ సిపిఎం గ్రామ శాఖ సభ్యుడు పొట్ట పెంజర స్టాలిన్. సుర్దేపల్లి గ్రామ శాఖ సభ్యుడు గరికపాటి మధు.శాఖకార్యదర్శిపచ్చిపాల వెంకటేశ్వర్లు.సిపిఎం సీనియర్ నాయకుడుబలుసుహనుమంతరావుతదితరులుపాల్గొన్నారు.

# అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 12 :**
అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఆర్మూర్ జంబి హనుమాన్ ఆలయ ఇఓ కులకర్ణి రఘునాథ్ అన్నారు. బుధవారం ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు నరేష్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో జంబి హనుమాన్ ఆలయంలోని అయ్యప్ప దేవాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు పుట్టి మురళి, కార్యదర్శి మీసాల రవి, కోశాధికారి గాజరెడ్డి నర్సారెడ్డి, సలహాదారులు ప్రభు దత్తు, జనార్దన్ గౌడ్, ఖాందేశ్ శ్రీనివాస్, మీసాల రాజేశ్వర్, సిపిట్ అశోక్, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు నర్సే నవీన్, శాల ప్రసాద్, భూపేందర్, బొగడ మీది సుమన్, జంబి హనుమాన్ ఆలయ డైరెక్టర్ నారాయణరెడ్డి, మాజీ బిజెపి ఫ్లోర్ లీడర్ ద్యాగ ఉదయ్, కౌటిక విజయ్, గోవింద్ పెట్ లింగారెడ్డి, నవీన్ రెడ్డి, మీసాల మహేష్, శేఖర్, గంగాధర్ గౌడ్, ఒడ్డెన్న, జన్నేపల్లి రంజిత్, శుభం, నవీన్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# 'చలో ములుగు.. కల్లు గీత చైతన్య రణభేరి' పోస్టర్ ఆవిష్కరణ

**కల్లు గీత కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: కేజీకేఎస్ డిమాండ్**

**ఈ నెల 17న ములుగుకు రానున్న 'కల్లు గీత చైతన్య బస్సు యాత్ర'**

**గీత కార్మికులందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపు**



**జేడి మల్లంపల్లి, ఆగస్టు 12,(మీడియా టుడే )**
కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కల్లు గీత కార్మిక సంఘం మల్లంపల్లి మండల అధ్యక్షుడు ముత్యాల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి కక్కెర్ల సాంబయ్య గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మల్లంపల్లి మండల కేంద్రంలోని వాటర్ ప్లాంట్ ఆవరణలో కత్తి హరీష్ గౌడ్ అధ్యక్షతన ఈ నెల 17న నిర్వహించనున్న "కల్లు గీత చైతన్య రణభేరి బస్సు యాత్ర" పోస్టర్‌ను సంఘ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వెంకటేశ్వర్లు గౌడ్, సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ.. గీత కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు సమస్యల పరిష్కారం కోసం కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. సోమవారం (ఆగస్టు 17న) ములుగు జిల్లాకు చేరుకోనున్న ఈ చైతన్య రణభేరి బస్సు యాత్రకు మండలంలోని గీత కార్మికులు, గౌడ బంధువులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పెరుమాండ్ల విద్యాసాగర్ గౌడ్, పెరుమాండ్ల సారంగపాణి గౌడ్, జనగాం మల్లయ్య గౌడ్, బత్తిని రవి గౌడ్, జనగాం రాజయ్య గౌడ్, భాస్కర్ గౌడ్, పొన్నం రవి గౌడ్, తోటకూరి మనోజ్ స్వామి గౌడ్, వడ్లకొండ రఘు గౌడ్‌లతో పాటు పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.

# కొండాపూర్ చోరీ ?నిందితుడి అరెస్ట్ సొత్తు స్వాధీనం

**వేగంగా స్పందించిన పోలీస్ సిబ్బందికి అభినందనలు**




**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే ఆగస్టు 12**
గణపురం మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసును పోలీసులు 24 గంటల లోపు చాకచక్యంగా ఛేదించారు. కేసు వివరాలను బుధవారం ఎస్ ఐ బి. అశోక్ వెల్లడించారు. ?ఈ నెల 10వ తేదీన కొండాపూర్ గ్రామానికి చెందిన దానం సమ్మయ్య ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు అని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందంతో దర్యాప్తు వేగవంతం చేశారు. పక్కా సమాచారంతో చోరీకి పాల్పడిన అదే గ్రామానికి చెందిన బొట్టు రమణాకర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు నేరాన్ని అంగీకరించాడు. ?నిందితుడి నుంచి చోరీకి గురైన బంగారం వెండిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రమణాకర్ ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు అతనికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఎస్ ఐ తెలిపారు. ?ఫిర్యాదు అందగానే త్వరితగతిన స్పందించి, స్వల్ప వ్యవధిలోనే కేసును ఛేదించి నిందితుడిని పట్టుకున్న ఎస్ ఐ బి అశోక్ ను, పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులతో పాటు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు

# జీఆర్ఎంబీ ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టులను తొలగించాలి

**-వినోద్‌కుమార్, గంగుల డిమాండ్**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 12 :**
ఆగస్టు 18న హైదరాబాద్‌లో జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు 18వ సమావేశ ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టులను వెంటనే తొలగించాలని మాజీ ఎంపీ బి. వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరంలోని గంగుల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే నీళ్ల కోసం జరిగిన పోరాటమని, కేసీఆర్ హయాంలో అన్ని చట్టబద్ధమైన అనుమతులతోనే ప్రాజెక్టులను నిర్మించినట్లు స్పష్టం చేశారు.?తెలంగాణలోని 7 ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి ఎజెండా పంపడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరడం, దాన్ని ఎజెండాలో పెట్టడం సరికాదన్నారు. ?తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న భాజపా, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని అడుగుతుంటే ఎంపీలు మౌనం వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. వెంటనే ఎంపీలందరూ ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి, జీఆర్ఎంబీ ఎజెండా నుంచి ఆ ప్రాజెక్టుల తొలగింపునకు పార్లమెంట్ వేదికగా గట్టిగా కొట్లాడాలని సూచించారు. ఒకవేళ అనుమతులు రద్దు చేస్తే రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు తలెత్తుతాయని హెచ్చరించారు.?ఈనెల 18లోగా ప్రాజెక్టులను జీఆర్ఎంబీ ఎజెండా నుంచి తొలగించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రమైన ఆందోళనలు చేపడతామని నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తో పాటు, మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, బారసా నాయకులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఉన్న ఆవులు ఎవరి బాధ్యత

**రామవరం భజన మందిర్ రోడ్డులో రోడ్డుపైనే గోమాతలు**

**మూగజీవాల రక్షణపై అధికారుల నిర్లక్ష్యం వాహనదారుల భద్రతపై ఆందోళన**

**కొత్తగూడెం ఆగస్టు 12 వినోద్ వీడియో టుడే**



రామవరం: హిందువులు ఎంతో పవిత్రంగా భావించి పూజించే గోమాతలు రోడ్లపైకి వచ్చి ప్రమాదకర పరిస్థితుల్లో సంచరిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. రామవరం భజన మందిర్ రోడ్డులో నిత్యం ఆవులు రోడ్డుపైనే ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రద్దీగా ఉండే రహదారిపై ఆవులు అకస్మాత్తుగా అడ్డంగా రావడంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఆవులు రోడ్డుపై కనిపించకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం మరింత ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మూగజీవాలకు రక్షణ ఏది?**
ఆవులు రోడ్లపైకి రావడానికి వాటి యజమానుల నిర్లక్ష్యమే కారణమా? లేక వాటి సంరక్షణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు గోమాతను పూజిస్తామని చెప్పుకుంటూ మరోవైపు వాటిని రోడ్లపై వదిలేయడం ఎంతవరకు సమంజసం? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మూగజీవాలు వాహనాల కింద పడి గాయపడినా, ప్రాణాలు కోల్పోయినా ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు నిలదీస్తున్నారు.

**వాహనదారుడికి ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**
రోడ్డుపై ఆవులను వదిలేయడం వల్ల ఒక్కోసారి వాహనదారులు వాటిని తప్పించబోయి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఆవుకు ప్రమాదం జరిగినా వాహనదారుడికి ప్రమాదం జరిగినా బాధ్యత ఎవరిది? అన్నది అధికార యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన ప్రశ్న. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలిరామవరం భజన మందిర్ రోడ్డులో రోడ్లపై సంచరిస్తున్న ఆవుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఆవుల యజమానులు తమ పశువులను రోడ్లపైకి వదలకుండా బాధ్యతగా వ్యవహరించాలని, సంబంధిత అధికారులు కూడా రోడ్లపై సంచరించే పశువుల నియంత్రణ, రక్షణ, సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూగజీవాల రక్షణతో పాటు వాహనదారుల భద్రతకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నెలలు తరబడి చెత్త సేకరణ లేదు

**కోర్టు వెనకాలే చెత్త కుప్పలు దుర్వాసనతో ప్రజల అవస్థలు**

**రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే దారిలో అధ్వాన పరిస్థితులు**

**కొత్తగూడెం ఆగస్టు 12 వినోద్ మీడియా టుడే**




కొత్తగూడెం: పట్టణంలోని పారిశుద్ధ్య నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యానికి కొత్తగూడెం కోర్టు వెనకాల, రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన ఉన్న సందు నిదర్శనంగా మారింది. నిత్యం ప్రజలు, అధికారులు, న్యాయవాదులు రాకపోకలు సాగించే ఈ మార్గంలో నెలల తరబడి చెత్తను తొలగించకపోవడంతో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. వర్షాలు కురవడంతో చెత్త తడిసి కుళ్లిపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. చెత్త నుంచి వస్తున్న దుర్వాసన భరించలేక ప్రజలు ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రహదారి పక్కనే చెత్త పేరుకుపోవడంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**ఫిర్యాదులు చేసినా ఫలితం ఏంటి?**
చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన గ్రామపంచాయతీ సిబ్బంది ఈ ప్రాంతం వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజూ ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లడం కనిపిస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రజల నుంచి పన్నులు, వివిధ రకాల రుసుములు వసూలు చేస్తున్న అధికారులు కనీస పారిశుద్ధ్య బాధ్యతలను ఎందుకు నిర్వహించడం లేదని స్థానికులు నిలదీస్తున్నారు.

**కోర్టు వెనకాలే చెత్త కుప్పలా?**
ప్రజలకు న్యాయం అందించే న్యాయస్థానం వెనకాలే ఇలాంటి దుర్భర పరిస్థితులు నెలకొనడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే మార్గం కూడా ఇలాంటి చెత్త కుప్పలతో నిండిపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ముక్కులు మూసుకుని వెళ్లేంత వరకు పరిస్థితి వచ్చినా అధికారులు స్పందించరా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి**
వెంటనే చెత్త కుప్పలను తొలగించి, రహదారిని పూర్తిగా శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో నిత్యం చెత్త సేకరణ చేపట్టడంతో పాటు డ్రైనేజీలను శుభ్రం చేసి, దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే పారిశుద్ధ్య సమస్య మరింత తీవ్రమై ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారా? లేక ప్రజలు ఇలాగే ముక్కు మూసుకుని తిరగాల్సిందేనా? అని ప్రశ్నిస్తున్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం ఉన్నందున ఈసారి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉంది

**ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అర్థం చేసుకొని నష్టపోకుండా ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి : రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 12**
జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు ఎంత నీరు వస్తున్నాయి, ఎంత వదులుతున్నామనే విషయాలని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది : రాష్ట్ర పశు సంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులను ఆరుతడి పంటలకే వెళ్లే విధంగా ప్రోత్సహించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు సాగు నీరు అందించేందుకు గల అవకాశాలపై ఉమ్మడి జిల్లాల శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు. ఎల్ నినో కారణంగా కరువు పరిస్థితులు, ఉమ్మడి జిల్లా పరిధిలోని జూరాల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఆర్డీఎస్, కే ఎల్ ఐ, బీమా తదితర ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటిమట్టం రాబోయే రోజుల్లో సాగు, తాగు అవసరాలకు సంబంధించి నీటి నిల్వలపై నీటిపారుదల శాఖ, వ్యవసాయ అధికారులతో కలిసి మంత్రులు చర్చించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో రైతులకు సాగునీటి విడుదలకు సంబంధించిన సాధ్యసాధ్యాల పైన కూడా చర్చించి పలు సూచనలు చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎగువన ఉన్న ప్రాంతాల్లో వర్షాలు కురిసిన నేపథ్యంలో అక్కడి నుంచి వరద రావడం వల్ల ప్రస్తుతానికి మన వద్ద ఉన్న ప్రాజెక్టులు నింపుకోవడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎగువ ప్రాంతాల నుంచి అనగా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల జరిగితేనే మనం రైతులకు నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వివరించారు. అక్కడి నుంచి నీటి ప్రవాహం రాకపోతే సాగు కోసం నీరు విడుదల చేయడానికి అవకాశం ఉండదని తెలిపారు. ప్రస్తుతానికి ఆయా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల ఆపివేయడం జరిగిందని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎల్ నినో కారణంగా వర్షాలు లేక కరువు పరిస్థితులు ఏర్పడిన విషయం వాస్తవం అని తెలిపారు. అదృష్టవశాత్తు కర్ణాటకలో కురిసిన కొద్దిపాటి వర్షాల వల్ల అక్కడ నుంచి జూరాలకు వరద వచ్చిందని తెలిపారు. కానీ వర్షాకాలం పంటలు పండాలంటే డిసెంబర్ వరకు నీరు ఉండాలనీ, అప్పటివరకు నీరు ఇవ్వాలంటే వర్షాలు కురవడం తప్పనిసరి అని, వర్షాలు కురువకపోతే ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తాయని వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారు ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సాహం కల్పించాలన్నారు. నీటికి సంబంధించి ప్రస్తుతం ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో వరి పంటకు పోకుండా వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం వచ్చినప్పుడు రైతులకు తగినంత సాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ ఇన్ఫ్లో తగ్గిపోతే ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో రైతులకు నీళ్లు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఆరుతడి పంటలు వేసుకునే విధంగా పూర్తిస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని ఆదేశించారు. జూరాల ప్రాజెక్టు సామర్థ్యం 9టీఎంసీలు కాగా, గతంలో రీజెనరేటెడ్ నీటి సౌకర్యం ఏ విధంగా ఉండేది, ఇప్పుడు ఏ విధంగా ఉందనే విషయాన్ని ఆరా తీసి దానిపై పూర్తి డేటాను వీలైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించారు. రైతులకు మినుము, వేరుశనగ, ఆయిల్ పామ్ పంటలపై పూర్తి స్థాయిలో ప్రచారం కల్పించి, అవగాహన కల్పించాలన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు ఎంత నీరు వస్తున్నాయి, ఎంత వదులుతున్నామనే విషయాలని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. అధికారులు జవాబుదారీతనంతో ప్రజలకు అన్ని వివరాలను, వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనడం కరువు పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులకు మనం ఏమి ఇవ్వగలము అదే చెప్పాలని వివరించారు.

# రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరం

**నడిగూడెం ,ఆగస్టు 12(మీడియా టుడే) -:**



మండలంలోని రామాపురం నుండి ఇ కే పేట తాండ వరకు రోడ్డు పనులు గత నెల రోజులుగా సాగుతున్నాయి. గతంలో డొంకగా ఉండి రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరిగి రైతులు అనేక అవస్థలు పడ్డారు. మోకాళ్ళ లోతు వరకు గుంతలు పడి, మట్టి రోడ్డు దిగబాటుకు గురై ధాన్యం తరలించేందుకు రైతులు అనేక విధాలుగా అవస్థ పడిన విషయం పాఠకులకు విధితమే. స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయడంతో, రోడ్డు కిరువైపులా కంపచెట్లను ప్రోక్లిన్తో తొలగించి ఆక్రమణకు గురైన డొంకను ప్రభుత్వ సర్వేర్ తో సర్వే చేయించి హద్దులు పెట్టి ,ఈకే పేట తాండ వరకు రెండు గ్రామాలను కలిపే ,రోడ్డు ఫార్మేషన్ పనులు పూర్తి చేయడం జరిగింది. మెటలు తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజుర చేసినట్లు స్థానిక సర్పంచ్ బూతుకూరు వెంకటరెడ్డి , స్థానిక రైతులు తెలిపారు. అదేవిధంగా తెల్లబెల్లి నుండి ఈకే పేట, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం వరకు డబల్ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు , నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతి కోరారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి**

**వనపర్తి బండార్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 12**

వనపర్తి పట్టణంలోని బండార్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠశాల యూనిఫార్మ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్, విద్యార్థుల విద్యాభ్యాసం, పాఠశాల హాజరు, క్రమశిక్షణ తదితర అంశాలపై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ, పాఠశాలకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన వంటశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భోజనం తయారు చేసే సమయంలో పరిశుభ్రత, హైజీన్తో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. వంటశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ: ఆగస్టు 12 మీడియా టుడే( నల్లగొండ జిల్లా బ్యూరో )**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థిని ఎండీ సారియా ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పొదిల శ్రీనివాస్, జిల్లా యాదగిరిలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా యశ్వంత్ మాట్లాడుతూ.. గత 91 ఏళ్లుగా విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్, రామ్చరణ్, అబ్దుల్, ఏఐవైఎఫ్ నాయకులు ఆకారపు లోకేశ్, కార్తీక్, బంటు లోకేశ్తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీమాతో కుటుంబాలకు ధీమా

**మారుతున్న కాలానికి అనుగుణంగా ఏజెంట్లు పనిచేయాలి**

**ఎల్ఐసీ సీనియర్ మేనేజర్ మారుతిరావు**




**నారాయణఖేడ్:** జీవిత బీమా పాలసీలు కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తాయని ఎల్ఐసీ జహీరాబాద్ శాఖ సీనియర్ మేనేజర్ మారుతిరావు అన్నారు. బుధవారం నారాయణఖేడ్లోని ఎల్ఐసీ శాఖ కార్యాలయంలో ఏజెంట్లు, అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.దేశంలో 23 బీమా సంస్థలు ఉన్నప్పటికీ ఎల్ఐసీ ప్రథమ స్థానంలో కొనసాగడానికి పాలసీదారుల్లో సంస్థపై ఉన్న విశ్వాసమే ప్రధాన కారణమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఏజెంట్లు కూడా తమ విధానాలను మార్చుకోవాలని, ఆధునిక బీమా పథకాలపై అవగాహన పెంచుకుని ప్రజలకు వాటి ప్రయోజనాలను వివరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎల్ఐసీ అందిస్తున్న వివిధ జీవిత బీమా పథకాలు, వాటి ప్రయోజనాలను ఏజెంట్లు, సిబ్బందికి వివరించి, ప్రజల్లో బీమాపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఖేడ్ శాఖ మేనేజర్ లతీఫొద్దీన్, డెవలప్మెంట్ అధికారులు నరేందర్రెడ్డి, రాజు, శ్రావణ్కుమార్, రత్నయ్య, ఏజెంట్ల సంఘం అధ్యక్షులు విఠల్గౌడ్, వెంకటేశం, దిగంబర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా పెండింగ్లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయండి

**-టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్**

**అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు ఇవ్వాలి- -జిల్లా కలెక్టర్ కు టి జే ఎఫ్ వినతి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

గతంలో మాదిరిగా ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ యధావిధిగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు టి యు డబ్ల్యు జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెద్ద, మీడియం, చిన్న పత్రికలు, చానళ్లు, ఇండిపెండెంట్ జర్నలిస్టులుకు జిల్లా కేంద్రాలలో, మున్సిపాలిటీ కేంద్రాలలో ఉన్న రిపోర్టర్లకు కార్డులు తగ్గించటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారందరికీ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం నియోజకవర్గాల ఇన్చార్జిలకు జిల్లా కార్డులు ఇవ్వాలని, వారికి రాష్ట్రస్థాయి బస్సు పాసుల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎంప్యానల్ ఉన్న కేబుల్ ఛానల్ కు వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వివరించారు. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డి పి ఆర్ ఓ గౌస్ ను ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె టిజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్న బోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందుల ఉపేందర్, హరీష్, మందటి రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ రామి శెట్టి విజేత, అడపాల నాగేందర్, శాస్త్రి, ఫోటోగ్రాఫర్ రాజు, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, అమరవరపు కోటేశ్వరరావు, ఎస్వీ రెడ్డి, రేపాక యాదగిరి, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, గోవిందు, రోసి రెడ్డి,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మాధవి, కిరణ్మయి, పెంటి వెంకటేశ్వర్లు, మోహన్, సాయి, గౌరీ శంకర్, పాశం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 12**

నిర్మాణ పనుల జాప్యంపై అసంతృప్తి ఈ నెలాఖరులోగా బేస్ పనులు పూర్తి చేయాలి.. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తి చేసేలా కార్యాచరణ వనపర్తి జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి పట్టణంలో నిర్మాణంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణ పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో వేగంగా సాగకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ప్రారంభించి ఇప్పటికే చాలా కాలం గడిచినందున ఇకపై ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన నేపథ్యంలో పాఠశాల, జూనియర్ కళాశాల భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడంపై ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ అంచనాలను పెంచకుండా, ఇప్పటికే ఉన్న అంచనాల ప్రకారమే పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా బేస్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చేపట్టాల్సిన ప్రతి పనికి సంబంధించిన స్పష్టమైన కార్యాచరణ షెడ్యూల్ను సిద్ధం చేసి సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు



పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి భవన నిర్మాణ పనులను లక్ష్యాల మేరకు పూర్తి చేసి, విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జెడ్పి సీఈవో యాదయ్య, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మంథనిలో మువ్వెన్నెల సందడి.. దేశభక్తిని చాటిన త్రివర్ణ ర్యాలీ

**1000 మంది విద్యార్థులతో 200 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన.**

**పట్టణ ప్రధాన వీధుల్లో మారుమోగిన దేశభక్తి నినాదాలు.**




**మంథని ,ఆగస్టు 12 (మీడియా టుడే)**

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మంథని పట్టణం మువ్వెన్నెల వెలుగుతో శోబిల్లింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన ప్రతి ఇంటిపై జాతీయ జెండా సంకల్పాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో “హర్ ఘర్ తిరంగా “ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా త్రివర్ణ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. బిజెపి నేతృత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీ అత్యంత కోలాహలంగా సాగింది. పట్టణంలోని గాంధీ చౌక్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో దాదాపు 1000 మంది వివిధ పాఠశాల విద్యార్థులు 200 మీటర్ల పొడవైన జాతీయ జెండాను చేతబట్టి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ చౌక్ వరకు భారీ ర్యాలీగా కదిలారు .విద్యార్థులు దేశభక్తి నినాదాలతో పట్టణ వీధులన్నీ మారుమోగాయి. ర్యాలీని చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్ల వెంట నిలబడి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను నేటి యువత గుర్తించుకోవాలని అన్నారు. జాతీయ జెండా ప్రతి భారతీయుడు గుండెల్లో దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని నింపే పవిత్ర ప్రతీకా అని పేర్కొన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశ ఐక్యతను, సమగ్రతను చాటాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదని అది ప్రతి భారతీయుడు ఆత్మగౌరవానికి, దేశభక్తికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి భారతీయుడు నా దేశం, నా ధర్మం అనే భావనతో దేశాన్ని ప్రేమించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ధర్మం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ సంకల్పంలో భాగంగానే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడం ద్వారా దేశభక్తి భావనను ప్రతి కుటుంబంలో మరింత బలపరచాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, డాక్టర్లు ,లాయర్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

**మేడ్చల్ జిల్లాలో 15 కొనుగోలు కేంద్రాలు**

**48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి నగదు: అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (ఆగస్టు 12):** ఖరీఫ్ 2026--27 సీజన్లో ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు జిల్లా కలెక్టర్ డి. విజయేందర్రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో 15 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేరకు గన్నీలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.రైతులు వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా శుభ్రపరిచి, బాగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అవగాహన కల్పించాలన్నారు. వరికోత సమయంలో నూర్పిడి యంత్రాల యజమానులతో సమన్వయం చేసుకుని ధాన్యం క్రమపద్ధతిలో కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీల్లో జాప్యం లేకుండా ప్రతి ఎంట్రీని అదే రోజు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో నిరంతర సమీక్ష చేపట్టాలని సూచించారు.

### 48 గంటల్లో చెల్లింపులు



రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోపే వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎల్. సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్రెడ్డి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఎండీ రియాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హోంగార్డ్ రాజయ్య ఉద్యోగ విరమణ



**సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్ 12.**

రాజయ్య దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.జిల్లా పోలీస్ భరోసా సెంటర్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న రాజయ్య బుధవారం రోజున ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు రాజయ్య దంపతులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో సుదీర్ఘంగా 32 సంవత్సరాల పాటు పని చేసి ప్రజలకు సేవలు అందించి, ప్రజల మన్ననలు పొందిన రాజయ్య సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం అభినందనీయమన్నారు. శేష జీవితాన్ని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా, ఆరోగ్యంగా, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో హోంగార్డు ఇంచార్జ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నారాయణరాజు, ఆర్ఎస్ఐ అశోక్, రాజయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని రాజయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామన్నపేట పెద్ద చెరువుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 12: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట పెద్ద చెరువుకు ధర్మారెడ్డిపల్లి కాలువ ద్వారా ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి కందుల హనుమంతు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం,ముదిరాజ్ మత్స్యకారుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రామన్నపేట మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల హనుమంతు మాట్లాడుతూ రూ.300 కోట్ల నిధులతో కాలువ నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో కొమ్మాయిగూడెం మీదుగా వెళ్తున్న ధర్మారెడ్డిపల్లి కాలువకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేసి రామన్నపేట పెద్ద చెరువుకు నీటిని అందించాలని కోరారు.కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు, మత్స్యకారులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు.అలాగే వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి, రామన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పిట్టల మత్స్యగిరి,బచ్చా రాములు,కందుల శ్రీశైలం, బచ్చా వెంకటేశం,రేపాక పోచమ్మ, కందుల లలిత, కేశబోయిన ఇంద్రమ్మ,లక్ష్మి, సత్తమ్మ,పద్మయాట అనసూయ,మంగమ్మ, లక్ష్మి, సిద్ధం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి -సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి**

**వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలి**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు12(మీడియా టుడే)**

గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఓటీపీ తదితరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఫ్యూచర్ సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్, సైబర్ జాగరూకత కార్యక్రమాల్లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మునిపంపుల హైస్కూల్ కు సౌండ్ సిస్టమ్ బహుకరణ



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 12: రామన్నపేట,ప్రతినిధి**

మునిపంపుల హై స్కూల్ కు సేవా భారతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మన్నే పద్మా రెడ్డి బుధవారం రోజు 25 000=00 (ఇరవై ఐదు వేల రూపాయలు ) విలువైన మొబైల్ సౌండ్ సిస్టమ్ ను పాఠశాల విద్యా కార్యక్రమాల నిమిత్తం బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యతు లో కూడా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తానని 10 వ తరగతి లో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందన పురస్కారాలను అందిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి ఉపాధ్యాయులు వారిని పాఠశాల తరపున సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ గ్రామంలోని ఉన్నత స్థానంలో ఉన్న పెద్దలు తాము చదువుకున్న పాఠశాల ఉన్నతికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా మన్నే పద్మా రెడ్డిని గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి,వెంకటేశ్వర్లు, మనోహర్,మంజుల, త్రివేణి ప్రసాద్,మంజుల, సరోజ,పాల్వంచ హరికిషన్, శ్రీశైలం,సునీత,గాదె పారిజాత,రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనేక వ్యాధులకు మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్స అందిస్తున్న ఇంటర్వెన్షనల్ రేడియాలజీ

**సరైన సమయంలో సరైన చికిత్సను పొందేందుకు ప్రజల్లో అవగాహన అవసరం**



**మహబూబ్‌నగర్, మీడియా టుడే ప్రతినిధి ఆగస్టు 12, 2026**

ఆధునిక వైద్యంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందడంతో, గతంలో పెద్ద శస్త్రచికిత్స అవసరమైన అనేక వ్యాధులకు ఇప్పుడు తక్కువ కోతతో, మినిమల్లీ ఇన్వేసివ్ విధానాల్లో చికిత్స అందించే అవకాశాలు ఉన్నాయని యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్‌కు చెందిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డా. సంకేత్ కులకర్ణి తెలిపారు.మహబూబ్‌నగర్‌లో యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డా. సంకేత్ కులకర్ణి మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ (×=) అనేది ఆధునిక వైద్యంలోని ఒక ప్రత్యేక విభాగమని, ఇందులో అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, యాంజియోగ్రఫీ వంటి ఇమేజింగ్ పద్ధతుల సహాయంతో చిన్న సూది గాటు లేదా సన్నని కాథెటర్ ద్వారా అనేక వ్యాధులను నిర్ధారించి చికిత్స చేయవచ్చని వివరించారు.“ఆధునిక వైద్యం అభివృద్ధి చెందుతున్న కొద్దీ చికిత్సా విధానాల్లో కూడా అనేక మార్పులు వచ్చాయి. గతంలో పెద్ద శస్త్రచికిత్స అవసరమైన కొన్ని వ్యాధులకు, సరైన రోగులను ఎంపిక చేసినప్పుడు, మినిమల్లీ ఇన్వేసివ్ పద్ధతుల్లో చికిత్స చేయవచ్చు. అందువల్ల రోగులు, వారి కుటుంబ సభ్యులు తమ వ్యాధికి ఇలాంటి చికిత్స అందుబాటులో ఉందా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్‌ను సంప్రదించవచ్చు,” అని డా. సంకేత్ తెలిపారు.ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ద్వారా కాలేయ కణితులు, అంతర్గత రక్తస్రావం, రక్తనాళాల్లో అడ్డంకులు, పెరిఫెరల్ వాస్క్యులర్ వ్యాధులు, వెరికోస్ వెయిన్స్, గర్భాశయ ఫైబ్రాయిడ్లు, అబ్సెస్‌లు, పిత్తనాళాల వ్యాధులు, కిడ్నీ మరియు ఇతర కణితులు, అలాగే వివిధ రక్తనాళాల వ్యాధులకు చికిత్స చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.సరైన రోగులను ఎంపిక చేసిన సందర్భాల్లో మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్స వల్ల చిన్న గాటు, తక్కువ నొప్పి, తక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండాల్సి రావడం మరియు త్వరగా కోలుకునే అవకాశం వంటి ప్రయోజనాలు ఉండవచ్చని తెలిపారు.అయితే ప్రతి రోగికి ఒకే రకమైన చికిత్స సరిపోదని, రోగి పరిస్థితిని బట్టి మందులతో చికిత్స, ఇంటర్వెన్షనల్ చికిత్స, శస్త్రచికిత్స లేదా వీటి కలయికలో సరైన విధానాన్ని వైద్యులు నిర్ణయిస్తారని డా. సంకేత్ స్పష్టం చేశారు.

**స్ట్రోక్‌లో సమయం అత్యంత కీలకం**

స్ట్రోక్ విషయంలో ప్రజల్లో అవగాహన మరింత అవసరమని డా. సంకేత్ తెలిపారు.

“స్ట్రోక్‌లో ప్రతి నిమిషం చాలా ముఖ్యం --- ుఱఎవ ఱం దీఱుఅఱ. ముఖం, చేయి లేదా కాలు అకస్మాత్తుగా బలహీనపడటం లేదా మొద్దుబారటం, మాట తడబడటం లేదా మాట్లాడలేకపోవడం, నడకలో తడబడటం, సమతుల్యత కోల్పోవడం లేదా అకస్మాత్తుగా చూపు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి. మెదడులోని ప్రధాన రక్తనాళంలో రక్తం గడ్డకట్టిన కొంతమంది ఎంపిక చేసిన రోగుల్లో మెకానికల్ థ్రాంబెక్టమీ ద్వారా ఆ రక్తం గడ్డను తొలగించి మెదడుకు రక్తప్రసరణను పునరుద్ధరించవచ్చు. అందువల్ల వీలైనంత త్వరగా సరైన స్ట్రోక్ చికిత్స అందించే ఆసుపత్రికి చేరుకోవడం చాలా ముఖ్యం,” అని ఆయన అన్నారు.అదేవిధంగా, తీవ్రమైన అంతర్గత రక్తస్రావాన్ని నియంత్రించడంలో కూడా ఇంటర్వెన్షనల్ రేడియాలజీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎంబోలైజేషన్ అనే విధానంలో కాథెటర్ ద్వారా రక్తస్రావం అవుతున్న రక్తనాళాన్ని గుర్తించి దాన్ని నియంత్రించవచ్చని, సరైన రోగుల్లో పెద్ద శస్త్రచికిత్స అవసరాన్ని నివారించే అవకాశం ఉంటుందని వివరించారు.ప్రజల్లో, అలాగే వైద్యులను సంప్రదించే వారిలో ఇంటర్వెన్షనల్ రేడియాలజీపై అవగాహన పెరగడం వల్ల సరైన రోగులకు సరైన సమయంలో తగిన చికిత్స అందే అవకాశం పెరుగుతుందని డా. సంకేత్ తెలిపారు.“అనేక వ్యాధులకు పెద్ద శస్త్రచికిత్సతో పాటు మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సా విధానాలు కూడా అందుబాటులో ఉన్నాయని ప్రజలు తెలుసుకోవాలి. తమ వ్యాధికి ఇలాంటి చికిత్స సరిపోతుందా అనే విషయాన్ని ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్‌ను సంప్రదించి తెలుసుకోవచ్చు,” అని ఆయన అన్నారు.“చిన్న గాటు ద్వారా చికిత్స చేయగల అవకాశం ఉన్నప్పుడు, ఆ అవకాశం గురించి రోగికి తెలియాలి. శస్త్రచికిత్సను భర్తీ చేయడం మా ఉద్దేశం కాదు. ప్రతి రోగికి, వారి పరిస్థితికి సరిపోయే అత్యుత్తమ చికిత్సా విధానం అందుబాటులో ఉండేలా చూడటమే లక్ష్యం,” అని డా. సంకేత్ తెలిపారు.మహబూబ్‌నగర్‌కు విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు డా. సంకేత్ కులకర్ణి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల్లో ఆధునిక, మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సా విధానాలపై అవగాహన కల్పించడంలో మీడియా చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. మహబూబ్‌నగర్‌లో యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మేనేజర్ బి సుదర్శన్ రెడ్డి మరియు రోహిత్ కుమార్ పాల్గొన్నారు

# 200 మీటర్ల తిరంగా ర్యాలీతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**సూర్యాపేట మీడియాటుడే, స్టాఫ్ రిపోర్టర్; ఆగస్టు 12.**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో 200 మీటర్ల తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారుఇట్టి కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్ల శ్రీలతరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, జాతీయ జెండాను చేతబూని తిరంగా ర్యాలీలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి, ఆత్మనిర్భరత, జాతీయ ఐక్యత దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. మోదీ గారు ఇచ్చిన హర్ ఘర్ తిరంగా పిలుపు దేశ ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని మరింతగా పెంపొందిస్తోందని పేర్కొన్నారు.భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటడం అభినందనీయమని పేర్కొన్నారు.




దేశభక్తి నినాదాలైన “భారత్ మాతాకీ జై వందే మాతరం జై హింద్ నినాదాలతో తిరంగా ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని, దేశ అభివృద్ధి మరియు జాతీయ సమైక్యత కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన ఈ ర్యాలీలో పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు, పట్టణ నాయకులు, పట్టణ కార్యకర్తలు,జిల్లా మోర్చాలు,, మండల అధ్యక్షులు, మండల నాయకులు, బీజేపీ విభాగాల పదాధికారులతో పాటు, పట్టణ విద్యార్థులు, పట్టణ యువత మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిరిపేట అటవీ ప్రాంతంలో విషాదం

**- విద్యుత్ ఉచ్చుకు ఎఫ్‌బీఓ బలి**



**బూర్గంపహాడ్,ఆగస్టు 12(మీడియా టుడే):**

వన్యప్రాణుల వేట కోసం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చుకు అటవీ శాఖ బీట్ అధికారి బలయ్యారు. బూర్గంపహాడ్ మండలం నకిరిపేట అటవీ ప్రాంతంలో విద్యుదాఘాతానికి గురై వెస్ట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీఓ) నవీన్ మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది.అటవీ శాఖ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. నకిరిపేట అటవీ ప్రాంతంలోని ఐటీసీ నర్సరీ సమీపంలో వేటగాళ్లు సంచరిస్తున్నారనే సమాచారంతో చెరువు సింగారం ప్రాంతానికి చెందిన ఎఫ్‌బీఓ నవీన్ మరో ఇద్దరు అటవీ సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి సుమారు 10.30 గంటలకు తనిఖీలకు వెళ్లారు.అడవి పందులు, ఇతర వన్యప్రాణులను వేటాడేందుకు గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ తీగలతో ప్రమాదకరమైన ఉచ్చును ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. చీకట్లో తీగలు కనిపించకపోవడంతో నవీన్ వాటిని తాకడంతో తీవ్ర విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయారు.తోటి సిబ్బంది వెంటనే అప్రమత్తమై 108కు సమాచారం అందించారు.ఘటనాస్థలానికి చేరుకున్న 108 సిబ్బంది నవీన్‌ను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.విధి నిర్వహణలో ఉండగానే యువ అటవీ అధికారి ప్రాణాలు కోల్పోవడంతో అటవీ శాఖలో విషాదం నెలకొంది. వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేసిన వ్యక్తులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ సిబ్బంది, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై పోలీసులు, అటవీ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎస్ఐఆర్‌లో 84.55 శాతం ఓటర్ల నమోదు

**జిల్లాలో 1.13 లక్షల ఓట్లు తగ్గింపు - 15.45 శాతం ఓట్లు నమోదు కాలేదు.**

**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.**

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 12):**

ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఈనెల పదిన ముగియడంతో నాగర్ కర్నూలు జిల్లాలో ఎస్ ఐ ఆర్ లో 84.55% ఓటర్ల నమోదు అయిందని జిల్లాలో ఒకటే పాయింట్ 13 లక్షల ఓట్లు తగ్గాయని 15.45% ఓట్లు నమోదు కాలేదని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ గురువారం ప్రకటించారు మొత్తం 7,31,632 మంది ఓటర్లకు గాను 6,18,592 మంది నమోదు కాగాఎస్ఐఆర్‌తో 1,13,040 మంది ఓటర్లు తగ్గినట్లు అధికారులు వెల్లడించినట్లు తెలిపారు.నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 38,166 ఓట్లు తగ్గాయని.అచ్చంపేట నియోజకవర్గంలో 39,773 ఓట్లు తగ్గాయని, కొల్లాపూర్‌నియోజకవర్గంలో 35,101 ఓట్లు తగ్గాయని,ఇంటింటి సర్వేలో 22,669 మంది మృతులుగా గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.మృతుల ఓట్లను అధికారులు తొలగించారని,18,260 మంది ఓటర్లు



అందుబాటులో లేనట్లు అధికారులు గుర్తించారని,51,447 మంది ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినట్లు గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.268 ఓట్లు ఇతరుల పేర్లతో ఉన్నట్లు గుర్తించారని,అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా విస్తృత అవగాహన కల్పించాలని,బీఎల్‌వోలు, బీఎల్ఏలతో ఇంటింటా ఓటర్ల వివరాల పరిశీలన ఉంటుందని, ఎస్ఐఆర్ ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా యంత్రాంగం,ఓటర్ల నమోదులో రాజకీయ పార్టీలూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతోనూ ఓటర్ల సంఖ్యలో తగ్గాయని,ఎస్ఐఆర్ పూర్తితో జిల్లాలో ఓటర్ల సంఖ్యపై స్పష్టత ఇవ్వాలని సూచించారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు అండగా భవిత కేంద్రం



త్రిపురారం: ఆగస్టు 12 మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో) త్రిపురారం మండలంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా, వైద్య, ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి రామావత్ రవి సూచించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికే తప్ప మనసుకు కాదని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.త్రిపురారం భవిత కేంద్రంలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఫిజియోథెరపీ సేవలు అందుతున్నాయని తెలిపారు. మండలంలోని 28 మంది విద్యార్థులకు రవాణా, స్కాలర్‌షిప్, ఎస్కార్ట్ తదితర అలవెన్సులు అందుతున్నాయని పేర్కొన్నారు. అవసరమైన వారికి వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, ప్రత్యేక పరికరాల కిట్లు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల "ఆళింకో-విజూ" ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో 11 మంది విద్యార్థులకు సహాయక ఉపకరణాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.మండల పరిధిలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఇంకా ఎవరైనా ఉంటే వారి వివరాలను సంబంధిత ×జు×ాలకు తెలియజేయాలని అధికారులు కోరారు. ×జు×ాలు జానీ పాషా (94414 26089), శ్రీనివాస్ (94923 65155)లను సంప్రదించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పథకాలు, విద్యా సహాయం, ఫిజియోథెరపీ, సహాయక ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు.



మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 12): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బీజేపీ రాష్ట్ర నాయకులు, అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు, జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్ర రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అచ్చంపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మా చెల్లె గువ్వల బాలరాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండాను చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, వివిధ రంగాల వ్యాపారవేత్తలు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు మరియు దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూదేశభక్తి అంటే కేవలం జెండాను ఎగురవేయడం మాత్రమే కాదు మన దేశాన్ని నిర్మించిన మహనీయులను స్మరించుకోవడం, జాతీయ ఐక్యతను చాటడం, ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేయడం కూడా.హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి భారతీయుడిలో దేశభక్తి భావనను మరింత బలపరచాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశానికి అచ్చంపేటలో ప్రజల భాగస్వామ్యం చక్కటి ఉదాహరణగా నిలిచింది అని అన్నారు.

## టెంట్ డెకరేషన్ ఈవెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక.

**- అసోసియేషన్ అధ్యక్షుడిగా వజ్జ నరేష్**



మణుగూరు ,ఆగస్టు 12(మీడియా టుడే): మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల టెంట్ డెకరేషన్ & ఈవెంట్స్ అసోసియేషన్–2026 నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలు బుధవారం మణుగూరులోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించారు.నాలుగు మండలాలకు చెందిన టెంట్, డెకరేషన్, ఈవెంట్స్ రంగాలకు చెందిన మొత్తం 114 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం అధ్యక్షులు గా వజ్జ నరేష్,కార్యదర్శి అమర్,కోశాధికారి: ఉమా మహేశ్వర్ (డాన్స్ మాస్టర్)నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నాలుగు మండలాల టెంట్, డెకరేషన్, ఈవెంట్స్ రంగానికి చెందిన నిర్వాహకులు, యజమానులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని సభ్యులు తెలిపారు.ఎన్నికల సందర్భంగా నాలుగు మండలాలకు చెందిన టెంట్ డెకరేషన్, ఈవెంట్స్ ఓనర్లు, నిర్వాహకులు, వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయంలో పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథ్ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు12: రామన్నపేట,ప్రతినిధి శాఖ గ్రంథాలయం రామన్నపేట లో లైబ్రేరియన్స్ డే సందర్భంగామా గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి నీ పురస్కరించుకొని ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయం ఇంచార్జ్ కట్కూరు నరసింహ మరియు గ్రంథాలయ పాఠకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అరకొర వైద్య సదుపాయాలు!

**మందులకే పరిమితం చేస్తున్న వైద్యం పేషెంట్ల సమస్యలు వినని డాక్టర్లు?**

**తనిఖీలు జరుగుతున్నా సేవల నాణ్యతపై సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వంపై విమర్శలు**



కొత్తగూడెం, ఆగస్టు 12: వినోద్ మీడియా టుడే సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు అరకొరగా ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆసుపత్రిని తనిఖీ చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని పలువురు రోగులు, వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందులకే పరిమితమవుతున్న వైద్యం?ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్య సమస్యలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన పరీక్షలు నిర్వహించి, సరైన కారణాన్ని గుర్తించి చికిత్స అందించాల్సిన వైద్య వ్యవస్థ కేవలం మందులు రాసి పంపించే స్థాయికి పరిమితమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోగులు తమ అనారోగ్య సమస్యలను వైద్యులకు వివరించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, వారి సమస్యలను ఓపికగా విని, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడంలో నిర్లక్ష్యం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి.

**పేషెంట్ల గోడు పట్టించుకోని పరిస్థితి?**

రోగి చెప్పే లక్షణాలు, గత వైద్య చరిత్ర, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులను పూర్తిగా తెలుసుకోవడం వైద్యంలో కీలకం. అయితే సింగరేణి ఆసుపత్రిలో కొందరు వైద్యులు పేషెంట్లు చెప్పే సమస్యలను పూర్తిగా వినడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో తమ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత లేకుండానే తిరిగి వెళ్లాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు. తనిఖీలతోనే సరిపెట్టొద్దుజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఇటీవల సింగరేణి ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేసి, పిల్లల వార్డు, ప్రసూతి వార్డు, సర్జికల్ వార్డు, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌రే తదితర విభాగాలను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. అయితే తనిఖీలు కేవలం రికార్డుల పరిశీలనకే పరిమితం కాకుండా రోగులు వాస్తవంగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో ఆసుపత్రులను నిర్వహిస్తున్నప్పటికీ, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, ఇతర రోగులకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందకపోతే ఆ వ్యవస్థ వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అవసరమైన వైద్య సిబ్బంది, పరికరాలు, మందులు, పరీక్షల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా? అత్యవసర పరిస్థితుల్లో రోగులకు తక్షణ వైద్యం అందుతోందా? అనే అంశాలపై సింగరేణి యాజమాన్యం సమగ్ర సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉంది. సింగరేణి యాజమాన్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇప్పటికైనా ఆసుపత్రిలోని వాస్తవ పరిస్థితులపై దృష్టి సారించి, రోగుల ఫిర్యాదులను నేరుగా స్వీకరించి పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్యం అంటే కేవలం మందులు ఇవ్వడం కాదని, రోగి సమస్యను వినడం, వ్యాధిని నిర్ధారించడం, అవసరమైన పరీక్షలు చేయడం, సరైన చికిత్స అందించడం కూడా అంతే ముఖ్యమని గుర్తించాలని కోరుతున్నారు.

# వికలాంగ గిరిజనుడికి అండగా ఐటీడీఏ

**- రూ.లక్ష విలువైన బ్యాటరీ వీల్‌చైర్ అందజేసిన పీవో బి. రాహుల్.**



భద్రాచలం,ఆగస్టు 12(మీడియా టుడే): చర్ల మండలం బక్కువింతలపాడు గ్రామానికి చెందిన గిరిజనుడు మడకం ఈడమయ్యకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ రూ.లక్ష విలువైన బ్యాటరీ వీల్‌చైర్‌ను అందజేశారు.ఆరు సంవత్సరాల క్రితం రాడ్ బైండింగ్ పనికి వెళ్లిన సమయంలో ఇనుప రాడ్డు విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుదాఘాతానికి గురైన ఈడమయ్య రెండు చేతులు, రెండు కాళ్లు కోల్పోయారు. కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జూనియర్ న్యాయవాదులు భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ద్వారా విషయం పీవో రాహుల్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి బ్యాటరీ వీల్‌చైర్ అందించారు.బుధవారం ఐటీడీఏ పీవో ఛాంబర్‌లో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్, న్యాయవాదులు, గ్రామస్తుల సమక్షంలో ఈడమయ్యకు వీల్‌చైర్ అందజేశారు.ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ, వీల్‌చైర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుటుంబ పోషణ కోసం ఏదైనా చిన్న వ్యాపారం ఏర్పాటు చేసుకునేందుకు వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా రూ.50 వేల ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొని స్వయం ఉపాధి పొందాలని ఈడమయ్యకు సూచించారు. అంతకుముందు తొలిసారిగా ఐటీడీఏ పీవోను కలిసిన జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ మొక్కను అందించి అభినందనలు తెలిపారు. అనంతరం పీవో రాహుల్ ఆయనను శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో ఐటీడీఏ పీడీ స్వర్ణలత లెనినా, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, సీనియర్ న్యాయవాదులు ఆలూరు సత్యనారాయణ, అంబేద్కర్ రామరాజు, తిరుమల్ రావు, సాధనపల్లి సతీష్, న్యాయవాదులు దాట్ల సంధ్య, బి. శారద, గాయత్రి, వర్ధన్ మల్లేష్, బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం

**ఉద్యాన పంటల సాగును అడిగి తెలుసుకొని అభినందించిన కలెక్టర్**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 12. ఒకే రకం పంట వేసి నష్టపోకుండా విభిన్న రకాల పంటలను సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక రైతు పాశం వెంకటరెడ్డి పొలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పొలంలో సాగు చేస్తున్న పంటల వివరాలను, అనుసరిస్తున్న పద్ధతులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వెంకటరెడ్డి తనకున్న రెండు ఎకరాల భూమిలో ఒకే రకం పంటపై ఆధారపడకుండా బీర, మిర్చి, బంతి, బెండ, దోస వంటి ఆరు రకాల పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు.

**?ఎకరానికి తగ్గట్లుగా విభిన్న సాగు**

?పంట దిగుబడి, మార్కెటింగ్ వివరాలను రైతు కలెక్టర్‌కు వివరించారు. 30 గుంటల్లో వేసిన మిర్చి పంట ద్వారా దాదాపు 10 టన్నులు, బీర ద్వారా 4 టన్నులు, బంతి పూల ద్వారా టన్నున్నర నుంచి 2 టన్నులు, అలాగే బెండ, దోస సాగు ద్వారా మరో టన్ను వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒకే పంట వేసి నష్టపోయే కంటే, ఇలా విభిన్న పంటలు వేయడం ద్వారా నిరంతరం ఆదాయం పొందవచ్చని వెల్లడించారు. రైతు ఆదర్శవంతమైన సాగు పద్ధతులను కలెక్టర్ అభినందించారు.అదేవిధంగా శ్రీనివాస్ పురం గ్రామానికి చెందిన పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీ శ్రీ) సంపూర్ణ సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న ఐదు ఎకరాల డ్రాగన్ తోటను కూడా పరిశీలించారు. రైతుతో మాట్లాడి పంట దిగుబడి అంతర్గత పంటల గురించి తెలుసుకున్నారు. అంతర్గత పంటలు వేయడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చని కలెక్టర్ రైతుకు సూచించారు. దీంతోపాటు గట్ల వెంట వివిధ రకాల చెట్లను నాటి వాటి ద్వారా ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు.

# సీఎం జిల్లాలోనే సగం నెల గడుస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు అందని జీతాలు.

**- పి సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి.**

**-వేతన బకాయిపై టోకెన్ సమ్మె నోటీసు ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు.**



మహబూబ్‌నగర్. ఆగస్టు12(మీడియా టుడే):– ప్రభుత్వ ఉద్యోగులతోపాటు కాంట్రాక్ట్ సిబ్బందికి నెల మొదటి రోజే ఎన్ని ఇబ్బందులు ఉన్నా వేతనాలు చెల్లించాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన ముఖ్యమంత్రి సొంత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే సగం నెల గడుస్తున్న నేటికీ కార్మికులకు పెండింగ్ వేతనం చేతికి రాలేదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. నెల మొదటి రోజే వేతనం చెల్లించకుండా నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుల చూసి నేతృత్వంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరకి టోకెన్ సమ్మె నోటీసును కాంట్రాక్ట్ వర్కర్స్ అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు చెల్లింపులో అధికారుల ఉదాసీనత వైఖరి, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పారదర్శకత కొరవడిందని ఆరోపించారు. జీతం కోసం ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. ఎన్ని చట్టాలు వచ్చినా ఎన్ని సర్కులర్ లు వచ్చిన కాంట్రాక్ట్ కార్మికుల దుస్థితి మాత్రం మారడం లేదని అన్నారు. తక్షణమే పెండింగ్ వేతనం చెల్లించాలని లేకపోతే టోకెన్ సమ్మెకు దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ నేతలు కార్మికులు వై.రంగన్న, బి.చెన్నయ్య,యస్. మస్తాం,అంజలయ్య, శ్రీనివాస్ రెడ్డి,ఎల్లమ్మ,నాగమ్మ, చంద్రకళ,సునీత, పద్మ, ఇందిరా,లక్ష్మమ్మ, జంగమ్మ, విజయనిర్మల,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

గురువారం, ఆగస్టు 13, 2026

## మొక్కలు నాటి.. పర్యావరణాన్ని కాపాడాలి

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్.**

**- టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో 100 మొక్కల నాటకం.**



**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 12(మీడియా టుడే):**
పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో పోస్ట్ ఆఫీస్ సెయింట్ ఆంద్రూస్ ఉన్నత పాఠశాల, తపాలా కార్యాలయ కేంద్రం సమీపంలో టాటా జీవన భీమా సంస్థ ఆధ్వర్యంలో బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పరిసర ప్రాంతాల్లో 100 మొక్కలను నాటారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మోటార్ వాహన తనిఖీ అధికారి వెంకటపుల్లయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, పర్యావరణ ప్రేమికులు మొక్కల వెంకటయ్య హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కొనియాడారు.?ఈ కార్యక్రమంలో సదరు సంస్థ ఉన్నతాధికారులు జితేంద్ర ఫణి, రామగోపి, శాఖా నిర్వాహకులు సతీష్ జక్కుల, దైవజనులు అభిజిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి రత్నరాజు పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు వినయ్, మల్లికార్జున్, చందు, కావ్య, జ్యోత్స్న, కిరణ్, సంస్థ సలహాదారులు, వ్యాపార భాగస్వాములు ఇతర ముఖ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.?ఈ స్వచ్ఛంద కార్యక్రమాన్ని సదరు సంస్థ సీనియర్ వ్యాపార భాగస్వామి కమల రాణి కొచ్చెర్ల సమర్థవంతంగా నిర్వహించారు.

## నేరాల నియంత్రణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

**సైబర్,గల్ఫ్ మోసాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి**

**వార్షిక తనిఖీల్లో భాగంగా రుద్రంగి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 12**
నేరాల నియంత్రణకు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూనే ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు.బుధవారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు,పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ఆరా తీసి,కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్స్ (జజుచీూ)లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పద్ధతులను సిబ్బంది అందిపుచ్చుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, నేరాల నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించేందుకు ఈ వ్యవస్థ అత్యంత కీలకమని స్పష్టం చేశారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సైబర్ మోసాలు, గల్ఫ్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించలని,నకిలీ ఉద్యోగ ప్రకటనలు, వీసా మోసాలు, నకిలీ ఏజెంట్ల మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆదేశించారు.
బ్లూ కోల్ట్, పెట్రోకార్ సిబ్బంది గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి అనుమానితులు రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచి తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.
మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తు, ప్రత్యేక నిఘా కొనసాగించాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, అవి నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని,నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు,సి.ఐ రవీందర్, ఎస్.ఐ మోతిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ క్యూ ఐ సేవలు మరువలేనివి

**ఎస్ క్యూ ఐ పెంతుకోస్ట్ డయాసిస్ - ఇండియా బిషప్ రమేష్ బాలన్**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఎస్ క్యూ ఐ సేవలు మరువలేనివి ఎస్ క్యూ ఐ ఇండియన్ పెయింట్ పోస్ట్ డయాసిస్ బిషప్ రమేష్ బాలన్ అన్నారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో వివాహం చేయడానికి లైసెన్స్ పత్రాలు అందిస్తున్నామని, అలాగే అనేకమందిని బిషప్పులను చేస్తూ ఆర్డినేషన్ ఇస్తున్నామని అన్నారు. ఈ ఆర్డినేషన్ బుధవారం ఖమ్మం రాజీవ్ గుట్ట హోలీ స్పిరిట్ హీలింగ్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు బిషప్: ప్రశాంత్ కుమార్ దగ్గర ఘనంగా జరిగింది. నలుగురిని బిషప్పులు చేస్తూ ఆర్డినేషన్ ఇచ్చారు. 40 మందిని వివాహ రిజిస్ట్రార్లుగా చేస్తూ రెవరెండ్ ఆర్డినేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ క్యూ ఐ ఇండియన్ పెంటికోస్ట్ బిషప్ రమేష్ బాలన్, బిషప్ ప్రకాశం, కోఆర్డినేటర్ సతీష్ రెడ్డి, పాస్టర్ లలిత రెడ్డి, సంస్థ అనుచరులు ధనశేఖర్,పాస్టర్ జి.యేసుదాసు , పాస్టర్ బి.ఆడం తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో  తక్కువ వర్షపాతం

**ఉమ్మడి జిల్లా రైతుల ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి**

**రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు**

**జిల్లాలోని ప్రాజెక్టులలో నీటి లభ్యత పై స్పష్టత అవసరం : రాష్ట్ర పశు సంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**




**గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 12)**
ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు సాగు నీరు అందించేందుకు గల అవకాశాలపై ఉమ్మడి జిల్లాల శాసన సభ్యులు, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు. ఎల్ నినో కారణంగా కరువు పరిస్థితులు, ఉమ్మడి జిల్లా పరిధిలోని జూరాల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఆర్డీఎస్, కేఎల్ ఐ, బీమా, తదితర ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటిమట్టం రాబోయే రోజుల్లో సాగు, తాగు నీటి అవసరాలకు సంబంధించి నీటి నిల్వలపై నీటిపారుదల శాఖ, వ్యవసాయ అధికారులతో కలిసి మంత్రులు చర్చించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో రైతులకు సాగునీటి విడుదలకు సంబంధించిన సాధ్యసాధ్యాల పైన కూడా చర్చించి పలు సూచనలు చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎగువన ఉన్న ప్రాంతాల్లో వర్షాలు కురిసిన నేపథ్యంలో అక్కడి నుంచి వరద రావడం వల్ల ప్రస్తుతానికి మన వద్ద ఉన్న ప్రాజెక్టులు నింపుకోవడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల జరిగితేనే ఉమ్మడి జిల్లా రైతులకు నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వివరించారు. అక్కడి నుంచి నీటి ప్రవాహం రాకపోతే సాగు కోసం నీరు విడుదల చేయడానికి అవకాశం ఉండదని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎల్ నినో కారణంగా వర్షాలు లేక కరువు పరిస్థితులు ఏర్పడిన విషయం వాస్తవం అని తెలిపారు. అదృష్టవశాత్తు కర్ణాటకలో కురిసిన కొద్దిపాటి వర్షాల వల్ల అక్కడ నుంచి జూరాలకు వరద వచ్చిందని తెలిపారు. కానీ వర్షాకాలం పంటలు పండాలంటే డిసెంబర్ వరకు నీరు ఉండాలనీ, అప్పటివరకు నీరు ఇవ్వాలంటే వర్షాలు కురవడం తప్పనిసరి అని, వర్షాలు కురువకపోతే ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తాయని వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సాహం కల్పించాలన్నారు. నీటికి సంబంధించి ప్రస్తుతం ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో వరి పంటలు సాగు చేయకుండా అన్నదాతలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. జూరాల ప్రాజెక్టు సామర్థ్యం 9టీఎంసీలు కాగా, గతంలో రీజెనరేటెడ్ నీటి సౌకర్యం ఏ విధంగా ఉండేది, ఇప్పుడు ఏ విధంగా ఉందనే విషయాన్ని ఆరా తీసి దానిపై పూర్తి డేటాను వీలైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించారు. రైతులకు మినుము, వేరుశనగ, ఆయిల్ పామ్ పంటలపై పూర్తి స్థాయిలో ప్రచారం కల్పించి, వీటిని సాగు చేసే దిశగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల్లో నీటి లభ్యతపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. అధికారులు జవాబుదారీతనంతో ప్రజలకు అన్ని వివరాలను, వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, కరువు పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ఆరుతడి పంటలు సాగు చేసేలా సూచించాలన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ నీటి లభ్యతపై వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అన్నదాతలు పంటల ప్రణాళికను రూపొందించుకునేలా అధికారులు చైతన్యపరచాలని తెలిపారు. ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎల్ నినో ప్రభావం రానున్న రోజుల్లో తీవ్రతరం అవుతుందన్న వాతావరణ శాఖ అధికారుల అంచనాల మేరకు రైతులు వేరుశనగ, కందులు, మినుములు, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి ఆరుతడి పంటలను సాగు చేసేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ జూరాల కుడి కాలువ పరిధిలో ఆయకట్టు రైతులకు వారంలో కనీసం మూడు రోజులు సాగునీరు అందించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు.సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త, నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఉమ్మడి జిల్లా వ్యవసాయ, నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 12:**
భార్యతో చనువుగా ఉంటున్నాడనే అనుమానంతో సహచర కూలీని కర్రతో కొట్టి హత్య చేసిన కేసులో నిందితుడు బిట్టు కుమార్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ ప్రధాన న్యాయమూర్తి నీలిమ తీర్పు వెలువరించారు. ఈ విషయాన్ని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ బుధవారం వెల్లడించారు.కేసు వివరాల ప్రకారం.. బిట్టు కుమార్ తన భార్య పూజా కుమారి, పిల్లలతో కలిసి కళకల్ గ్రామంలో శ్రీరామ్ పండరి నిర్మిస్తున్న ఇంటి వద్ద కూలీ పనులు చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. అదే ఇంటిలో మేస్త్రీ పనులు చేస్తున్న ప్రమోద్ పాశ్వాన్ (43) కూడా ఉంటున్నాడు. ప్రమోద్ పాశ్వాన్ తన భార్యతో చనువుగా ఉండటాన్ని గమనించిన బిట్టు కుమార్ పలుమార్లు హెచ్చరించాడు.2024 నవంబర్ 16న రాత్రి సుమారు 9 గంటలకు సరుకులు తీసుకుని ఇంటికి తిరిగి వచ్చిన బిట్టు కుమార్.. ప్రమోద్ పాశ్వాన్ తన భార్య నడుముపై చేయి వేసి ఉండటాన్ని చూశాడు. దీనిపై ప్రశ్నించగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ప్రమోద్ పాశ్వాన్ దురుసుగా సమాధానం ఇవ్వడంతో పాటు బిట్టు కుమార్‌ను తోసివేశాడు. దీంతో ఆగ్రహించిన బిట్టు కుమార్ మంచంపై ఉన్న కర్రతో ప్రమోద్ పాశ్వాన్‌పై దాడి చేయడంతో అతడు మృతి చెందాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పటాన్‌చెరువుకు పారిపోయాడు.ఘటనపై మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి సీఐ, దర్యాప్తు అధికారి రంగకృష్ణ పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారు.పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితుడు బిట్టు కుమార్‌ను దోషిగా నిర్ధారించి జీవిత ఖైదుతో పాటు రూ.2,000 జరిమానా విధించారు.కేసులో కోర్టు లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి కీలకంగా సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసి,



పూర్తి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన దర్యాప్తు అధికారులు, కోర్టు లైజనింగ్ అధికారులు, సాక్ష్యాధారాల సేకరణలో సహకరించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అభినందించారు.

# పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి

**పెండింగ్ లో ఉన్న 6 విడతల కరువు భత్యాన్ని చెల్లించాలి-హెల్త్ కార్డులను అమలు చేయాలి**

**సి పి ఎస్ రద్దు చేసి ఒ పి ఎస్ ను అమలు చేయాలి -ఉద్యోగుల అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలి**

**జి ఓ నంబర్ 25 ను సవరించాలి -ప్రభుత్వ పాఠశాలల్లో నియామకాలు వెంటనే చేపట్టాలి**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 12**
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మెదక్ మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గారి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో కూడిన వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి ఆరు విడుతల కరువు కరువు బత్యాన్ని వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి గత మూడు నెలలుగా వేతనంలో నుంచి చికిత్సల కొరకు 1.5% శాతం మినహాయింపులు జరుపుతున్నప్పటికీ నేటికీ ఏ ఆసుపత్రి కూడా ఉచిత వైద్యం అందించడం లేదని వాపోయారు. ప్రభుత్వం తమ కార్యక్రమాలలో ఆరంభశూరత్వం తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీకి హామీ ఇచ్చిన మేరకు ఆగస్టు 15 నాడైనా పిఆర్సి నివేదికను చెప్పించుకుని అమలు చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి విడుదల చేయాలని గతంలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రమైనటువంటి ఆంధ్రప్రదేశ్లో 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తెలంగాణలో కూడా వెంటనే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ప్రజల్లో భాగమైనటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయుల శ్రేయస్సు పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని కోరారు. ప్రభుత్వ విద్యకు గొడ్డలి పెట్టగా మారిన జి ఓ 25 ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి రాష్ట్ర కౌన్సిలర్ సంగీత మెదక్ మండల అధ్యక్షుడు నాగరాజు టీఎస్ యుటిఎఫ్ మెదక్ మండల ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ , జిల్లా కార్యదర్శి పోచయ్య పాల్గొన్నారు.

# సింగరేణి ఆస్తిని కాపాడిన సెక్యూరిటీ సిబ్బందికి జీఎం అభినందనలు



మందమర్రి, ఆగస్టు 12, మీడియాటుడే

బెల్లంపల్లి నుంచి అక్రమంగా సింగరేణి సామాగ్రిని తరలిస్తున్న వాహనాన్ని సకాలంలో గుర్తించి పట్టుకున్న మందమర్రి ఏరియా సెక్యూరిటీ సిబ్బందిని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ శాలువాలు, బహుమతులతో ఘనంగా సన్మానించారు. బుధవారం సాయంత్రం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... మందమర్రి ఏరియా సెక్యూరిటీ సిబ్బంది కె. శ్రీనివాసరావు (ఇంటెలిజెన్స్ గార్డ్), సంజయ్ కుమార్ దాస్ (జూనియర్ ఇన్‌స్పెక్టర్), సాగ శ్రీనివాస్ (మురళి మెయిన్ పవర్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు) అప్రమత్తంగా వ్యవహరించి, సింగరేణి సొత్తును కాపాడటం అభినందనీయమని కొనియాడారు. వారి పనితనాన్ని, నిబద్ధతను ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. ఏ పరిస్థితుల్లోనూ సంస్థ ఆస్తి దొంగల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భద్రతను మరిన్ని ప్రాంతాల్లో పటిష్టం చేస్తూ సింగరేణి సొత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సమర్థవంతంగా పనిచేస్తున్న సెక్యూరిటీ అధికారి శ్రీ వెంకటేశ్వర్ రెడ్డిని కూడా ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎం సూపరింటెండింగ్ ఆఫీసర్ (గ్రూప్ శ్రీ +వీ) జి.ఎల్. ప్రసాద్, డిజిఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, సెక్యూరిటీ అధికారి శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రకాశం స్టేడియంలో ఇసుక కరవు యువత భవిష్యత్తుతో చెలగాటం!

**ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ అభ్యర్థుల లాంగ్‌జంప్‌కు కనీస సౌకర్యాలు కరువు**

**ప్రాక్టీస్‌కు వచ్చిన వారికి గాయాలు ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**

**సింగరేణి ప్రతిష్టాత్మక నియామకాలు అంటూనే అభ్యర్థుల భద్రతను గాలికొదిలారా?**

**కొత్తగూడెం ఆగస్టు 12 వినోద్ మీడియా టుడే**

కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఇసుక కరువు ఉద్యోగం కోసం యువత కష్టపడుతుంటే వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ తదితర పోలీస్ ఉద్యోగాల కోసం శారీరక దారుఢ్య పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు లాంగ్‌జంప్ సాధన కోసం సరిపడా ఇసుక లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. లాంగ్‌జంప్ పిట్‌లో తగినంత ఇసుక లేకపోవడంతో అభ్యర్థులు గట్టి నేలపైకి దూకాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శరీరానికి గాయం అయితే చికిత్స ఖర్చులు ఎవరు భరిస్తారు? ఉద్యోగ సాధనలో గాయపడి శారీరక పరీక్షకు దూరమైతే ఆ అభ్యర్థి భవిష్యత్తుకు బాధ్యత ఎవరిది? అంటూ ప్రశ్నిస్తున్నారు. సింగరేణి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నియామకాలపై ఇదేనా శ్రద్ధ? సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఉద్యోగ నియామక ప్రక్రియలు చేపడుతున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, అభ్యర్థులు సాధన చేసే మైదానంలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం విరుద్ధ పరిస్థితిని చూపుతోంది. యువత ఉద్యోగాల కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తూ, కోచింగ్‌లు తీసుకుంటూ, శారీరకంగా సిద్ధమవుతుంటే వారు ప్రాక్టీస్ చేసే గ్రౌండ్‌లో లాంగ్‌జంప్‌కు అవసరమైన ఇసుక కూడా ఏర్పాటు చేయకపోవడం ఎవరి వైఫల్యం? ప్రమాదం జరిగాకే చర్యలు తీసుకుంటారా? అభ్యర్థులు గాయాలపాలైన తర్వాత స్పందించడం కాదు ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే లాంగ్‌జంప్ పిట్‌లో సరిపడా నాణ్యమైన ఇసుకను ఏర్పాటు చేసి, సురక్షితమైన ప్రాక్టీస్ వాతావరణం కల్పించాలని కోరుతున్నారు. యువత ఉద్యోగాల కోసం పరుగులు తీస్తుంటే అధికారులు మాత్రం ఎందుకు కదలడం లేదు?




ప్రకాశం స్టేడియంలో ఇసుక కరువుపై జిల్లా యంత్రాంగం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించాలి. అభ్యర్థుల భద్రతపై నిర్లక్ష్యం వహిస్తే బాధ్యత ఎవరిదో అధికారులు స్పష్టం చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేయలేదు




మందమర్రి, ఆగస్టు 12,మీడియాటుడే.

సింగరేణి ప్రైవేట్ కాంట్రాక్ట్ కార్మికుల నుండి బలవంతంగా ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదని ప్రైవేట్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూదేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈ సంవత్సరం ఫిబ్రవరి 12న ఒకరోజు టోకెన్ సమ్మెలో సింగరేణి రెగ్యులర్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు కూడా పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు “జీతంలో ఎలాంటి కోతలు ఉండవు, యాజమాన్యంతో మాట్లాడతాము” అని మాట ఇచ్చారు. కానీ ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు యాజమాన్యం నుండి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. సగటున ఒక్కో సింగరేణి కాంట్రాక్టర్ నుండి 15 నుండి 16 వేల రూపాయలు యాజమాన్యం కోత విధించింది. దీనికి గాను మేము ముందే కార్మికులకు చెప్పిన విధంగా ఒక్కొక్కరి వద్ద 500 రూపాయలు సేకరించాలని కోరిన మాట వాస్తవం. అంతేకానీ ఎవరినీ బలవంతంగా డబ్బులు వసూలు చేయలేదు. ఒకవేళ కార్మిక సంఘాలు పోరాడి యాజమాన్యం కోత విధించిన సొమ్మును తిరిగి ఇప్పిస్తే, అప్పుడు మేము కార్మికుల నుండి తీసుకున్న 500 రూపాయలు తిరిగి ఇచ్చేస్తాము. కొందరు తెలిసి తెలియకుండా చేస్తున్న ప్రచారం వల్ల మాకు చాలా ఇబ్బంది కలుగుతోందని అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం క్వారీ లారీ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గా బండారి మధు

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : బుధవారం ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ సలహాదారులు నరేంద్ర ఆదేశాల మేరకు ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీస్ లో కొత్తగా ఎన్నుకోబడిన క్వారీ లారీ డ్రైవర్ల యూనియన్ సభ్యులు బండారి మధు ప్రెసిడెంట్,వైస్ ప్రెసిడెంట్ కుంట శీను, సెక్రటరీ చింతల ఉపేందర్, మిగతా పాలకవర్గ సభ్యుల్ని సన్మానించడం జరిగినది. అదేవిధంగా ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సలహాదారులు నరేంద్ర క్వారీ లారీ యూనియన్ సభ్యులకి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మీకు ఏ సమస్య వచ్చినా ప్రెసిడెంట్ కిషన్, మా యూనియన్ అండ ఎప్పుడు మీకు ఉంటదని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పాషా,మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం,ట్రెజరర్ సైదులు,సెక్రటరీ జానీ,ట్రెజరర్ టి.రామ్మూర్తి జాయింట్ సెక్రటరీ నరసింహారావు, ఈసీ మెంబర్ వెంకటేష్, రమేష్ , రఘు , గంగరాజు ,నరహరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జే. చిన్నారెడ్డిని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ గోవర్ధన్ చారి,జి వెంకన్న

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు12/మీడియా టుడే:**




తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జే. చిన్నారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి బుధవారం రోజున తెలంగాణ భాష సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో బోనగిరి మండలం రామకృష్ణాపురం గ్రామంలో అమేయ వ్యవసాయ కృషి కేంద్రంలో జరిగిన “కాపు బిడ్డ సాహిత్య సమాలోచన” వ్యాస సంపుటి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణానికి విచ్చేసిన సందర్భంగా టీ ఎస్ జె యు సంఘం జిల్లా అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు సోల్లేటి గోవర్ధన్ చారి, జి వెంకన్న మర్యాద పూర్వకంగా కలిశారు.

# కార్పొరేట్లకు లక్షల కోట్లు

**సామాన్యుల పొట్టపై జీఎస్టీ పోట్లు**

**పాల ప్యాకెట్ల నుంచి పుస్తకాల వరకు పన్నుల బాదుడే..**

**బీజేపీ సర్కార్ తీరుపై సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్ తీవ్ర ధ్వజం**




**మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 12:**

గరిడేపల్లిలో సీఐటీయూ జనరల్ బాడీ సమావేశంలో
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల పొట్టగొట్టి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం గరిడేపల్లిలోని ఎమ్మెస్ భవన్‌లో సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం మచ్చ వీరస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యాకూబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు.

**?సమావేశంలో ఆయన ప్రస్తావించిన ముఖ్య అంశాలు:**

?సామాన్యుల నడ్డి విరుస్తున్న జీఎస్టీ: ‘ఒకే దేశం – ఒకే పన్ను’ అని చెప్పి జీఎస్టీని తీసుకొచ్చిన కేంద్రం.. ప్రతి సరుకు మీదా పన్ను విధించి సామాన్యుల నడ్డి విరుస్తోంది. బడా బాబులకు, కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం.. సామాన్యులు తినే ఉప్పు, పప్పు, నూనె, కూరగాయలు, పండ్లు, పేస్టు, పడుకునే మంచం, చదువుకునే పుస్తకాలతో పాటు పసిపిల్లలు తాగే పాల ప్యాకెట్ల మీద కూడా దయాదాక్షిణ్యాలు లేకుండా పన్నులు వేసి పీడిస్తోంది.?చిరు వ్యాపారులపైనా పన్ను భారం: చాయ్ బండి, కూరగాయల బండి అన్న తేడా లేకుండా చిన్న వ్యాపారులపై కూడా జీఎస్టీ భారం మోపడం దారుణం. గత పదేళ్లుగా ఈ పన్నుల బాధతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.?ఆ లెక్కలన్నీ బూటకమే: దేశంలో పేదరికం తగ్గిపోయిందని, 25 కోట్ల మందిని దారిద్ర్య రేఖ దిగువ నుంచి పైకి తెచ్చామని గొప్పలు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం.. మరి దేశంలో 81 కోట్ల మందికి ఇంకా రేషన్ బియ్యం ఎందుకు పంపిణీ చేయాల్సి వస్తోందో సమాధానం చెప్పాలి.?కార్మిక వర్గాల తిరుగుబాటు తథ్యం: కార్మిక వర్గాలను దెబ్బతీసిన ఏ ప్రభుత్వాలూ ఎక్కువ కాలం అధికారంలో మనలేవు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలపై ప్రజలంతా ఏకమై తిరుగుబాటు చేయడానికి సన్నద్ధమవుతున్నారు.?ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నిమ్మల సత్యనారాయణ, జొన్నల గోవర్ధన్, వీరయ్య, చవ్వాజి సిద్దయ్య, బుద్ధి తిరపయ్య, చెరుకుపల్లి సాంబయ్య, సినపొంగు మట్టయ్య, మచ్చ వీరస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు హిందూ యువ సమ్మేళనంలో ప్రదీప్ బిరుకూరికి ఘన సన్మానం



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు12/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు పట్టణంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన హిందూ యువ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి డా. రావినూతల శశిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తున్న ప్రదీప్ బిరుకూరిని డా. రావినూతల శశిధర్ ఘనంగా సన్మానించారు. హిందూ సమాజ ఐక్యత, యువతలో సేవా స్ఫూర్తి, జాతీయ భావాలను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హిందూ యువత మరియు అభిమానులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ లో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి**

**గొర్రెల మేకల పెంపకార్ల సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ**



**ఆలేరు ఆర్సీ,ఆగస్ట్ 12/మీడియా టుడే:**

గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం 4 వ రాష్ట్ర మహాసభ ఆగస్టు 22, 23, 24 తేదీలలో చెంగిచెర్లలో జయప్రదం చేయాలని కోరుతూ తాజ్ పూర్ గ్రామంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంకుందర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపొందారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా నిర్వహించే 4 వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగచెర్ల లో నిర్వహిస్తున్నామని అన్నారు. 1995 సంవత్సరంలో సంఘం ఏర్పడిందని, వాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు చేసి, ముఖ్యంగా తుమ్మ చెట్లపై గొర్ల కాపరులకు హక్కు కల్పించే 1016 జీవో, మేతకు ప్రభుత్వ భూములు కేటాయించాలని 559 జీవో సాధించినట్లు తెలిపారు. గొర్రెలకు ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు కృషి చేసిందన్నారు. గతంలో గొర్రెలకు ఇన్సూరెన్స్, ఎన్సిడిసి రుణాల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేయగా, సబ్సిడీ గొర్రెల్ల పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో గొల్ల కురుమలకు అవకాశం కల్పించి, యువతకు గొర్ల ఫామ్ షెడ్, గొర్రెల కొనుగోలు కోసం నేషనల్ లైవ్ స్టాక్ లో ప్రత్యేకంగా రాయితీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపందారుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవునూరి బాల్లయ్య, పాక జహంగీర్, దొడ్డి కొమరయ్య గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్, గొర్ల కాపరుల సంఘం సభ్యులు సోమన బాలయ్య, సోమన నగేష్, బిట్కూరి రమేష్, ర్యాకల నరసింహ, బిట్కూరి రామ్ లక్ష్మణ్, బాంద్ర రవి,గుల్లని జంగయ్య,సురేష్, సోమన శివలింగం, బీట్కూరి లక్ష్మయ్య, దేవు నూరి భాస్కర్, ఓంకార్,ర్యాకల జంగయ్య ,గొర్ల కాపరులు పాల్గొన్నారు.

## తాకట్టు తులం బంగారం పై 92000 రూ.ల రుణం

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు12/మీడియా టుడే:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మండల పరిసర ప్రాంత ప్రజలకు శుభ వార్త ఆత్మకూరు ఎం మండల కేంద్రం ప్రధాన రహదారి శ్రీ రేణుకా ఎల్లమ్మ ట్రేడర్స్ సిమెంట్ స్టీల్ నోముల వెంకట్ రెడ్డి షాప్ పైన గత ఏడాది ప్రారంభం అయిన ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో స్పాట్ లో తులం బంగారం తాకట్టు పై “బుల్లెట్ ఎక్స్ ప్రెస్ రుణం” (2 లక్షల 50 వేల పైన) కింద 92000 రూ , సాధారణ రుణం (2 లక్షల 50 వేలు లోపు) కింద 90,000 రూ.లు( ఏడాది లోపు వడ్డీ చెల్లించుకొని రెన్యువల్ చేసుకోవచ్చు )ఇవ్వబడును త్వరపడండి. (గమనిక: నిబంధనలు వర్తించును)విలువైన పత్రాలకు, డబ్బులు బంగారు వెండి నగలు దాచుకునేందుకు లాకర్ సౌకర్యం కలదు. “అకౌంట్ ఖాతా తీసేందుకు”:లేటెస్ట్ ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్,పాన్ కార్డ్ జిరాక్స్,2 పాస్ ఫోటోలు. ఈ సమాచారం ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ అందజేసిన సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు12/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సరంకి గాను విద్యార్థిని విద్యార్థులకు నూతన యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘంలో వేడుకగా గోరింటాకు మహోత్సవం



**జగిత్యాల మీడియా టుడే – ఆగస్టు 12**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి సంఘంలో రెడ్డి కిట్టీ పార్టీ మహిళల ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. వరలక్ష్మి, శోభారాణి, స్వప్న తదితరుల సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మహిళలందరూ ఒకచోట చేరి సాంప్రదాయబద్ధంగా గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, మహిళల మధ్య ఆత్మీయతను, ఐక్యతను పెంపొందించేందుకే ఈ వేడుకలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాటలు, ఆటలతో రెడ్డి సంఘం ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో రెడ్డి కిట్టీ పార్టీ సభ్యులు, పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కేంద్రనిధులతోనే పట్టణ అభివృద్ధి



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 12:**

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాయికల్ పట్టణ అభివృద్ధి జరుగుతుందని కౌన్సిలర్ కల్లెడ చిన్న ధర్మపురి అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని బుధవారం కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆహ్లాదం కొరకు చెరువు మరమ్మతులకి 3.14కోట్లు, ఇంటింటికి తాగునీరు అందించేందుకు అమృత్ 2.0కు 15 కోట్లు, చెత్త రీసైక్లింగ్ చేయడానికి 40 లక్షలు, స్మశాన వాటిక అభివృద్ధికి కోటి రూపాయల నిధులు కేటాయించి నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి కృషిచేస్తుందని అన్నారు. కేంద్రం నుండి నిధులు వస్తున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మున్సిపాలిటీలకి నిధులు ఇచ్చి అభివృద్ధిలో సహకరించాలని అన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో స్వగ్రామానికి చేరిన మృత దేహం



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 12:**

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన దుమాల రవి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లలేని కుటుంబ సభ్యుల పరిస్థితిని చూసి సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ విషయాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి 5వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామ పంచాయతీ, కుల సంఘం ఆధ్వర్యంలో అంత్యక్రియలు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. జగిత్యాల పాత బస్టాండ్ ఆసుపత్రిలో జ్వరం, దగ్గు, బీపీ, షుగర్, వాంతులు, విరేచనాలు, కీళ్ల నొప్పులు, ఎముకలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉన్నారని..ప్రజలు వైద్య సేవలను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. వీరి వెంట ఆర్ఎంఓ విజయ్ రెడ్డి, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, కూతురు శేఖర్, ముతులపురం శేఖర్, గంగాధర్ తదితరులున్నారు.

# సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 12:**

సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. రాయికల్ పట్టణంలోని గ్రంథాలయ ఆవరణలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా బుధవారం లయన్స్ క్లబ్ సభ్యులు పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయానికి కాంపిటేటివ్, పఠన పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, బొడ్డం అంజిరెడ్డి, బొమ్మకంటి నవీన్, ఆడెపు రాం ప్రసాద్, గంట్యాల ప్రవీణ్, పులి రమేష్, గ్రంథాలయ నిర్వాహకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువపై ప్రభుత్వానివి ఒట్టి మాటలే

## కాల్వ పూర్తి అయ్యే వరకు పోరాటం ఆపేది లేదు - సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు12/మీడియా టుడే:**

గత రెండు దశాబ్దాలుగా బునాదిగాని కాలువ (ధర్మారం కాలువ) పూర్తి చేసి మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం), బీబీనగర్, భువనగిరి మండలాల రైతాంగాన్ని సాగు నీరు అందించడంలో పాలకులు మోసం చేస్తూనే ఉన్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ విమర్శించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సీపీఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ 2005లో బీబీనగర్ మండలం మక్తఅనంతారంలో శంకుస్థాపన చేసిన బునాదిగాని కాలువ 20 సంవత్సరాలు గడిచిన పూర్తికాలేదని 98 కిలోమీటర్ల పొడవుకు కేవలం 25 కిలోమీటర్లు మాత్రమే పూర్తి చేశారని విమర్శించారు. బునాదిగాని కాలువను మక్తఅనంతారం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు ఎన్నడు పూర్తి చేస్తారని పాలకులను ప్రశ్నించారు. పేరుకే కాలువ పూర్తి కోసం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నమని చెబుతున్న పాలకులు నిధులు మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. కాల్వ పూర్తిస్థాయి నిర్మాణం కోసం 750 ఎకరాల భూమిని సేకరణ చేయవలసి ఉండగా కేవలం 250 ఎకరాల భూమిని మాత్రమే సేకరించారనీ తెలిపారు. కాల్వపైన 100 కల్వర్టులు కట్టవలసి ఉంటే కేవలం 15 మాత్రమే పూర్తి చేశారని 2024 – 25 లో 225 కోట్ల రూపాయలు మంజూరు చేశామని చెప్పి ఇప్పటివరకు పూర్తిస్థాయి నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎక్కడికక్కడ కాల్వ పనులు ఆగిపోయానని విమర్శించారు. దశాబ్దాలు గడుస్తున్నా కాలువ తవ్వకానికి అవసరమైన భూసేకరణను పూర్తి చేయడంలో రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారుల వైఖరి ఉదాసీనంగా ఉందని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లింపుల్లో కూడా తీవ్ర జాప్యం జరుగుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బునాదిగాని కాలువ నిర్మాణం కోసం తగిన నిధులు కేటాయించాలని, భూసేకరణ వేగవంతం చేయాలని, భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలనే డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 29, 30, 31 తేదీలలో భువనగిరి నుండి హైదరాబాదు వరకు పాదయాత్ర మరియు 31వ తేదీన మహా ధర్నా హైదరాబాదులో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల, మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవకు సార్థకత.. డా. సుధీర్ కుమార్ సంగెంకు అపూర్వ సత్కారం!



**ఆదిలాబాద్:**

నిరంతర ప్రజా సంక్షేమం, నిస్వార్థ సమాజ సేవయే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ సుధీర్ కుమార్ సంగెంకు ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ వేదికగా అభినందనల నీరాజనం పలికారు. ఇటీవల సమాజ సేవలో ఆయన కనబరిచిన అసమాన ప్రతిభకు గుర్తింపుగా దక్షిణాఫ్రికాలోని ప్రఖ్యాత 'వెల్లింగ్టన్ యూనివర్సిటీ' గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిన సంగతి విదితమే. ఈ అంతర్జాతీయ గౌరవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఘనంగా సత్కరించిన బార్ అసోసియేషన్:ఈ వేడుకలో ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ నగేష్, ఉపాధ్యక్షుడు శ్రీ చందు సింగ్, కార్యదర్శి శ్రీ కేమ శ్రీకాంత్ లతో పాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులు కొర్రి రమణయ్య, భావన సింగ్, ముజాహిద్ ఉస్సేన్, సంగీత తదితరులు డాక్టర్ సుధీర్ కుమార్ సంగెంను శాలువాతో కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.సేవా నిరతికి నిదర్శనం -- సీనియర్ న్యాయవాదుల ప్రశంసలు:ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు శ్రీ అమరేందర్ రెడ్డి, గంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. సమాజంలోని వెనుకబడిన, పేద వర్గాలకు అండగా నిలుస్తూ డాక్టర్ సుధీర్ కుమార్ చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన సేవలకు అంతర్జాతీయ స్థాయిలో దక్కిన ఈ గౌరవం ఆదిలాబాద్ జిల్లాకే గర్వకారణమని కొనియాడారు.

బాధ్యత మరింత పెరిగింది: డాక్టర్ సుధీర్ కుమార్ సంగెం సన్మాన గ్రహీత డాక్టర్ సుధీర్ కుమార్ సంగెం మాట్లాడుతూ.. "నా సేవలను గుర్తించి వెల్లింగ్టన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇవ్వడం, అలాగే నా సొంత నేలపై న్యాయవాదుల సంఘం నన్ను ఇంత ఆప్యాయంగా సన్మానించడం నా జీవితంలో మర్చిపోలేని గౌరవం. ఈ అభినందన నాపై బాధ్యతను మరింత పెంచింది. భవిష్యత్తులో మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతాను" అని భావోద్వేగంగా తెలిపారు.సేవారంగంలో ఉన్నవారికి మరింత ప్రోత్సాహాన్ని, స్ఫూర్తిని నింపేలా సాగిన ఈ కార్యక్రమం స్థానికంగా విశేషంగా ఆకట్టుకుంది.

# మత్తు పదార్థాలకు బానిస కావద్దు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 12:**

రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బీకే రేఖ బెహన్ మెడిటేషన్ చేయించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతుంది

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 12:**

రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆనాపానసతి ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాలె శేఖర్ మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండటంతోపాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, ఆలోచనలను క్రమబద్ధీకరించుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోడానికి దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, ధ్యాన కేంద్రం ప్రతినిధులు శైలజ, లత తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ క్షేత్రస్థాయి పరిశీలన

## విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు



**ములుగు జిల్లా ఆగష్టు12(మీడియా టుడే)**

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన పర్యటించనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా ఏర్పాట్లను టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ములుగు డివిజన్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ ములుగుతో పాటు, గట్టమ్మ సబ్‌స్టేషన్ ను సీఎండీ పరిశీలించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన విద్యుత్ ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎండీ ఆదేశించారు. విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పరికరాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్పందించేలా సిబ్బంది, వాహనాలు, అవసరమైన విద్యుత్ సామగ్రిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ పరిసరాల్లో జరుగుతున్న విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించిన సీఎండీ, ముఖ్యమంత్రి కార్యక్రమాలు జరిగే ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గట్టమ్మ సబ్‌స్టేషన్‌లో కూడా విద్యుత్ సరఫరా ను పరిశీలించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, "గౌరవ ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని ములుగు జిల్లాలో విద్యుత్ సరఫరాకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలి. కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ములుగు దీ. బిక్షపతి, డి.ఈ ములుగు కన్నా రాజు, డి.ఈ వీ=ు సదానందం, ఈ ఈ సివిల్ వెంకట్ రాం, ఏడీఈ ములుగు చీ. వేణుగోపాల్ పాటు ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103